ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధ వారము, ఫిబ్రవరి 28, 2007

**12 వ శా. స._ IX స. వాల్యూం -- II నంబరు --4**

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 9

**WEDNESDAY, THE 28th FEBRUARY, 2007**

**12 L.A. IX S. VOL-- II No. - 4**

**9 - Phalgun, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : పదవ రోజు )
బుధవారము, ఫిబ్రవరి **28, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. ప్రకటన

తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు డా.ఎన్.జనార్ధనరెడ్డిగారి సస్పెన్షన్ గురించి

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము –1)

5. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము –2)

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today. The Adjournment Motion given notice of by Sri G. Sayanna Garu and others regarding the need to take up Third Phase works of Krishna Water Supply keeping in view the growing needs in twin cities has been disallowed.

The Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding the need to take up Third Phase works of Krishna Water Supply to Hyderabad City has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding hardship faced by the Teachers due to non-resolution of their pending issues has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the need to solve the pending issues of Anganwadi Workers has been disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the need to resolve the water problem in Hyderabad City by taking up Krishna Third Phase and the Scheme to supply water from Godavari River has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding the completion of Karimnagar-Nizamabad Railway Line has been disallowed.

(Interruptions from the Hon'ble Members belonging to T.D.P.)

The Adjournment Motion given notice of by Sri L. Raja Rao Garu regarding the restoration of 25% Agency Allowance for the Engineers working in Agency Areas has also been disallowed.

(Interruptions)

Today, we have packed schedule, kindly bear it. Now, I will take up the question hour.

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం)

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రపురం): సార్, నిన్ననే రూలింగ్ ఇచ్చారు, కొమిరెడ్డి రాములు కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడని.

MR. SPEAKER: Question No.7537.

(అంతరాయం)

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): సార్, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోనే హైదరాబాద్ నగరం ఉంది. కాబట్టి కృష్ణా నదీ జలాలను వాడుకునేందుకు హైదరాబాద్ వాసులకు హక్కు ఉంది. గోదావరి నీళ్లు ఎప్పటికి రావాలి?

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు మనం బడ్జెట్ మధ్యలో ఉన్నాము. Today, is the last day of discussion on Budget, which will be followed up by the reply by the Minister for Finance.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (ముషీరాబాద్): ఒక ప్రక్క గ్రేటర్ హైదరాబాద్ అంటున్నారు. కాని తాగటానికి నీళ్లు లేవు.

(శ్రీ జి. సాయన్న తదితర తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

సాయన్నగారూ, ఈ రోజు మీదే వైండింగ్ అప్ ఉంది. అందులో మీరు మాట్లాడవచ్చు.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : సార్, అంగన్‌వాడీ వర్కర్స్‌కు కనీస వేతనాల చట్టం అమలు కావడం లేదు. చాలీ చాలని జీతాలతో పనిచేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : డిమాండ్స్‌లో మీరు ఈ అంశాన్ని టేకప్ చేయండి వెంకటరెడ్డిగారూ.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : సార్, లక్షా, 73 వేల మంది ఉపాధ్యాయులు రెండు సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్నారు. వాళ్ల జుట్టును కత్తిరించి వారికే అతికిస్తోంది ఆర్థిక శాఖ.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు బడ్జెట్ మీద ఆఖరి రోజు చర్చ జరుగుతోంది. Kindly avail that option to the fullest extent. I will be little flexible today and kindly use the opportunity.

DR. G. VIJAYARAMA RAO (Station Ghanpur): Sir, you can also be flexible for adjournment motions.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : హైదరాబాద్‌కు మంచి నీళ్లు కావాలి సార్.

డా.జి. విజయరామారావు: సార్, శ్రీశైలం ఎడమ గట్టు కాలువ యొక్క సొరంగం ద్వారా హైదరాబాద్ నగరానికి గ్రావిటీ ద్వారా కావలసిన నీటిని తీసుకుని వచ్చే అవకాశం ఉంది. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో హైదరాబాద్ నగరం ఉంది.

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్) : సార్, కృష్ణా జలాల మూడవ దశను వెంటనే చేపట్టాలి.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు మీ పార్టీ వైండింగ్ అప్ ఉంది. అందులో మీరు మెన్షన్ చేయవచ్చు.

(డా.జి. విజయరామారావు నుండి అంతరాయం)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : హైదరాబాద్‌కు నీళ్లు లేకపోతే మీరు, మేము మనమంతా ఆగం అయిపోతాము. గత ప్రభుత్వం మూడు దశల్లో కృష్ణా జలాల్ని హైదరాబాద్‌కు తీసుకుని వస్తానని చెప్పింది.

మిస్టర్ స్పీకర్ : నర్సింహారెడ్డిగారూ, ఎట్లా పోవాలి, ఎట్లా పోవాలి అంటున్నారు. నేను మీకు మార్గాలు సూచించాను. మీరు లేవనెత్తిన అంశాన్ని ఏ పద్ధతిలో టేకప్ చేయాలో చెప్పాను. మీరు ఆ అవకాశాన్ని వాడుకోండి.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : మూడవ ఫేజ్‌ను ఎప్పటిలోగా తీసుకుని వస్తారో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : ఆ అంశం చర్చకు వచ్చినపుడు మీరు చెప్పండి. You can take up all these matters in the discussion.

(కృష్ణా జలాల మూడవ దశను చేపట్టాలి అని వ్రాసి ఉన్న ప్లకార్డులను తెలుగుదేశం మరియు బిజెపి పార్టీలకు చెందిన గౌ.సభ్యులు ప్రదర్శించసాగారు)

(శ్రీ జి. కిషన్‌రెడ్డి నుండి అంతరాయం)

కిషన్‌రెడ్డిగారూ, నిన్న మీరు అరగంట సేపు బడ్జెట్ మీద మాట్లాడారు. ఈరోజు మినిస్టర్‌గారు రిప్లయ్ ఇస్తారు. అదే కాకుండా, మీకు డిమాండ్స్ కూడా ఉన్నాయి. You can take it up in the Demands for Grants.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : ఒక్కొక్క నిమిషం టైమ్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : హౌజ్‌కు ఒక పద్ధతి అంటూ ఉంటుంది. మా అందరికీ ఒక్కొక్క నిమిషం ఇవ్వండి, మేమందరం మాట్లాడేసి కూర్చొంటాం అంటే ఎట్లా అవుతుంది? మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ డిస్‌అలవ్ అయ్యాయి. ఎందుకు అయ్యాయంటే, మీరు వేరే రూపంలో మాట్లాడే అవకాశం ఉంది. మీరు ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి. ఆ సమయం వచ్చినపుడు ఆ అంశం గుంంచి లేవనెత్తండి. When you have the time and when I am showing the provisions, kindly avail it.

శ్రీ చాడ వెంకట రెడ్డి : ప్రొవిజన్ ఏమిటో చెప్పండి.

MR. SPEAKER: I have already enlightened those provisions. మీకు ఇంకా బ్రీఫ్ చేయాలంటే, you meet me in my chambers, I will enlighten you. ఆల్‌రెడీ పది నిమిషాలు వేస్ట్ అయిపోంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): మీకు పది నిమిషాలు వేస్ట్ అయింది. కాని, ఇది రాష్ట్ర జనాభాలోని పది శాతం ఉన్న హైదరాబాద్ నగర ప్రజలకు సంబంధించిన అంశం.

(ఈ దశలో టి.ఆర్.ఎస్.కు చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి, సభా కార్యకలాపాలకు అంతరాయం కల్గించసాగారు)

MR. SPEAKER: This is not good. Please go back to your seats. రోజా ఇక్కడకు రావడం ఏమిటండీ? ఈ రోజు బడ్జెట్ మీద మినిస్టర్‌గారి రిప్లయ్ వస్తుంది. అప్పుడు అడగండి. క్లారిఫికేషన్‌లో అడిగితే మినిస్టర్‌గారు చెపుతారు. అంతేగాని ఇక్కడకు వస్తే - this is not good. Go back to your seats.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : మీ ఆర్డర్‌ను శిరసావహిస్తాము. కాని హైదరాబాద్ నగరానికి కృష్ణా జలాలు తెప్పించండి.

డా.జి. విజయరామారావు : సార్, హైదరాబాద్, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో ఉంది. కాబట్టి హైదరాబాద్‌లోని డ్రింకింగ్ వాటర్ సమస్య పరిష్కారం కావాలంటే, కృష్ణా జలాల్నే హైదరాబాద్‌కు తీసుకుని రావాలి.

మిస్టర్ స్పీకర్ : అవునండీ! Please listen to me. Drinking water is important and nobody is disputing it. కాబట్టి ఈ అంశాన్ని ఏ పద్ధతిలో చర్చించాలన్న దానికి మార్గాలు సూచించాను. When the Adjournment Motions have been disallowed, it means that you can come under different rule. I will examine it and permit it. There are ample opportunities coming up in this House. Kindly avail them. The question hour is equally important. Everyday you are losing the question hour. We have to close it by 10' o clock. What is that you are achieving by this? ఆల్‌రెడీ పది నిమిషాలు అయిపోయింది.

డా.జి. విజయరామారావు : అన్నిటికి గంపగుత్తగా సమాధానాలు ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : అందుకే చెపుతున్నాను, అడ్జర్న్‌మెంట్ మోషన్స్ యొక్క sanctityని కొంచెం కాపాడండి. When you have the opportunity to discuss the matter, why should you come in the form of adjournment motion? మీకు అవకాశాలు లేవనుకుంటే, then you can bring the matters of important and immediate concern to the this House. When you have ample opportunities then the sanctity of the adjournment motion will be lost. It is not good.

డా.జి. విజయరామారావు : ఇది తాగునీటికి సంబంధించిన సమస్య. సార్.

శ్రీ జి. కిషన్ రెడ్డి : రాష్ట్రంలోని మొత్తం జనాభాలో పది శాతం జనాభా ఉన్న హైదరాబాద్ వాసుల సమస్య సార్.

మిస్టర్ స్పీకర్ :కిషన్ రెడ్డిగారూ, మీరు నిన్న అరగంట సేపు మాట్లాడారు. మీకు అవకాశం వచ్చినపుడు ఉపయోగించుకోవాలి.

(పోడియం దగ్గర ఉన్న టి.ఆర్.ఎస్. సభ్యులు ఇంకా అంతరాయం కల్గిస్తూనే ఉన్నారు)

మీకు సాంప్రదాయాలు చెప్పాను, ప్రొసీజర్ గురించి చెప్పాను.  మీకు ఏ విధమైన అవకాశాలు ఉన్నాయో చెప్పాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : గ్రామాల నుండి వేలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తుంటారు.  వారందరికీ తాగు నీరు అందించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ : రోజూ ఈ విధంగా క్వశ్చన్ అవర్ కోల్పోతున్నారు.  ప్రతి రోజు ఇక్కడకు వచ్చి అరగంట అల్లరి చేస్తామంటే  ఇక అది మీ ఇష్టం. It is for the Floor Leaders to decide upon the matter because everyday you are losing the question hour.

(టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

I request you to make use of other opportunities, please go back to your seats. ఈ అంశాన్ని లేవనెత్తడానికి మార్గాలున్నాయి.  అకాశాలున్నాయి.  దయచేసి వాటిని ఉపయోగించుకోండి. I am appealing to the Hon'ble Members standing near the podium to go back to their seats. Please be in your seats and avail the time and opportunity.  పొద్దున లేవగానే ఇక్కడకు రావడం ఏమిటండీ?  చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయి.

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం)

Now, nothing goes on record.

('We want Krishna Water"  అని అంటూ తెలుగుదేశం, టి.ఆర్.ఎస్., బి.జె.పి.కి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

If you want discussion then I can allow it, but the House cannot function in this situation. The House is adjourned for fifteen minutes.

(Then the House adjourned at 8.44 a.m. for fifteen minutes)

*(The House re-assembled at 09.06 AM with the Hon'ble Speaker in the Chair)*

MR. SPEAKER: Now, Question Hour. Question No. 7537.

( తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యుల నుండి అంతరాయం )

డా.జి. విజయరామారావు : అధ్యక్షా, మేము లేవనెత్తిన అంశం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. శ్రీశైలం జలాశయం నుండి గ్రావిటీ ద్వారా నీళ్లు వచ్చే అవకాశం వున్నప్పుడు ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుంది? ఎందుకు అసంపూర్తిగా మధ్యలో ఆగిపోతుంది.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ప్రతిరోజూ ప్రొద్దున క్వొశ్చన్ అవర్ కోల్పోతున్నారు. మీ ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ పైన you have to re-look at it. విధంగా అయితే క్వొశ్చన్ అవర్ రాదు. I am sorry. మీకు వేరే ప్రొవిజన్స్ వున్నాయి. బడ్జెట్ పైన మాట్లాడవచ్చు. 304లో మాట్లాడవచ్చు. 74 వుంది. Rules are there. Now, Question No. 7537 Minister for Marketing.

( తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యుల నుండి అంతరాయం )

డా.జి. విజయరామారావు : దీని పైన అనేకమార్లు చర్చ జరిగింది. చర్చ తరువాత ప్రభుత్వం నిర్ణయం చేసింది. జీవో ఇష్యూ చేసింది.

MR. SPEAKER : I am suggesting you. You give me a notice.

( అంతరాయం )

డా.జి. విజయరామారావు : గత నిర్ణయాలను ఎందుకు మార్చినట్లు? శ్రీశైలం నుండి పోతిరెడ్డిపాడుకు నీళ్లను తరలించుకుపోయే దానికి ........

( అంతరాయం )

MR. SPEAKER : You give me a notice under a different rule. I will examine it and provide you opportunity.

డా.జి. విజయరామారావు : మేము ఆషామాషీగా అడగడం లేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఈ అంశాన్ని చర్చ రూపంలో తీసుకురావడానికి మార్గాలు వున్నాయి.

డా.జి. విజయరామారావు : ఇదే శాసనసభలో, ఇదే అంశముపై చర్చ జరిగింది. ప్రభుత్వం అనేక చర్చల సారాంశము ద్వారా నిర్ణయం చేసింది. శ్రీశైలం నుండి హైదరాబాదు నగరానికి నీళ్లు తరలించడానికి నిర్ణయం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : విజయరామారావు గారూ, మీరు చెప్పదలచుకుంది మీకు అవకాశం వచ్చిన సమయంలో మీరు మాట్లాడండి. Please resume your seats. మీరు వచ్చి నన్ను కలవండి. You meet me in my Chambers. నేను చెబుతాను మీకు. I will .......

( శ్రీ జి. కిషన్‌రెడ్డి నుండి అంతరాయం )

MR. SPEAKER : Please sit down now. ఇప్పుడు మీరు నీళ్ల ఎలా తీసుకువస్తారో ప్రభుత్వం, మీరు మాట్లాడండి. ఆ అంశాన్ని సభకు ఎలా తీసుకురావాలో నాతో మాట్లాడండి.

డా.జి. విజయరామారావు : ప్రభుత్వపరంగా జరిగిన అంశముపై జీవోలు ఇస్యూ చేశారు. మధ్యంతరంగా పని మాన్పించారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ప్రభుత్వం గత మూడు సంవత్సరములుగా వాయిదా వేస్తుంది.

MR. SPEAKER : You meet me in my Chambers Kirshan Reddy garu and Vijayarama Rao garu. I will advise you how to take up the matter.
ఉ.9.10

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### పత్తి రైతులకు గిట్టుబాటు ధరలు

ప్రశ్న నెం. 91(7537)

సర్వశ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు), వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), దేవినేని ఉమా మహేశ్వర రావు (నందిగామ), సిహెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్ల), కె. బలరామకృష్ణమూర్తి (అద్దంకి), ఇ. దయాకరరావు(వర్ధన్నపేట) – గౌరవనీయులైన మార్కెటింగ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. ప్రత్తి రైతులు తమ పంటకు గిట్టుబాటు ధరలు పొందలేకపోతున్నారన్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే అందుకు గల కారణాలేమిటి, ఈ విషయంలో తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య లేమిటి?

**మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ) :**

అ. లేదండి.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి. నరేందర్ రెడ్డి : అధ్యక్షా, గిట్టుబాటు ధర పొందలేకపోతున్నారన్న విషయం వాస్తవమేనా అని అడిగితే మంత్రి గారు లేదంటున్నారు. ప్రత్తి రైతులు తమ పంటకు గిట్టుబాటు ధర పొందలేకపోతున్నారన్నది మనకు తెలిసిన విషయమే. మంత్రి గారు మార్కెటింగు శాఖను పట్టించుకుంటున్నారో లేదో, వారు ఎలక్షన్సులో

బిజీగా ఉన్నారు. ఎందుకంటే, ఒకప్పుడు పత్తిని తెల్లబంగారం అని రైతులు చెప్పుకునే వారు. ఆ విధంగా పూర్తిగా రైతాంగం దానిని నమ్ముకున్నారు. అట్లాంటి పత్తి పరిస్థితి ఈనాడు ఏ విధంగా తయారైందంటే ఈ వేళ రూ.1600 నుంచి రూ.1800 కు మించి మార్కెట్‌లో పోవడం లేదు. 2003-04 సంవత్సరంలో ఉన్న ధర గ్రాడ్యువల్‌గా తగ్గుతూ పోతోందే తప్ప ఎన్నడూ స్టెబిలైజ్ కాలేదు. సి.సి.ఐ. ఉన్నప్పటికీ మార్కెట్‌లో నాలుగైదు ఎంటరైనప్పటికీ ఎం.ఎస్.పి. కన్నా ఎక్కువ రేటు ఉన్నప్పటికీ ఆ రేటును తగ్గించింది తప్ప ఆ రోజు కూడ రైతుకు సహాయం జరగలేదు. ఆ రోజులలో 2003-04లో పెద్దలు రాజశేఖర రెడ్డి గారు తిరుగుతూ ఆ రోజులలో రేటు రూ.3,600 ఉంటే, మేము అధికారంలోకి వచ్చేక రేటు పెరుగుతుంది, రూ.500 పెంచుతామన్నారు. గిట్టుబాటు ధర సమస్య ఇది. వినండి. మేజర్‌గా సిసిఐ కూడా ప్రేక్షక పాత్ర వహిస్తోంది. సిసిఐ వ్యాపారస్థుల నుంచి ఖరీదు చేస్తోంది తప్ప రైతుల నుంచి ఖరీదు చేయడం లేదు. మార్కెట్‌లో సరుకు తక్కువ వస్తున్నపుడు రేటు ఎక్కువ ఉంటుంది. పీక్ సీజన్ వచ్చినపుడు రేటు పడిపోతుంది. అలా రేటు పడిపోయినపుడు వ్యాపారస్థులు కొంటున్నారు తప్ప సిసిఐ కొనడం లేదు. అదే సరుకు వ్యాపారుల నుంచి ఎక్కువ ధరకు కొంటున్నారు. ఈ వేళ మార్కెటింగ్ మినిస్టరు గారు, అగ్రికల్చర్ మినిస్టరు గారు సమీక్షలు చేస్తున్నారా? 15 రోజులు మార్కెట్ బంద్ అయింది పత్తి రైతుల విషయంలో. వీరు మార్కెట్ సందర్శించారా? సమీక్షలు పెట్టారా? రైతాంగం గత 3 సంవత్సరాల నుంచి గిట్టుబాటు ధర లేక దాదాపు రూ.11,500 కోట్లు నష్టపోయారు. ఒక్క పత్తే కాదు, పసుపు మీ జిల్లాలోను, గుంటూరులోనూ ఉంది. రైతులు రోడ్డు మీదకు వచ్చారు. అమ్ముకునే పరిస్థితి లేదు.

మిస్టర్ స్పీకర్ : ఇది ప్రత్తికి సంబంధించిన ప్రశ్న. Please go to the main question.

శ్రీ వి. నరేంద్రరెడ్డి : మిర్చి రూ.3000 వరకూ పడిపోయింది. మేజర్ డెసిషన్ తీసుకోవాలి. ఏదో మాటలు కాదు. ఒక్క సమీక్ష పెట్టడం లేదు. మార్కెటింగ్ మినిస్టరు గారు, అగ్రికల్చర్ మినిస్టరు గారు సమీక్షలు పెట్టడం లేదు. కొనుగోలు కేంద్రాలకు పోవడం లేదు. ఎట్లా రైతులను ఆదుకుంటారు? రైతుల ప్రభుత్వం అంటారు.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రత్తికి ధర లేదని ప్రస్తావించడం జరిగింది. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.1600 నుంచి 1800 మాత్రమే ఉందంటున్నారు. కాని ప్రత్తికి సిసిఐ వారు ఇంకా పర్చేజింగ్ సెంటర్సును తెరిచే ఉంచారు. వెరైటీ ప్రకారం బిన్నీకి రూ.2,020, బ్రహ్మ రూ.2,010, హెచ్4 రూ.1,990, ఎల్ఆర్ఏ రూ.1,835 లకు కొనుగోలు చేస్తున్నారు. అంతే కాకుండా మా ప్రభుత్వం వచ్చేక మొదటి సంవత్సరం సుమారు 6 వేల టన్నులు సిసిఐ కొనుగోలు చేయడం జరిగింది. గత సంవత్సరం అయితే 1 లక్షా 82 వేల టన్నులు కొనుగోలు చేశారు. ఇప్పటి వరకూ సిసిఐ వారు 2 లక్షల 81 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. అయితే 2004-05 సంవత్సరంలో 6 లక్షల టన్నులు సిసిఐ కొనుగోలు చేయడానికి కారణం అప్పుడు ఎంఎస్‌పి ధర కంటే తక్కువ ఉండేది. కాని గత సంవత్సరం చూస్తే రూ.2,500 వరకూ కొనుగోలు చేయడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం కొనుగోలుకు సిసిఐ వారు పెట్టిన ఎంఎస్‌పి రేటు కంటే మార్కెట్‌లో రూ.100 నుంచి 200 ఎక్కువ ఉండటం వల్ల 2 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు తెరిచే ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ఎరైవల్స్ తగ్గడం జరిగింది. 10-15 రోజులు మాత్రమే సీజన్ ఉంటుంది. ఆంధ్రప్రాంతానికి గుంటూరు దగ్గర బోర్డరు ఖమ్మం జిల్లా దగ్గర మాత్రమే ప్రత్తి వస్తున్న విషయం గౌరవ సభ్యులకు తెలుసు.

ఈ సందర్భంగా అందరికీ తెలియజేస్తున్నాను. ఇంకా పసుపు, మిర్చి విషయాలు చెప్పారు. పసుపు, మిర్చికి కేంద్రం నుంచి ఎంఎస్‌పి అంటూ లేదు. మిర్చి అయితే గత సంవత్సరం ఉన్నదాని కంటే రూ.200 నుంచి రూ.300 ఎక్కువగా సుమారు రూ.4 వేల వరకూ ధర పలికింది. పసుపు గాని, మిర్చి గాని ఆ వివరణలు కావాలని అడిగితే వ్రాతపూర్వకంగా ఇస్తాము. ఇంకో విధంగా వస్తే సమాధానం చెబుతాను.

శ్రీ ఇ. దయాకర రావు : స్పీకర్ సార్, వారు చెప్పిన సమాధానం తమకు తృప్తిగా అనిపించిందా? ఏ సభ్యునికైనా అర్థమయ్యి, కరెక్టు అని చెబితే నేను కూర్చుంటాను. ఫాల్సు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు మినిస్టరు గారు. ఆ రోజు రాజశేఖర రెడ్డి గారు పాద యాత్ర చేస్తూ అన్ని మార్కెట్ యార్డులూ తిరిగేరు. కరీంనగరు, వరంగల్, ఖమ్మం తిరిగేరు.

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

నేను మినిస్టరు గారిని దయచేసి కోరేది, తప్పుడు స్టేట్‌మెంట్సు ఇవ్వకండి. రాజశేఖర రెడ్డి గారు పాదయాత్ర చేస్తున్నపుడు పత్తి ధర రూ.2,500 క్వింటాలుకు అమ్ముతున్నారు. రాజశేఖర రెడ్డి గారు 3 నెలలు ఆగండి, క్వింటాలుకు రూ.500 పత్తి ధర పెంచుతామని, రూ.500 కోట్లు మా ప్రభుత్వ నిధి ఏర్పాటు చేస్తామని అన్నారు. 3 సంవత్సరాలైంది. రూ.1600, 1800 అమ్ముతున్నారు. పోయిన సంవత్సరం రూ.1200 అమ్ముతున్నారు. ఈ సంవత్సరం రూ.2000 కూడా పలకలేదు. పెట్టుబడులు ఎక్కువ అయ్యాయి. అన్నిటి ధరలూ పెరిగాయి. రూ.2,500 కు అమ్ముతున్నారని రాంగ్ స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. నేను ఒకటే కోరేది. పక్క రాష్ట్రాలున్నాయి. మహరాష్ట్రలో రూ.1200 కోట్లు మద్దతు ధర ఇచ్చారు. వెస్ట్‌బెంగాల్‌లో ప్రభుత్వం వారే కొనుగోలు చేస్తున్నారు. తమిళనాడులో ఇప్పటివరకూ రూ.6 వేల కోట్లు ఖర్చు చేశారు. రూ.240 కోట్లు కేరళలో ఇచ్చారు. రూ.400 కోట్లు కర్ణాటకలో ఇస్తున్నారు. ప్రత్తిధర పడిపోతే మీరు ఒక్క రూపాయి ఖర్చు చేశారా? రైతుల ఆందోళనను పట్టించుకోకపోతే ఎట్లా? దయచేసి నేర్చుకోమని కోరుతున్నాను.
ఉ.9.20

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, దయాకర్‌రావు గారు మాట్లాడుతూ గౌరవసభలో మంత్రిగారు తప్పుడు స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారని చెప్పడమనేది హాస్యాస్పదం. దయచేసి తప్పుడు స్టేట్‌మెంట్స్, తప్పుడు విధానాలు, తప్పుడు వ్యవహారాలు అనేవి వారికి వంటబడితే వారికే తెలుస్తాయి గాని, ఆ విషయాలు మాకు తెలియవు. వారికి కావలసిన ప్రశ్న పత్తి రైతుల తాలూకా సమస్యలు. పత్తి రైతుల తాలూకా సమస్యలు వారికి కూడా తెలుసు. రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ముఖ్యమంత్రిగా ఆయన ప్రమాణ స్వీకారం చేసిన దగ్గర నుండి ఈ రోజు వరకూ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా వుంటూ రైతుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోడానికి కావలసిన అన్ని రకాలైన చర్యలను తీసుకుంటున్న విషయం కూడా వారికి తెలుసు. ఈ రోజున ఎక్కడా కూడా, ఏ మార్కెట్ యార్డులలో కూడా పత్తి రైతుల ఆందోళనలు లేవు. వారి ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఎప్పుడూ కూడా పత్తి రైతులు ఆందోళనలు చేస్తూ, ఎప్పుడూ పత్తి రైతుల ఆత్మహత్యలు వుండేవి. ఈ రోజు అలాంటి ప్రక్రియలు ఎక్కడా లేవు. ఈ రోజున మేము చెబుతుంది వాస్తవం. నేను చెప్పిన యంయస్‌పి., రేటు 2020 రూపాయిలు ఒక దగ్గర హైయస్ట్, వెరైటీ ప్రకారం ఇస్తుంది. ఇది వాస్తవం. ఈ రాష్ట్రములో ఇంకా అన్ని కొనుగోలు కేంద్రాలు తెరిచే వున్నాయి. ఓపెన్ మార్కెట్‌లో కూడా పత్తి ధర 2300 రూపాయల ధర పలుకుతున్న మాట వాస్తవమనే విషయాన్ని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఇంకా కొన్ని ప్రాంతాలలో సిసిఐ., కొనుగోలు కేంద్రాలు కావాలని కోరుతున్నారు. ఎందుకంటే వ్యవసాయం తాలూకా పంటల మార్పిడితో, ఇవాళ పత్తిని పండించుకోవాలనే ఆలోచనతో మహబూబ్‌నగర్, గద్వేల్ ప్రాంతాలలో కూడా కావాలని కోరుతున్నారు. అదే విధంగా కొత్త కొనుగోలు కేంద్రాల కొరకు సిసిఐ., వారితో మేము సంప్రదింపులు చేస్తున్నాము. కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం త్వరలో జరుగుతుంది. అయితే పత్తి రైతుకు సిసిఐ., ద్వారా జరుగుతున్న ఇబ్బందుల గురించి వారు ఆలోచన చేయడం లేదు. ముఖ్యంగా ఇబ్బంది పడుతుంది ఎప్పుడంటే మనం 2020 రూపాయలు ఇచ్చినప్పటికీ కూడా చెల్లింపులలో కొద్దిగా జాప్యం జరుగుతుంది. ఆ జాప్యాన్ని నివారించాలనే ఆలోచనతోనే సిసిఐ., వారితో మా అధికారులు, మేము రెండు, మూడు పర్యాయాలు సమావేశాలు కూడా పెట్టాము. ఏదైతే 15 రోజుల నుండి నెల రోజుల వరకూ జాప్యం వస్తుందో దానిని వారం రోజుల వరకూ చేయాలనే ఆలోచనతోనే ఈవేళ పక్కనున్న మహారాష్ట్రతో గాని, పక్క రాష్ట్రాలతో ఆలోచన చేసి వారు ఏ విధంగా అయితే జాప్యం నివారిస్తున్నారో ఆ కార్యక్రమాలు చేస్తున్నాము. ఎందుకంటే వారు వచ్చి మేము తప్పుడు స్టేట్‌మెంట్స్ ఇచ్చామని చెబుతున్నారు. మహారాష్ట్రలో 500 రూపాయలు ఇస్తున్నారని వారు చెబుతున్న మాట వాస్తవం కాదు. ఇన్‌సెంటివ్‌గా వారు 500 రూపాయలు కాదు, ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపాన పోలేదనే విషయాన్ని కూడా ఈ సందర్భముగా తమరి ద్వారా అందరికీ మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: It is already 9.25 a.m. It is the last supplementary.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : సర్, మంత్రిగారి సమాధానం బాధ్యతారహితమైన సమాధానం. మంత్రిగారిని మేము స్పష్టంగా అడిగింది ఏమిటంటే పత్తి రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధరలు పొందలేక పోతున్నారని అడిగితే, లేదండీ అని అన్నారు. మేము మిమ్ములను సూటిగా ఒకే ప్రశ్న అడుగుతున్నాము. ఈ రోజున ప్రభుత్వం గిట్టుబాటు ధర ఎంతని భావిస్తుంది? ఈ రోజున అన్ని ప్రాంతాలలో రైతుల వ్యవసాయ ఖర్చులు పెరిగి, దిగుబడులు తగ్గిపోయాయి. ఎరువుల ఖర్చులు పెరిగాయి, మిగతా ఖర్చులు పెరిగాయి, అన్నీ ఖర్చులు పెరిగాయి. ఈ పరిస్థితులలో గిట్టుబాటుధర ఎంతని ప్రభుత్వం భావిస్తుందో మంత్రిగారు చెప్పాలనేది ఒకటి. రెండవదేమిటంటే ఈ సభలో 2004వ సంవత్సరములో మినిమం సపోర్టు ప్రైస్ మీద ఆనాటి వ్యవసాయశాఖా మంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ పెట్టారు. దానిలో ఏమి చెప్పారంటే Raw Cotton Minimum Support Price proposed by Government of Andhra Pradesh. దీనిలో రా కాటన్ యఫ్-14, హెచ్-777 రకాలకు 2700 రూపాయలు, హెచ్-4 రకం 2500 రూపాయలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రపోజ్ చేసిందని చెప్పారు. మూడు సంవత్సరములు పూర్తి అయింది. 2004వ సంవత్సరములో మీ ప్రభుత్వం ప్రపోజ్ చేసిన తరువాత కేంద్రములోనూ మీ ప్రభుత్వం వుంది. కేంద్రములో మీ ప్రభుత్వం వున్న తరువాత, మూడు సంవత్సరముల తరువాత మీ ప్రభుత్వం ప్రపోజ్ చేసిన దానిలో ఈ ప్రైస్, యంయస్‌పి., ప్రైస్ పైన ప్రగతి సాధించడంలో ఏమి చర్యలు తీసుకున్నారు? మూడవదేమిటంటే మంత్రిగారు సిసిఐ., గురించి చెబుతున్నారు. మనకు ఒక సామెత వుంది సర్. జగమెరిగిన బ్రాహ్మణుడికి జంధ్యమేల అన్నారు. సిసిఐ., సెంటర్స్ అన్నీ కూడా దళారుల మయమయ్యాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలలో, గత సంవత్సరం సిసిఐ., బయ్యర్లు ఎవరైతే వున్నారో, వారి పైన సిబిఐ., రైడ్ జరిగింది. సిబిఐ., రైడ్ జరిగింది ఎందుకంటే రైతుల పేర్ల మీద తప్పుడు పేర్లు పెట్టి వ్యాపారస్తులు కోట్లకు పడగలెత్తారు. అక్కడ వున్న మేనేజర్స్, బయ్యర్లుగా వున్న వారి మీద సిబిఐ., ఎంక్వయిరీ వేశారు. సిబిఐ., ఎంక్వయిరీ పరిస్థితి ఏమైనా మంత్రిగారి దృష్టిలో వుందా? ఇంకొక విషయం చెబుతున్నాను అధ్యక్షా, నిన్న గాక మొన్న .......

( అంతరాయం )

MR. SPEAKER : Please complete now.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, నిన్న గాక మొన్న పత్రికలలో ప్రముఖంగా వచ్చింది. రైతులు, మేము కూడా సిసిఐ., సెంటర్స్‌కు వెళ్లాము. రైతులు పత్తి తీసుకొని మార్కెట్‌కు వెళితే ఇది నాణ్యత లేదు, అది బాగాలేదు అని చెప్పి పక్కన పెడితే, వెంటనే వ్యాపారస్తుడు వచ్చి ఇది 1600 రూపాయలకు అమ్ముతారా, 1700 రూపాయలకు అమ్ముతారా అని అడుగుతున్నారు. అదే ప్లాట్‌ఫారం మీద, ఏ మార్కెట్ యార్డులో అయితే పత్తిని తెచ్చి రైతు పెడుతున్నాడో, ఏ పత్తి అయితే సిసిఐ., కొనాలని చెప్పి తెచ్చిందో ....

మిస్టర్ స్పీకర్ : పూర్తి కానివ్వండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : వాళ్లు రిజెక్ట్ అనగానే ట్రేడర్ వస్తాడు. 1600 రూపాయలకు అమ్ముతారా, 1700 రూపాయలకు అమ్ముతారా అని అడుగుతూ ట్రేడర్ మార్కెట్‌లోకి వస్తాడు. మేము సిసిఐ., చేత ఇన్ని లక్షలకు కొనిపించాము, అన్ని లక్షలకు కొనిపించామని మంత్రిగారు చెబుతున్నారు. గత సంవత్సరం మార్కెట్‌లో 2300 రూపాయల రేటు వుంటే, సిసిఐ., వచ్చి కొనుగోలు మొదలుపెట్టగానే అది 2000 రూపాయలకు పడిపోయింది. ఈ సంవత్సరం మార్కెట్‌లో ధరలు లేకపోతే సిసిఐ.,ని కొనుగోలు చేయమంటే 10 రోజులు కంప్లీట్‌గా మార్కెట్‌లను మూసివేశారు. ఈ విషయం గురించి మేము ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. దీని గురించి జిల్లా కలెక్టర్స్‌కు కూడా మేము చెప్పాము. మీరు కనీసం సమీక్షలు జరపండి. సిసిఐ., సెంటర్స్‌ను మూసివేశారు. దాని వలన రైతుల దగ్గరకు ట్రేడర్స్ వెళ్లి 1600, 1700 రూపాయలకు ........

( అంతరాయం )

MR. SPEAKER : Let the reply come from the Minister.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : ఎంత దురదృష్టం అంటే 10 రోజులు మార్కెట్‌లను క్లోజ్ చేస్తే, మేము సిసిఐ., మేనేజర్ దగ్గరకు వెళితే జిన్నింగ్ మిల్లులో స్పేస్ లేదని, కొన్నది ఎక్కడ పెడతామని జనరల్ మేనేజర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుంది? కనీసం రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత లేదా? మీరు సెంటర్స్‌ను మూసివేయవద్దు, మేము గోడౌన్స్ ఇస్తాము, మీరు కొనమని చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? గుంటూరులో సర్, 8 కోట్ల రూపాయలంటే మామూలుగా సిసిఐ., వారే ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు భరిస్తారు.

( అంతరాయం )

MR. SPEAKER : Please be specific. మీ గుంటూరు ఇష్యూ ఏముందో స్పెసిఫిక్‌గా చెప్పండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : సరుకును రైతు మార్కెట్‌కు తెచ్చిన తరువాత మార్కెట్ నుండి తీసుకువెళ్లే బాధ్యత సిసిఐ.,ది. కాని అక్కడ ట్రేడర్లు ఏమి చేశారంటే మార్కెట్‌కు సరుకు రాదు. పెద్ద, పెద్ద బయ్యర్లు అందరూ కూడా మార్కెట్‌లో తక్కువకు కొనుగోలు చేసి, డైరెక్ట్‌గా జిన్నింగ్ మిల్లుకు తీసుకువెళ్లి బిల్లులు రాసుకొని ఎనిమిది కోట్ల రూపాయల సొమ్మును ట్రేడర్‌లు పంచుకున్నారు. దాని పైన సిబిఐ., ఎంక్వయిరీ జరుగుతూ వుంది.

( అంతరాయం )

శ్రీ నోముల నర్శింహయ్య : మొదటి క్వొశ్చన్ సార్ ఇది.

మిస్టర్ స్పీకర్ : మొదటి క్వొశ్చన్‌కు, చివరి క్వొశ్చన్‌కు అన్నింటికీ సమానంగా టైం వుంటుందని నిర్ణయం చేశాము. Please sit down now. Let him reply.

శ్రీ బొత్సా సత్యనారాయణ : నరేంద్ర గారు పత్తికి గిట్టుబాటుధర మొదలుకొని సిబిఐ., దాడుల వరకు ఏదైతే అక్కడ జరిగిన అవకతవకల మీద సుదీర్ఘంగా ఆయన ప్రశ్నలు కాకుండా, ఉపన్యాసాలు చెప్పారు. చాలా విషయాలు వారు తెలియజెప్పడం జరిగింది.

ఉ.9.30

పూర్తిగా అవగాహన ఉండి కూడా వారు ఈ విధంగా మాట్లాడుతున్నారు. నేను వారికి ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తాను. ప్రత్తి వ్యవసాయం చేసుకొనే రైతు ఎక్కువగా ఇన్‌వెస్ట్ చేయాల్సి ఉంటుందని వారు చెప్పడం జరిగింది. వారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బి.టి. విత్తనాల ప్యాకెట్ ధర రూ. 2000 ఉండేది.

(అంతరాయం)

వారు చెప్పినప్పుడు మేము విన్నాము. మేము చెపుతున్నప్పుడు వారు కూడా వినాలి. వారి ప్రభుత్వ హయాంలో, వారు వివిధ కంపెనీలతో లాలూచి పడి, రైతులచే రెండు వేల రూపాయలకు పత్తి విత్తనాలు కొనిపించారు. మేము సుప్రీం కోర్టుకి వెళ్లాము. ఆ కంపెనీలపై న్యాయ పోరాటం చేసి రూ. 750లకు రైతులకు పత్తి విత్తనాలు ఇచ్చే పరిస్థితిని తీసుకు వచ్చాము. దాని వల్ల రైతులకు మేలు జరిగే పరిస్థితి కల్పించాము. దీని వల్ల ఎకరానికి రూ.1100లు అదనంగా రైతుకి ఆదాయం వచ్చే అవకాశం ఏర్పడింది.

రెండవ విషయానికి వస్తే, మార్కెటులో ప్రత్తి కొనుగోలు చేస్తున్నప్పుడు గోదాములు ఖాళీ లేకపోతే ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు, మంత్రులు చూస్తూ ఊరుకొంటున్నారని అన్నారు. ఈ సంవత్సరం సీజనులో అటువంటి పరిస్థితి ఎక్కడా రాలేదని తెలియజేస్తున్నాను. ఈ పరిస్థితి ఒకసారి ఒక్క అదిలాబాద్ జిల్లాలో వచ్చింది. మా అధికారులు, జిల్లా అధికారులు స్పందించి అవసరమైన చోట కొత్త గోదాముల్లో పెట్టించాము. జిన్నింగ్ మిల్స్ వారికి ఒక టెక్నికల్ ప్రాబ్లం వచ్చింది. కేంద్ర ప్రభుత్వానికి ఏదైతే పన్ను కట్టాలో ఆ విషయంపై సమస్య వచ్చింది. మూడవ విషయానికి వస్తే, రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి ప్రత్తిని రూ.2500లు, 2900లు వెరైటీ ప్రకారం పంచాలనే ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో మీరు ఉన్నారు, కేంద్రంలోనూ మీ పార్టీనే అధికారంలో ఉంది. అయినా మీరు సాధించలేకపోయారని వారు అన్నారు. ఈ ప్రత్తి విషయం కేవలం ఆంధ్ర ప్రదేశ్‌కి సంబంధించిన విషయం కాదు. మనం ప్రతిపాదనలు పంపిస్తాము. వాటి పరిస్థితులన్ని వివరిస్తాము. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సంబంధించిన పరిస్థితులు చూసుకొని, దానికనుగుణంగా మార్పులు చేర్పులు చేస్తుందన్న విషయం వారికి కూడా తెలుసు. అంతే కాదు వీరు సి.బి.ఐ. దాడుల గురించి ప్రస్తావించారు. అది వాస్తవం. సి.బి.ఐ. దాడులు మా ప్రభుత్వం రాక ముందు జరిగాయి. ఈ రాష్ట్రంలో సి.సి.ఐ.లో జరిగిన అవకతవకలు, వారు జరిపిన లావాదేవీలు, దాంట్లో రైతులు నష్టపోయిన విధానాల మీద, అప్పుడు జరిగిన దానిపై ఇప్పుడు రెయిడింగ్ చేసి వారిని శిక్షించడం జరిగింది. వారి హయాంలో రైతులకు నష్టం వచ్చినా,

ఇబ్బందులు వచ్చినా వారు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఉరుకొన్నారు. వారే గతంలో చెప్పారు. ఈ వ్యవసాయం దండగ, ఈవ్యవసాయం అనవసరం అని వారే చెప్పారు. అటువంటి వారు నేడు వేదాలు వల్లిస్తున్నారు. రైతుల గురించి మొసలి క న్నీరు కారుస్తున్నారు. రైతులు నష్ట పోతున్నారు, రైతులకు ఇబ్బంది జరిగిందని అంటున్నారు. రైతుల విషయాలు చెప్పి లబ్ధి పొందాలని అనుకొంటున్నారు. మా ముఖ్యమంత్రి గారు రైతుల పక్షపాతి అని ప్రజలు గుర్తించారు. రైతుల శ్రేయస్సు, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి ఏ అవకాశం ఉంటే ఆ అవకాశాన్ని వినియోగించుకోడానికి ప్రయత్నం చేస్తామని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

(INTERRUPTIONS)

MR. SPEAKER : Now, no more on this. Question No.6878, Minister for Panchayat Raj.

(అంతరాయం)

## టి.టి.డి.వారు ఆప్కో నుండి వస్త్రాలను సేకరించుట

ప్రశ్న నెం.92( 6878)

సర్వశ్రీ/శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి (నర్సాపూర్), జి. కుతూహలమ్మ (వేపంజరి), డి. శ్రీదర్‌బాబు(మంథని), ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు), టి. గురుమూర్తి రెడ్డి (పెందుర్తి), పి. జనార్ధనరెడ్డి(ఖైరతాబాద్) – గౌరవనీయులైన పంచాయితీరాజ్, దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) టి.టి.డి. దంపతులకు తాళి, వస్త్రాలు మొదలైన వాటిని సమకూరుస్తూ సామూహిక వివాహాలను నిర్వహించాలని ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా.

ఆ) ఆప్కో నుండి వ(్ర స్త్రాలను సేకరించాలనే ప్రతిపాదన ఏదైనా తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద వుందా?

ఇ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

**పంచాయితీరాజ్, దేవాదాయ శాఖ మంత్రి ( శ్రీ జె.సి. దివాకరరెడ్డి ):**

అ) అవునండి

ఆ) అవునండి. పెళ్లి కూతుళ్ల కోసం చీరలు, రవికలను ఆప్కో నుండి అవసరమైనంత మేర పోటీ ధరకు ధోవతులు, ఉత్తరీయాలు సరఫరా చేయలేనని ఆప్కో తెలియజేసినందున ధోవతులు, ఉత్తరీయాలను (పైన వేసుకొనే వస్త్రాలు) కో–ఆప్టెక్స్ నుండి తిరుమల తిరుపతి దేవస్థానం కొనుగోలు చేస్తున్నది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

★★★★★

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి :– అధ్యక్షా, మమ్మల్ని మాట్లాడనీయండి. ఈ రోజు టి.టి.డి. బోర్డు .....

(అంతరాయం)

MR. SPEAKER : It is already past 9.30. Not more than ten minutes for one question. It won't be allowed. ఇది క్వశ్చన్ అవర్. ఒక్కో ప్రశ్నకు 7 నుండి 8 నిమిషాలని నిర్ణయించుకొన్నాము. ఈ ప్రశ్న ప్రాధాన్యతను బట్టి ఎక్కువ సమయం తీసుకొన్నాము. మీరు ఇంకా వివరంగా చర్చించాలంటే, మీరు వేరే రూల్ ప్రకారం వస్తే నేను అరగంట చర్చకి అనుమతిస్తాను. మొదటి ప్రశ్నకే ఇంత సమయం తీసుకుంటే ఎట్లా?

(అంతరాయం)

If you want elaborate discussion on this, kindly meet me in my Chambers. I will examine and allow for half an hour discussion. You meet me. I will examine and allow half an hour discussion on this particular agriculture related product. That is enough now.

(INTERRUPTIONS CONTINUED)

If you want further discussion, I will permit you under different rule. ప్రశ్నోత్తరాల సమయానికి కొన్ని లిమిటేషన్స్ ఉన్నాయి. ఒక్కో ప్రశ్నకు ఆరు నిమిషాల సమయం ఉంది. ఇద్దరు మాత్రమే అనుబంధ ప్రశ్నలు అడగాలి. I allowed three Members. ఇంకా సమయం కావాలంటే it is not possible under question hour. Please go back to your seats. I will examine the possibility of half an hour discussion.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కొంత మంది స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని నినాదాలు చేశారు.)

When I myself said I will examine the possibility, మీకు చర్చ జరపాలని లేదు. చర్చ జరపాలని అనుకొంటే, ఇంకా వివరంగా మాట్లాడాలని అనుకొంటే, మీరు నాకు నోటీస్ ఇవ్వండి. నేను సమయం చూసుకొని అరగంట చర్చకు అలౌ చేస్తాను. మొదటి ప్రశ్నకే ఇంత సమయం తీసుకొంటే ఎట్లా. I will find a way out.

(MEMBERS FROM TDP CONTINUED TO RAISE SLOGANS)

Please go back to your seats. If you want further discussion on this, I said you meet me. Give me a notice. I will definitely get it done. Now, please go back to your seats. You will have ample opportunities. If you want further discussion, I will permit it. But I will permit under different provision. Kindly understand. Yes, Sunita Laxma Reddy Garu.

(INTERRUPTIONS CONTINUED)

Don't you listen as to what I am saying? I am permitting. You say you are not satisfied with the reply. If you want further discussion, give me a notice. I will permit you.

(INTERRUPTIONS FURTHER CONTINUED)

I have set the matter straight. I have made it abundantly clear. You should understand and gear up. I am not disputing the importance of the subject. Give me a notice. I will examine it and allow half an hour discussion. What more do you want?

ఉ.9.40

MR. SPEAKER : If you are not happy, you can register your protest. You go back and register your protest. I request the Members to go back and register your protest.

(INTERRUPTIONS)

What more do you want me to do? Please go back to your seats. I am appealing to the Members. మొదటి ప్రశ్నలో 25 నిమిషాలు మాట్లాడారు. మళ్లీ అరగంట చర్చ పెట్టడడానికి, I am ready. You give me a notice. నేను నిరసన తెలుపుతాను అంటే తెలపండి. But you kindly go back from here. మీ మీ సీట్లలోకి పోయి కూర్చోండి. నేను మీకు అవకాశం ఇవ్వడం జరిగింది. Go back to your seats and register your protest. మీకు అన్ని ఆప్షన్స్ ఇచ్చాను. మీరు సమస్యను పరిష్కరించడానికి సభలో మాట్లాడేందుకు మార్గాలు చూపించాను. అవునండీ , మీరు మీ సీట్లలోకి పోయి కూర్చుని మాట్లాడండి. మీరు పోయి కూర్చోరు. నిరసన తెలపరు. చర్చకు ఒప్పుకోరు. మీరు ఇలా నా ప్రక్కన కూర్చుంటే ఎలాగండీ? సమస్య పరిష్కారం ఎలా అవుతుంది? If you are serious of conducting the Business, go back to your seats. ఇప్పుడు మొదటి ప్రశ్నను ఈ విధంగా చేయడం బాగుంటుందా? Please go back to your seats. What is this? If you are not happy, you register your protest. ఆ నిర్ణయం ప్రతి ప్రశ్నకూ, whatever you want, you please express through your protest. This is the first question. Please go back to your seats.

(INTERRUPTIONS STILL CONTINUED)

Let me once again reiterate to the entire House. ఫ్లోర్ లీడర్సు మీటింగులో తీసుకున్న నిర్ణయాన్ని నేను చెబుతున్నాను. క్వశ్చన్ అవర్ 9.30 గంటలకు అని చెప్పాము. ప్రతి ప్రశ్నకూ 6 నుంచి 7 నిమిషాలు సమయం అని మనం అనుకున్నాము. ఎందుకంటే మనకు 10 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు 10 నిమిషాలంటే కుదరదు. మొదటి ప్రశ్నకు ఎక్కువ సమయం అవుతుంది. చివరి ప్రశ్నకు సమయం రావడం లేదని , అన్ని ప్రశ్నలకూ సమానంగా ప్రపోర్షనేట్ చేయాలన్న విధంగా మనం నిర్ణయ తీసుకున్నాము. దాని ప్రకారం ఒక్కొక్క ప్రశ్నకు 6 నిమిషాలు సమయం ఉంటుంది. ఆ విధంగా 10 ప్రశ్నల గురించి మాట్లాడటానికి గౌరవ సభ్యులందరికీ అవకాశం ఉంటుంది. ఇప్పుడు జరిగిన ఈ ప్రశ్నలో కూడా, three Members have spoken. నేను మళ్లీ మార్గాన్ని చూపించాను. The scope is that if you want further discussion, you can give me a notice. దీని పైన అరగంట డిస్కషన్‌కు నేను పర్మిట్ చేస్తాను, అని చెప్పాను. If you want to register your protest, మీరు నిరసన తెలుపాలంటే తెలపండి.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP FURTHER CONTINUED)

Yes, register your protest and the issue will be closed after that.

(అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, మా అందరికంటే మీకు బాగా తెలుసు. పసుపు ధరలు బాగా దారుణంగా పడిపోయాయి. టోటల్‌గా ఈ రోజు గిట్టుబాటు ధరలు చాలా హారిబుల్‌గా ఉన్నాయి. ధర రూ. 1600 కు పడిపోయింది. మీ ప్రక్కన ఉన్న కాండ్లీలో దానికి రూ 3,500 నుంచి రూ. 4 వేల వరకూ ఇస్తున్నారు. నిన్న మొన్న అక్కడ మహా దిగ్బంధనం చేశారు. ఫిబ్రవరి 25 వ తేదీన నిజామా

బాద్‌లో వారు దిగ్బంధనం చేయడం జరిగింది. ఈ రోజు పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు మాట్లాడిన తర్వాత మేము చెప్పిన వాటికి మా పై ఎదురు దాడి చేయాలని చూస్తున్నారు. ఈ రోజు ధరలు చూస్తే పతనం అయిపోయాయి. పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని మీ ద్వారా నేను ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఎన్నికల ముందు మీరు గ్రామాలలోకి పోయి ప్రజలతో ఒక 3 నెలలు ఆగండి, బ్రహ్మాండమైన ధరలు వస్తాయి అని వారు ఉపన్యసించారు. వారు ముఖ్యమంత్రిగా మారి 3 సంవత్సరాలు అయింది. అయినా మీరు మార్కెట్ ఇంటర్వెన్షన్ కు ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు? మీకు ధైర్యం ఉంటే చెప్పవలసిందిగా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఒక్క పైసా కూడా దానిపై ఇంతవరకూ ఖర్చుపెట్టలేదు. ధరలు పెరిగాయని మంత్రి గారు చెబుతున్నారు. ఈ రోజు ప్రత్తి అంతా దళారుల వద్ద ఉంది. రైతులు ప్రత్తి అంతా అమ్మివేసుకున్నారు. ఇప్పుడు ధరలు పెరిగాయి. ధరలు నిన్న మొన్నటి వరకూ దారుణంగా ఉండే పరిస్థితి ఉంది.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ, I am just giving a suggestion. ఇప్పుడు ఇది డిబేట్‌గా మారుతున్నది. ప్లీజ్ మీరు వినండి. ప్రతి ఒక్కటీ ఇక్కడ ఇష్యూ రెయిజ్ చేస్తారు. మీరు లేవనెత్తిన ప్రతి ఇష్యూని.......

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ మీరు కూర్చోండి. We are in question hour. ఈ ఇష్యూను డిబేట్ చేయకండి. నేను మార్గం చెబుతాను. Each one of you are responsible Members here. You please sit down. ఈ అంశంపై నేను మొదటే చెప్పాను. If all of you are serious about it, నాకు నోటీసు ఇవ్వండి, I will allow half an hour discussion. ఇప్పుడు ఈ అవకాశం ఇచ్చిన తర్వాత, you kindly avail that. దానిని డిబేట్ కింద కన్వర్ట్ చేస్తే, it is not a good practice. The matter is serious. You give me a notice. I will permit half an hour discussion. But let us leave it here. Chandrababu Naidu Garu, you also should help me in facilitating. If the subject is of importance to you, you please give me a notice and at suitable time, I said, I will allow half an hour discussion. నేను మీకు మార్గం చూపించాను. Kindly react to it and advise. Chandrababu Naidu Garu, please advise me on that.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి రిక్వెస్టు చేస్తున్నాను. వారిని చెప్పమనండి. వారు చెప్పలేక పోతే ప్రొటెస్ట్ చేస్తాము. ఆ రోజు మీరు అపోజిషన్ లీడర్‌గా ఉండి అన్న విషయమై ప్రశ్న అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ మళ్లీ డిబేటులోకి పోతోంది. దయచేసి వినండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను సి.ఎమ్ ను డైరెక్టుగా అడుగుతున్నాను.

MR. SPEAKER : Kindly listen. I am only trying to say that if you want further discussion on this, you give me a notice. ఇంకా వివరంగా మాట్లాడటానికి ఒక అరగంట నేను ఎలవ్ చేస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా నేను మిమ్మల్ని రిక్వెస్టు చేస్తున్నాను. ఇప్పటికే ప్రత్తి రైతులు చాలా వరకు ప్రత్తిని అమ్ముకున్నారు. తర్వాత దాని ధరలు పెరిగాయి. ఇప్పుడు పసుపు కూడా ఒక నెల పోతే రైతుల వద్ద స్టాకు ఉండదు. వారు అమ్మేసు కుంటారు. మీరు 15 రోజుల తర్వాత దీనిపై చర్చకు అవకాశం ఇస్తాము అంటున్నారు. ఆ 15 రోజులకు రైతుల వద్ద పసుపు అయిపోతుంది. ...... మనం ఎందుకు సార్ ఇక్కడ ఈ హౌసులో కూర్చోవడం ? ఇలా అయితే ఎలా సార్?

మిష్టర్ స్పీకర్ : నేని మీరు ఈ విషయమై మాట్లాడటానికి ఎక్కువ సమయం ఇస్తాను అని చెబుతున్నాను. అప్పుడు మీరు దానిని ఉపయోగించుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఏమిటి సార్ ఇది? ముఖ్యమంత్రి గారు అలా నవ్వుతారు. ఆయనకు నవ్వుగా ఉంది. ఏమిటి సార్ ఇది ? నాకు అర్థం కావడర లేదు. Being a Chief Minister, రైతులు బాధపడుతూ ఉన్నారని చెబితే ఎందుకండీ ఆయన నవ్వుతూ కూర్చున్నారు. నవ్వుతూ ఎంత ఆనందంగా కూర్చున్నారో. వెకిలి నవ్వులు నవ్వుతూ. .....

( అంతరాయం )

ఉ.9.50

MR. SPEAKER: All of you sit down. Fundamentally, I want to tell you one thing. I want to appeal to the House. సీరియెస్‌నెస్ అనేది ఈ హౌస్‌లో లేదు. నేను Half-an-Hour Discussionలో ఎలా చేస్తానంటే ఇదేమిటి? తరువాత అరగంట చర్చలో దీనిపై చర్చించండి అంటే ఏమిటి ఇది? ఆరోపణలు, కౌంటర్ ఆరోపణలు చేసుకోవటం ప్రాపర్ కాదు. This is not proper. No more on this.

శ్రీ ఎన్. దివాకరరావు (లక్సెట్టిపేట): అధ్యక్షా,........................(అంతరాయం)

MR. SPEAKER: Diwakara Raogaru, please resume your seat. మీరు కూర్చోండి.

శ్రీ బొత్సా సత్యనారాయణ: అధ్యక్షా,.....................(అంతరాయం)

MR. SPEAKER: Ministergaru, one minute. I am once again appealing to all the Floor Leaders, ఛైర్‌నుండి అప్పీల్ చేసిన తరువాత, ఈవిధంగా చేసుకోవటానికి అవకాశం ఉన్నదని చెప్పినప్పుడు you have to react to my suggestion. స్పీకర్‌గారు చెప్పేది చెబుతారు, మేము చెప్పేది చెబుతాము, మీరు చెప్పేది చెప్పుకోండని అంటే హౌస్ ఎలా నడుస్తుంది? Somebody says one matter is of utmost important, somebody else says that another matter is of utmost important. I am not disputing its' importance. Being the Speaker, ఈ హౌస్‌ను ఒక పద్ధతి ప్రకారం నడపాలి. ఈ హౌస్‌ను ఒక పద్దతి ప్రకారం నడపటానికి మార్గాలు ఉన్నాయి. ప్రధాన అంశాలను క్వశ్చన్ అవర్‌లో లేవనెత్తుతారు. క్వశ్చన్ అవర్‌లో ఒక లెవెల్ వరకు మాత్రమే చర్చ జరుగుతుంది. There is a limit for discussion in the Question Hour. ప్రత్తి రైతులపైన ప్రశ్న ఉన్నది. గిట్టుబాటు ధరల కల్పనపై ఒకటి, రెండు సప్లిమెంటరీస్ వరకు అయితే it is possible to permit. అన్ని క్లబ్‌చేసి మాట్లాడతామంటే it is not

possible in the Question Hour. Question Hour is not meant for that. మీరు ఒకవైపున దానిపై చర్చించాలంటూనే ఈవిధంగా చేస్తున్నారు. I made a suggestion for Half-an-Hour discussion. దానిగురించి మాట్లాడకుండా మీరు చెప్పేది మీరు చెప్పటం, వారు చెప్పేది వారు చెప్పటం చేస్తూ పోతుంటే ఎట్లా? This is not good. Kindly understand.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ పి. కేశవ్: క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటండీ?

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్‌లో చాలా స్పెసిఫిక్‌గా ప్రశ్నలు అడగాలి. ఆ ప్రశ్నలకు ఉపప్రశ్నలు అడగవచ్చు. అటువైపువారుగాని, ఇటువైపువారుగాని ప్రతి ఒక్క క్వశ్చన్‌ను చర్చ రూపంలో మారిస్తే it will not be allowed. Please sit down. All of you, please sit down. Ministergaru, it is the Question Hour. Point of Order will not be allowed. I have clarified.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా,..................(అంతరాయం)

MR. SPEAKER: Now there are two issues before the House. Narasimaiah garu, please listen. నేను చెప్పేది ఓపికతో వినండి. The issues before the House is Procedure and Question. Now, do you want to speak on Procedure or on the Question?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమరు చెప్పినట్లుగా మాకు తొందర లేదు, రైతులకు తొందర ఉన్నది. ప్రొసీజర్‌గురించే మాట్లాడుతున్నాను. మీరన్నది నిజమే. ఏడు లేక ఎనిమిది నిమిషాలకంటే క్వశ్చన్‌పై మాట్లాడలేము. ప్రత్తికి సంబంధించిన మద్దతు ధరపై క్వశ్చన్ ఉందని మీరు అంటున్నారు. వేరే రూపంలో వస్తే Half-an-Hour డిస్కషన్‌లో ఎలౌ చేస్తామంటున్నారు. ప్రస్తుతం సపోర్ట్ ప్రైస్‌పైనే మాట్లాడితే బాగుంటుందని అంటున్నారు. ఈ విషయం తరువాత చర్చకు రాదేమోననే భయం మాకు ఉన్నది. ఇప్పుడే మాట్లాడాలి, ఈ నిమిషంలోనే మాట్లాడాలనేది కాదు. Thursday లేక Friday దీనిపై డిస్కషన్‌కు ఎలౌచేయండి. ఆరోజు Half-an-Hour డిస్కషన్‌లో ఎలౌచేయండి. అట్లా చేస్తే మంచిది. మా ఉద్దేశ్యం కూడా అదే.

మిస్టర్ స్పీకర్: ప్రొసీజర్ లేకపోతే హౌస్ డిజార్డర్‌లోకి పోతుంది. Procedure has to be followed and adopted.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ప్రశ్నకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. ప్రశ్నకు ఉన్న పరిమితులు గుర్తించి Half-an-Hour డిస్కషన్‌లో ఎలౌ చేస్తామని అన్నారు. దానితో ఏకీభవిస్తున్నాము. ఈరోజు ఈ ప్రశ్నకు సంబంధించిన విషయం చూస్తే నందిగామలో ఒక ప్రత్తి రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. కనుక దీనిపై వెంటనే ఒక టైమ్ ఫిక్స్‌చేసి చర్చించాలి. మేము సభా సమయం వృథా చేయవలసిన అవసరం లేదు. మీరు ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు మమ్మల్ని కూడా చూడాలి. సభా సమయం వృథా చేయకుండా సమస్య తీవ్రతనుబట్టి వారికేకాక మాకు కూడా మాట్లడటానికి అవకాశం ఇవ్వాలి. Half-an-Hour డిస్కషన్‌లో వీలైనంత తొందరగా అవకాశం ఇస్తే మంచిది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రైతులు బాగా నష్టపోతున్నారు. నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. పసుపుపై 4% వ్యాట్ వేస్తున్నారు. కనీసం దానిపైనైనా మీరు మాఫీచేస్తే రేటు పెరిగే అవకాశం ఉన్నది. రూ.1600 క్వింటాళుకు ఇస్తున్నాము. రేటు ఇప్పుడు బాగా పడిపోయింది. ప్రతిరోజు డిస్ట్రెస్ సేల్స్ జరుగుతున్నాయి. రైతులు బాగా నష్టపోతున్నారు. కనుక తక్షణమే మార్కెట్ ఇన్‌టర్వెన్షన్ కాకపోతే రైతులు ఇంకా భారీగా నష్టపోతారు. గుంటూరు, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో రైతులు పసుపు పంట ఎక్కువగా పండిస్తారు. ఆ రైతుల పరిస్థితి చాలా భయంకరంగా ఉన్నది. ఇమ్మీడియెట్‌గా రాష్ట్రప్రభుత్వం మార్కెట్ ఇన్‌టర్వెన్షన్ అవుతుందా? మార్క్‌ఫెడ్‌ద్వారా కొనిపించండి. స్టేట్ ఏజన్సీస్ చాలా ఉన్నాయి. వాటిచేత కొనిపించండి. ఇంతకుముందు ఎప్పుడు రూ.3000 కంటే తగ్గలేదు. ఫస్ట్ టైమ్ రూ.1600కు పడిపోయింది. మీవద్దకు రైతులు వచ్చారు. స్పీకర్‌గారిని రైతులు కలిశారు. ఇప్పటికైనా, కనీసం రేపటినుండైనా మార్కెట్ ఇన్‌టర్వెన్షన్‌కు సిద్ధంకావాలని కోరుతున్నాను. మిరపకాయల ధర కూడా 20 రోజుల్లో రూ.6000 నుండి రూ.3000కు పడిపోయింది.

MR. SPEAKER: Is it justified? మీరు చెప్పండి. ఇది ప్రత్తి రైతులపైన వేసిన ప్రశ్న.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: పార్లమెంటరీ డెమొక్రసి మీకు తెలుసు. పార్లమెంట్‌లో ఏమి జరుగుతుంది? ప్రజాస్వామ్యంలో ఏమి జరుగుతుంది? ప్రజలకు అన్యాయం జరుగుతున్నప్పుడు, రైతులు ఇబ్బందిపడుతున్నప్పుడు ప్రభుత్వంపైన ప్రెజర్ పెట్టటం, ఈవిధంగా చెయ్యమని చెప్పటం మా బాధ్యత. ఆవిధంగా చేయ్యము అని చెప్పండి, వెళ్లిపోతాం.

మిస్టర్ స్పీకర్: తరువాత వివరంగా మాట్లాడండి, అవకాశం ఇస్తానని చెప్పాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మీ బాధ్యత హౌస్‌ను నడపటం, మా బాధ్యత ప్రజా సమస్యలపై పోరాడటం, ఒత్తిడి తీసుకురావటం. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్తిపైన 12.5% సర్వీస్ టాక్స్ వేశారు.

MR. SPEAKER: You made your point. That is enough, please complete.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే ప్రత్తి పంటపైన 12.5% సర్వీస్ టాక్స్ వేశారు, ఇది వాస్తవమా? అయినప్పుడు ఆటోమేటిక్‌గా ధర పడిపోతుంది. సి.సి.ఐ.గాని, వ్యాపారస్తులుగాని ఎవరూ సొంత డబ్బులు పెట్టరు. ఇదంతా రైతులకే తగ్గిపోతుంది. ఈనాడు ఈ రాష్ట్రంలో పూర్తిగా ధరలన్నీ పడిపోయాయి. కర్ణాటక, మహారాష్ట్ర, వెస్ట్‌బెంగాల్‌లలో పెద్దయెత్తున గిట్టుబాటు ధరలు కల్పించటం కోసం మార్కెట్ ఇన్‌టర్వెన్షన్ ఫండ్ పెట్టారు. మీరు కూడా మార్కెట్ ఇన్‌టర్వెన్షన్ ఫండ్ పెట్టండి.

(ఈ దశలో మైక్ కట్ అయినది)

డా. ఎన్. జనార్దనరెడ్డి: మైక్ ఎందుకు కట్ అవుతుంది?

(అంతరాయం)

ఉ.10.00

(ఈ దశలో శ్రీ డా. ఎన్. జనార్ధన రెడ్డి స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి వాగ్వాదానికి దిగారు )

మిస్టర్ స్పీకర్: నాకు మైకు ఇవ్వండి.....లేకపోతే లేచి నిలబడి మాట్లాడతానంటే ఇది శాసన సభా లేక బహిరంగ సభా? ఏమి మాట్లాడుతున్నారు? What is this? తమాషా చేస్తున్నారా? You are testing my patience. ఇది ప్రాధాన్యత గల అంశం...... అది ప్రాధాన్యత గల అంశం..... అంటూ తమాషా చేస్తున్నారు.... ఈ విధంగా చేస్తే సభ నడవదు. ఒకసారి కాదు, రెండు సార్లు మూడు సార్లు, నాలుగుసార్లు మీకు అవకాశం ఇచ్చాను. అరగంట చర్చకు అనుమతిస్తాను అప్పుడు మాట్లాడండి. ప్రశ్నోత్తరాల తరువాత అరగంట చర్చకు అలౌ చేస్తాను. అప్పుడు దానిపై మాట్లాడండి అని చెప్పాను. మీరు అక్కడ మాట్లాడారు. మళ్లీ ఇక్కడికి రావటమేమిటి? This is not good. I am sorry to say. Nobody can dictate the Chair. Please resume your seats. I am very sorry to say that there is no seriousness. రూల్స్, రెగ్యులేషన్స్ అన్నీ పక్కన పడేసి నా ఇష్టమున్నది నేను మాట్లాడతాను, వెళ్లిపోతాను అంటే సభ నడవదు. The House has to run through certain procedure. మీ ఫ్లోర్‌లీడర్స్ అందరూ నిర్ణయించిన ప్రొసీజర్ ప్రకారమే వెళ్తున్నాము. ప్రతి అంశం ఇంపార్టెంటే. ఆ ఇంపార్టెన్స్‌ను బట్టి మీరు అడగకముందే అరగంట చర్చకు అలౌ చేస్తానని నేనే చెప్పాను. ఈ అంశం ఇంపార్టెంట్ కాబట్టి దానిపై వివరంగా అరగంట సేపు మాట్లాడవచ్చని చెప్పాను. But, this is not the way. ఈ విధంగా వచ్చి ఛైర్‌ను త్రెటెన్ చేస్తే ఎట్లా? నేనే మీకు చెప్పాను. I gave you better options. అరగంట మాట్లాడండి అని నేనే చెపితే ఏదీ వినరు. That was a very wrong behavior. I am sorry to say this behavior cannot be tolerated. The House cannot run like this and nobody can dictate the Chair. The Chair is supreme

## ప్రకటన

## తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి గారి సస్పెన్షన్ గురించి

శ్రీ కె.రోశయ్య: సార్, మెంబర్ యొక్క ఇండీసెంట్ బిహేవియర్‌ను అందరూ చూచారు. దీనిని అనుభవజ్ఞులైన వారు, చదువుకున్న వారు శాసనసభలో ఈ రకమైన బిహేవియర్‌ను ఎంతో కాలం టాలరేట్ చేయటం కష్టం. Sir, I beg to move:

"That under sub-rule (2) of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Member named by the Hon'ble Speaker be suspended from the service of the House for today."

Dr. N. Janardhan Reddy

MR.SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Member named by the Hon'ble Speaker be suspended from the service of House for today."

Dr. N.Janardhan Reddy

(Pause)

The motion was carried and the Member named was suspended from the House for today.

.

MR. SPEAKER : I request the suspended Member to kindly leave the House. The House cannot run like this ఈ విధంగా ఆ విధంగా ట్విస్ట్ చేయడం it is not good. మాక్జిమం టైం ఇచ్చాను...... అరగంట చర్చకు కూడా అలౌ చేశాను… This is not good. The Member named is requested to leave the House. ఏ మెంబర్ అయితేసస్పెండ్ అయ్యారో.....జనార్ధన రెడ్డి గారూ....దయచేసి మీరు బయటికి వెళ్లండి.......Is this the way? The House cannot run like this. That's enough. Please go back to your seats.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని "హౌస్‌లో ప్రతిపక్షాల హక్కులను కాపాడాలి" అంటూ నినాదాలు చేయసాగారు.)

MR. SPEAKER :I request the suspended Member to kindly leave the House.

డా.ఎన్.జనార్ధన రెడ్డి(గౌ.సభాపతిని ఉద్దేశించి)ః మీరు పద్ధతి మార్చుకోవాలి....... మీ పద్ధతి మారాలి.........

మిస్టర్ స్పీకర్ః జనార్ధన రెడ్డి గారూ, దయచేసి బయటికి వెళ్లండి............... The Member is directed to leave the House..............

(స్పీకర్ పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సభ్యులు "హౌస్‌లో ప్రతిపక్షాల హక్కులను కాపాడాలి" అంటూ తమ నినాదాలు కొనసాగించసాగారు.)

MR.SPEAKER: I request the Members to go back to your seats.

( సస్పెండ్ అయిన సభ్యులు డా.ఎన్.జనార్ధన రెడ్డిని సభ నుండి బయటికి వెళ్లిపోవాలని, పోడియం వద్ద నున్న సభ్యులను తమ స్థానాల వద్దకు వెళ్లిపోవాలని స్పీకర్ పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఖాతరు చేయనందున సభను ఉదయం 10.06 గంటలకు పది నిమిషాల పాటు స్పీకర్ వాయిదా వేశారు. )

MR.SPEAKER: The House is adjourned for Ten minutes.

( The House then adjourned at 10.06 for 10 minutes)

(విరామం అనంతరం సభ ఉదయం 10.15 గంటలకు పునఃప్రారంభమైనది.)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )
***********

(తెలుగుదేశం పార్టీ సభ్యులు ఇంకా పోడియం వద్దే కూర్చుని ఉన్నారు . అదే విధంగా సస్పెండ్ అయిన తెలుగుదేశం పార్టీ సభ్యులు డా. యన్ . జనార్ధన్‌రెడ్డి కూడా ఇంకా సభలోనే ఉన్నారు. )

§ MR. SPEAKER: The Member suspended is requested to leave the House. You have been asked to leave the House. You have been asked to leave the House. I request you to please leave the House. I am sorry. All levels of decency and decorum have been crossed today.

SRI N. JANARDHAN REDDY: Sir, I obey your orders.

మిస్టర్ స్పీకర్ ః మీరు ఛైర్‌ను intimidate చేస్తే, ఛైర్‌ను threaten చేస్తే, then nobody can rescue this House. .
మీరు ఒకటి గమనించాలి. Unless the Chair is in full control of the House the House cannot function. To facilitate the functioning of the House it is my duty to ensure that there is some discipline.

డా. యన్ . జనార్ధన్ రెడ్డి ః ప్రధాన ప్రతిపక్షనాయకులు మాట్లాడుతుంటే మీరు మైకు కట్ చేశారు .

§ MR. SPEAKER: You are requested to leave the House. Please leave the House. You have been named. You have been suspended. You please leave the House. Janardhan Reddy garu, you have been suspended. Please leave the House. Please leave the House.

డా. యన్ . జనార్థన్ రెడ్డి : నాకు ఒకసారి మైకు ఇవ్వండి, వెళ్లడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

MR. SPEAKER: No mike. Please leave the House. Please leave the House. ఈ హౌస్ Practices and Procedures ప్రకారం నడుస్తుంది, ఎవరి ఇష్టానుసారంగానో నడవడానికి వీలులేదు. Janardhan Reddy garu, you have been named. Please leave the House.

(ఈదశలో పోడియం వద్ద వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు .... పసుపు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి ..... అంటూ నినాదాలు చేశారు. )

MR. SPEAKER: I request the Members not to obstruct the Proceedings. Janardhan Reddy garu, please leave the House. I request the Members to go back to their seats. I am sorry. All of you go back to your seats. Janardhan Reddy garu, you have been suspended. You are requested to leave the House. Please leave the House.

(At this juncture, Dr. N. Janardhan Reddy left the House.)

MR. SPEAKER: The decision to send an erring Member from out of the House has been taken after the Chair ie., me, the Speaker was deeply hurt. First Question పై I made it very clear. అవకాశాలున్నాయి, Half an hour discussion క్రింద కన్‌వర్ట్ చేయడానికి అవకాశం ఉందని చెప్పాను. In spite of all my appeals the way the Member came charging the Speaker has crossed the levels of discipline. Hence disciplinary action was taken..

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : రైతులు సమస్యలతో సతమతమవుతున్నారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : సమస్యలపై మాట్లాడడానికే కదా ఈ హౌస్ ఉన్నది. సమస్యలను స్ట్రక్చర్ చేసి ఒక పద్ధతిలో టేకప్ చేయండని మీకు స్కోప్ ఇవ్వడం జరిగింది. Now, we will go to the next question.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ ఇష్యూపై నా అభిప్రాయం చెప్పనీయండి. నేను మాట్లాడుతున్నపుడు మీరు మైకు కట్ చేశారు, చాలాసార్లు మీరు మైక్ కట్ చేస్తున్నారు. మీరు కూడా ఒకసారి ఆలోచించండి. సభా నాయకుడు, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నపుడు మైకు కట్ కాదని మీరు చెబుతుంటారు. ఆవిధంగా ఎలౌ చేయమని అందరూ చాలాసార్లు చెప్పారు. ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగారు ఎన్నిసార్లు ఎంత సమయం మాట్లాడారు , ఆయన మమ్ములనుద్దేశించి ఎన్నిసార్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడలేదు? ఆయనకు ఎప్పుడైనా మైకు కట్ అయిందా? ఇక్కడున్న మంత్రులు కూడా వారి ఇష్ట ప్రకారంగా మాట్లాడుతున్నారు, మరి వారి మైకు ఎప్పుడైనా కట్ అయిందా? ముఖ్యమంత్రిగారు, మంత్రులు మాట్లాడితే మైకు కట్ కాదు, నాకు మైకు కట్ అయిపుడు నేచురల్‌గా మా ఉపనాయకులు బాధపడుతూ మీవద్దకు వస్తే మీరేమన్నారో ఒకసారి రికార్డు చూడండి, తమాషాగా ఉందా అని మీరు కూడా మాట్లాడారు. సభను హుందాగా నడుపుకోవాలనుకున్నపుడు మనం కూడా ఒక ప్రొసీజర్‌ను అడాప్ట్ చేసుకోకపోతే ఇలాంటి సమస్యలు వస్తుంటాయి. మీరు ఒకసారి నా స్పీచ్ చూస్తే తెలుస్తుంది, ఎక్కడైనా నేను ఒక్క అన్‌పార్లమెంటరీ వర్డ్‌నైనా ఉపయోగించానా? ప్రభుత్వంపై నేను ఎక్కడైనా దాడి చేశానా? చేయలేదే . నేను అడుగుతున్నదేమంటే, రైతులు అవస్థలు పడుతున్నారు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు, వారిని

ఆదుకోమన్నాం .   ఇదే హౌస్‌లో పది రోజులక్రితం మేము పసుపు గిట్టుబాటు ధరకు సంబంధించి వాయిదా తీర్మానం ఇచ్చాం,  దానిపై ఒక స్టేటుమెంటు ఇస్తామని ఆరోజు చెప్పారు.   వారం రోజులైంది, ఇంతవరకూ ప్రభుత్వం స్టేటుమెంటు  ఇవ్వలేదు.  మీరు సభాపతిగా గవర్నమెంటుకు చెప్పి ఆ స్టేటుమెంటు ఇప్పించవచ్చు కదా అధ్యక్షా !   ఈరోజు ఎందుకు ఈ ఇష్యూ వచ్చింది?  రైతులు గిట్టుబాటు ధరలు లేక తక్కువ ధరలకు అమ్ముకుంటున్నారు, ఈరోజు రైతులు తాము పండించిన పత్తినంతా అమ్ముకున్నారు, అమ్మిన తర్వాత రేటు పెరిగింది.  సర్వీసు ట్యాక్స్ వేస్తున్నారు, పసుపుపై వ్యాట్  విధించారు, దీని వల్ల చాలా సమస్యలున్నాయి .  వేరే రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను కాపాడుతున్నాయి.   గిట్టుబాటు ధరలు ఇస్తున్నారు, మీరు ఇవ్వడం లేదు .   ముఖ్యమంత్రిగారిని ఒక స్టేటుమెంటును ఇవ్వమన్నాం, ఇంటర్‌వీన్ అవమన్నాం, అదేనా మేము చేసిన తప్పు?  మళ్లీ  మీద్వారా ముఖ్యమంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను, రైతులు చాలా ఇబ్బందుల్లో వున్నారు, ఒకరోజు గడచినా చాలా నష్టపోతున్నారు .  మామీద  మీకు కోపం ఉంటే .......  మమ్ములను హౌస్ నుంచి సస్పెండ్ చేస్తే కాంగ్రెస్ వాళ్లు చాలా ఆనందపడిపోతారు.   మమ్ములను సస్పెండ్ చేయండి, ఆ రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వండి, అదే చేయమని మిమ్ములను మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

ఉ.10.20

శ్రీ బొత్సా సత్యనారాయణః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చంద్రబాబుగారికి సభ నిభందనలన్నీ తెలుసు.  వారు ముఖ్యమంత్రిగా చేశారు.  ప్రతి  సంబంధం లేని విషయాన్ని  మాట్లాడుతున్నారు. పసుపు సమస్య, మిరపకాయల సమస్యలే కాదు, ప్రజా జీవితంలో ఎన్నో సమస్యలున్నాయి.  సభకు సంబంధం లేని విషయాలను తీసుకువచ్చి సమాధానం చెప్పాలని అనడం సముంజసం కాదు.  పత్తి విషయం మాట్లాడుతున్నప్పుడు ఈ సర్వీసు టాక్సు 12.5 శాతం విధించారని వారు చెప్పడం జరిగింది.  సర్వీసు టాక్సు అనేది కేంద్రప్రభుత్వానికి సంబంధించింది తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదని వారికి కూడా తెలుసు. అయినప్పటికీ ఈ సంవత్సరం  ఉన్న నిబంధనల ప్రకారం జరుగుతుంది కాని ఏ విధమైన సర్వీసు టాక్సును విధించలేదని తెలియచేస్తున్నాను.  పత్తి రైతుల గిట్టుబాటు ధర గురించి మాట్లాడుతున్నారు.  రైతుకు మంచి ధర రావాలని, అలాగే వినియోగదారుడికి సరసమైన ధరకు  దొరకాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వం ప్రతి సందర్భంలో ఇంటర్‌వీన్ అయ్యే కార్యక్రమాన్ని చేస్తున్నాము. వారు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎంతోమంది పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.  కల్తీ విత్తనాల వల్ల రైతులు చాలా మంది ఆత్మహత్యలు చేసుకున్నారని  వారికి కూడా తెలుసు.  ఈ రాష్ట్రంలో బహుళ జాతి కంపెనీ మోన్‌సెంటో కంపెనీకి సంబంధించిన విత్తనాలు ఒక ప్యాకెట్ ధర రు.1750లకు  అమ్మిన పరిస్థితులున్నాయి.  ఆరోజు వారు చూస్తూ ఊరుకున్నారు. ఆ కంపెనీలతో, ఆ పెద్దలతో  ఏ లాలూచీ లేకపోతే ఎందుకు ఊరుకున్నారు? ఈ రోజు మా ప్రభుత్వం వచ్చిన తరువాత మా ముఖ్యమంత్రిగారు , మా వ్యవసాయ మంత్రిగారు  ఆలోచన చేసి విత్తనాల ధర తగ్గించాలని కోరడం జరిగింది.   పై రాష్ట్రాలలో అమ్ముతున్న విధంగా ఇక్కడ కూడా అమ్మాలని, రేటు తగ్గించాలని సుప్రీంకోర్టుకు వెళ్లి ఉత్తర్వులు తెచ్చిన విషయాన్ని వారికి తెలియచేస్తున్నాను.  పత్తి రైతులు పండించే పంటకు ఒక ఎకరానికి రు.6 లక్షలు అప్పుడు ఖర్చు అయితే ఇప్పుడు రు.2 వేల నుండి రు.2.8 వేలు అవుతుందని తెలియచేస్తున్నాను.  వారికి వ్యవసాయం గురించి పూర్తిగా తెలియదు.  వ్యవసాయం శుద్ధ దండుగ అని చెప్పారు.  రాజకీయం కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారు.  మేము చేస్తున్న విధానాల వల్ల, సౌకర్యాల వల్ల ఒక ఎకరానికి 12 నుండి 20 క్వింటాల్సు వరకు పండుతుంది.   రాష్ట్రంలో ఎక్కడా పత్తి రైతులు ఆందోళన చేసిన

దాఖలాలు లేవు. వారి వెనుక కూర్చున్న వారిని అడిగితే తెలుస్తుంది. వరంగల్‌లో పత్తి రైతులు ఎక్కడైనా యాజిటేషన్ చేశారా? వారిని చెప్పమని కోరుతున్నాను. ఈ సంవత్సరం పత్తి పంట రావడానికి 15 నుండి 20 రోజులు మాత్రమే ఉంది. పత్తి సీజన్‌లో ఉన్నప్పుడు ఆ విషయాలు గుర్తుకు రావా? రాజకీయ లబ్ధి తప్ప ఇంకొకటి కాదు. ఉదయం లేచిన దగ్గర నుండి మా ముఖ్యమంత్రిగారిని, మా ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడం తప్ప ఇంకొకటి కాదు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఈ హౌస్‌లో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడిన విషయంలో ఐ ఆల్‌సో హావ్ సమ్ పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్. ఆయన అన్నాడు .....

శ్రీ ఇ. దయాకర్‌రావుః అన్నాడు కాదు, అన్నారు.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అయామ్ సారీ, ఆయన అన్నాడు అనడం తప్పు ఆయన అన్నారు, ఆయన చెప్పారు, వారు చెప్పారు. నాకు ఏమి అభ్యంతరం లేదు. నేను రైతులకు సంబంధించిన గిట్టుబాటుధరల గురించి మాట్లాడుతుంటే ముఖ్యమంత్రిగారు వెకిలి నవ్వు నవ్వుతున్నారని అన్నారు. వెకిలి నవ్వు అంటే ఏమిటో తెలియదు కాని నేను నవ్వాను అనేది కరెక్ట్. నాకు నవ్వు ఎందుకు వచ్చిందంటే ప్రతిపక్ష నాయకుడు ...

శ్రీ ఇ. దయాకర్ రావుః నాయకుడు కాదు.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ః నాయకుడు అంటే తప్పా? ప్రతిపక్ష నాయకురాలు అనాలా? రైతాంగం యొక్క సమస్యలు మాట్లాడుతుంటే నాకు నవ్వు రాలేదు. ఆయన మాట్లాడిన తీరు చూస్తే నవ్వు వచ్చింది. ఆయన రైతుల గురించి మాట్లాడుతుంటే నవ్వు వచ్చింది. ఆయన ఆలోచనా రాహిత్యాన్ని చూస్తే నవ్వు వచ్చింది. ఆయన సుధీర్ఘంగా 8 సంవత్సరాల 8 నెలల 13 రోజులు ముఖ్యమంత్రిగా ఉన్న పెద్ద మనిషి . ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎప్పుడైనా రైతుల గురించి ఆలోచన చేసినవాడా? వ్యవసాయం శుద్ధ దండుగ అన్న పెద్ద మనిషి రాష్ట్రంలో ఏ ఒక్క ముఖ్యమంత్రి అయినా ఉన్నాడంటే చంద్రబాబు తప్ప ఏ ఒక్క ముఖ్యమంత్రి లేడు. మరల మరల అటువంటి ముఖ్యమంత్రి రారు, రాకూడదు, రాబోరు . ఆయన మంత్రి వర్గంలో మంత్రులుగా ఉన్నవారు రైతులు పిచ్చి పట్టి ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. రైతులు మతి భ్రమించి ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఈయనగారి మద్దతుతో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏ మంత్రి, సికింద్రాబాదు నియోజకవర్గ పార్లమెంట్ సభ్యుడు ఏమన్నారంటే తిన్నది అరగక రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అటువంటి వారి కలయికలో , ఆయన అధికారంలో ఉన్నప్పుడు రైతుల గురించి అటువంటి అవగాహన ఉన్నవారు, ఈ రోజు రైతాంగం గురించి మొసలికన్నీరు కారుస్తుంటే నవ్వు రాకుండా ఎలా ఉంటుంది? నేను ఒక్కడినే కాదు, రైతాంగం గురించి ఆయన ఎక్స్‌ప్రెస్ చేసే కన్‌సన్ గురించి రాష్ట్రం మొత్తం నవ్వుతుంది, దేశం అంతా కూడా నవ్వుతుంది. ఆ రోజు రైతుల ఆత్మహత్యలు జరుగుతుంటే పట్టించుకోలేదు. అనంతపురం జిల్లాలో రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం అవి ఆత్మహత్యలని గుర్తించడానికి కూడా ............

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం )

ఉ.10.30

( ఈ సందర్భంలో గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు నిలబడి మాట్లాడసాగారు)

మిస్టర్ స్పీకర్: నేను మొదలు ఏమి చెప్పాను. అరగంట డిస్కషన్ అలౌ చేస్తాను. మీరు మాట్లాడండి, వారు మాట్లాడతారు, అయిపోతుందన్నాను. అప్పుడు మీరేమన్నారు, ముందు రైతుల గురించి మాట్లాడాలన్నారు. నేను అవకాశం ఇచ్చాను. ప్రభుత్వం మాట్లాడుతోంది. మొదట్లో అర గంట డిస్కషన్‌కి నేను అలౌ చేయలేదా? ముందుగా ముఖ్యమంత్రిగారిని పూర్తి చేయనివ్వండి. తరువాత మీరు మాట్లాడండి.

( అంతరాయం )

నేను మొదలే చెప్పాను. ఇది పత్తి రైతుల ప్రశ్న. పసుపుకి వెళ్లారు, అక్కడి నుండి మిర్చికి వెళ్లారు, జనరలైజ్ చేశారు. దాని మీద అర గంట చర్చ అలౌ చేస్తానన్నాను. లేదు, ఇప్పుడే రైతుల గురించి మాట్లాడాలన్నారు. ఓ.కె. అన్నాను. ఇంకేమి కావాలి? What more do you want? క్వశ్చన్ అవర్‌లో స్పెసిఫిక్ క్వశ్చన్ ఉంటే దాని మీద మాట్లాడాలి. మీ మీ సీట్లలో కూర్చోండి. మీరు అనేక అంశాలు లేవనెత్తారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడాలన్నారు. వారు అందుకు రియాక్ట్ అవుతున్నారు. వారు మాట్లాడిన తరువాత మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను. ముందుగా మీ మీ సీట్లలో కూర్చోండి.

( మైక్ ఇవ్వండి, మైక్ ఇవ్వండని గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు అనసాగారు )

మాకు మైక్, మాకు మైక్ అంటే నడవదు. I will set everything in order. Now Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్య: నా మనవి ఒక్కటే. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రియాక్ట్ కావాలి, జవాబు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఆ డిమాండ్ చేసిన మాట వాస్తవమా, కాదా? డిమాండ్ చేశారు కాబట్టి వారి డిమాండ్‌కి జవాబు చెబుతున్నారు. ఇది ప్రొసీడ్యురల్ ల్యాప్స్ అంటే ఎలా? ఎవరు ప్రతిపక్షంలో ఉన్నా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న రోజుల్లో, సభా నాయకులుగా వారు ఉన్నప్పుడు ఏదైనా విషయం వస్తే ముఖ్యమంత్రి జవాబు చెప్పాలని ఎవరున్నా కూడా కోరతారు. వారూ కోరారు. ముఖ్యమంత్రిగారు ఇంటర్‌వీన్ అయి చెబుతున్నారు. ఏమి చెప్పాలని వారిని అడిగి చెప్పరు. ఏమి చెప్పాలనేది వారు వ్రాసి ఇచ్చినా, దయచేసి అది చదవరు. వారు డిమాండ్ చేశారు. ఆ డిమాండ్‌ని గౌరవించి జవాబు చెబుతున్నారు. ఏది చెప్పాలనేది వారు వ్రాసి ఇస్తే అదే చెప్పడం డిమాండ్ కాదు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: వారు మాట్లాడిన తరువాత మీ దగ్గరకు వస్తాను.

( అంతరాయం )

చంద్రబాబునాయుడుగారూ, ఇదే చెబుతున్నాను. మీరు కొన్ని ఇష్యూస్ చెప్పారు.

( గౌరవ సభ్యులు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు మీరు వినాలి, మీరు వినాలని అనసాగారు)

That is why I am trying to tell you. మీరు మాట్లాడే సమయంలో కొన్ని ఇష్యూస్ రైజ్ చేశారు. ముఖ్యమంత్రిగారు దానికిగాను రియాక్ట్ అవుతున్నారు. You wanted the Chief Minister to react. He is reacting as the Leader of the House. Please sit down.

( ఈ సందర్భంలో గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకుని బైఠాయించి మాట్లాడసాగారు )

ఇలా డిక్టేట్ చేయరాదు. ఇది మంచిది కాదు. మీరు మీ సీట్లలో వెళ్లండి. దయచేసి అర్థం చేసుకోండి. ముందుగా మీరు మాట్లాడారు. పత్తి రైతులు, పసుపు రైతులు, మిర్చి రైతుల గురించి మాట్లాడుతూ జనరలైజ్ చేశారు. ప్రశ్న పత్తి రైతుల మీద. అన్నింటి గురించి మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు రియాక్ట్ కావాలన్నారు. దానికిగాను ముఖ్యమంత్రిగారు రియాక్ట్ అవుతున్నారు. వారిని పూర్తి చేయనివ్వండి. మేమే మాట్లాడతాము. మిగతా వారు మాట్లాడవద్దు అంటే ఏమిటి? మీరు ఇంత సమయం మాట్లాడారు. ముఖ్యమంత్రిగారిని మాట్లాడనివ్వండి. ఇది ప్రాపర్ కాదు. ఐయామ్ సారి. మీరు మాట్లాడుతూ పత్తి రైతుల గురించే కాకుండా అనేక అంశాలు మాట్లాడారు. వాటి ధరల గురించి మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు రియాక్ట్ కావాలన్నారు. వారు రియాక్ట్ అయిన తరువాత మీకు అవకాశం ఇస్తాను. చంద్రబాబునాయుడుగారూ మీరు నా మాట వినండి. మీరు మాట్లాడుతూ సి.యం., షుడ్ రియాక్ట్అని నాలుగు సార్లు అన్నారు. లీడర్ ఆఫ్ ది హౌజ్‌గా వారు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను, మాట్లాడండి. కానీ ఎవరూ మాట్లాడరాదంటే ఎలా? As the Leader of the House he is speaking. If you have anything to say, you will be given an opportunity. ఈ అంశం మీద ఎవరూ మాట్లాడవద్దంటే అది మంచిది కాదు. మీరు వారిని రియాక్ట్ కావాలంటేనే వారు రియాక్ట్ అయ్యారు. అందరూ మీ మీ సీట్లలో కూర్చోండి. వారు మాట్లాడతారు. దయచేసి మీ మీ సీట్లలో కూర్చోండి. వారు మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి. మీరు మాట్లాడారు. నేను మొదలు ఏమి చెప్పాను. మెయిన్ ప్రశ్నకు పరిమితమయి ఉప ప్రశ్న అడిగితే ఓ.కె. గంటన్నరసేపా? ఇదేమిటి? డిబేట్‌కి సమయం ఇస్తానన్నాను. ఒప్పుకోలేదు. ఇదేమిటి? ఎవరూ మాట్లాడవద్దంటే సభ ఎలా నడుస్తుంది.

( పోడియం వద్ద బైఠాయించిన గౌరవ సభ్యులు ప్రజాస్వామ్యాన్ని కాపాడండిఅని అనసాగారు )
ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత అవకాశం ఇస్తాను.

( అంతరాయం )

ఔనండి, యస్ హి ఈజ్ ఎన్‌టైటిల్డ్, వారు మాట్లాడిన తరువాత మీరు మట్లాడండి. మీరు మాట్లాడింది ఏమిటి? జనరలైజ్ చేసి మాట్లాడారు. పత్తి రైతులకే పరిమితమయి ఉంటే అయ్యేది. నేను అందుకే మొదలే చెప్పాను. అర గంట చర్చకు అలొ చేస్తానని అన్నాను. మీరందరూ మీ మీ సీట్లలోకి వెళ్లండి.
(పోడియం వద్ద బైఠాయించిన తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు తమ తమ స్థానాలను చెరుకున్నారు)

(గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ కె. అచ్చంనాయుడు అందరిని సమానంగా చూడాలని అన్నారు )

అలా చూస్తే, మీకు సంఖ్యాపరంగా మాట్లాడడానికిగాను తక్కువ సమయం వస్తుంది. అటువంటి అనుమానాలు అవసరం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నేను ఇంతకుముందు మనవిచేసాను. నేను నవ్వడానికి కారణం ఈ రోజు చంద్రబాబునాయుడుగారు రైతుల బాధలు తెలిపాయన్నారు. సామెతలు ఊరికే రావు. "More loyal than the king"అంటారు.

ఉ. 10.40

కొత్తగా శ్రీ వైష్ణవ మతం తీసుకున్న వారు ఒళ్లంతా నామాలు పెట్టుకుంటారు. అపోజిషన్‌లోకి వచ్చిన తరువాతే వారికి రైతుల యొక్క కష్టాలు కనపడ్డాయి. రైతుల గురించి, రైతుల ఇబ్బందులను గురించి ఆలోచన చెయ్యాలి అనే భావన ఇప్పుడే వచ్చింది. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనంతపురంలో పదుల సంఖ్యల్లో జిల్లాలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అటువంటి వెనుకబడ్డ జిల్లాలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే, ఆ రోజు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆత్మహత్యలుగా గుర్తించడానికి సిద్ధపడలేదు. వారు గుర్తించకపోతే ప్రతిపక్ష పార్టీగా మాకున్న బాధ్యతతో, ఆ జిల్లాకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మొత్తానికి మొత్తం స్పందించి జోలెలు పట్టారు. జిల్లాలో జోలెలు పట్టారు. అసెంబ్లీ హాల్‌లో కూడా జోలెలు పట్టి దాదాపు 20 లక్షల రూపాయలు వసూలు చేసి ఆత్మహత్యలు చేసుకున్న వంద మందికి పైగా రైతుల కుటుంబాలకు ఇచ్చాము. ఈ ఇష్యూని, ఈ సమస్యను ప్రపంచానికి, దేశానికి, ప్రజలకు తెలియజెప్పాలనే ఉద్దేశ్యంతో మా పార్టీ అధినేత సోనియాగాంధి గారిని తీసుకొచ్చి, ఆమె ద్వారా ఒక్కొక్కరికి 22 వేల రూపాయల చొప్పున వీరికి పంచి ఇచ్చే ఏర్పాటు చేసాము. మేము అధికారంలో లేకపోయినా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ కార్యక్రమం చేసాము. ఇవ్వాళ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా వారిని గురించి మరచిపోలేదు. సింబాలిక్‌గా ఆరోజు 22 వేల రూపాయలు ఇచ్చాము. మేము అధికారంలోకి వచ్చిన తరువాత అటువంటి రైతులందరినీ కూడా గుర్తించాము. మేము అధికారంలో లేనప్పుడు, వారు అధికారంలో ఉన్నప్పుడు అయిదారు సంవత్సరాల క్రితం అనుకుంట దాదాపు 1997 - 98 వ సంవత్సరం నుండి ఆత్మహత్యలు చేసుకున్న రైతులందరినీ గుర్తించి వాళ్లందరికీ ఒక్కొక్కరికీ ఒకటిన్నర లక్షల రూపాయల ప్యాకేజి ఇచ్చి వారి కుటుంబాలను మళ్లీ నిలబడేటట్లు చేసిన ఘనత మాకు దక్కింది. కేవలం ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు ఒకటిన్నర లక్ష రూపాయలు ఇచ్చి మా పని అయిపోయిందని అనుకోలేదు. మళ్లీ కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి సోనియా గాంధి గారితో ప్రత్యేకంగా ప్రధానమంత్రి గారికిచెప్పించి, ఇక్కడ ఉన్న రైతుల యొక్క తీవ్రమైన ఇబ్బందులను గమనించే ఏర్పాట్లు చేసాము. కేవలం ఎక్స్‌గ్రేషియా కాకుండా మొత్తం ఈవిధంగా ఆత్మహత్యలు చేసుకున్న జిల్లాలు ఆంధ్రప్రదేశ్‌లో 16 ఉన్నాయని గుర్తింపచేసాము. ఈ 16 జిల్లాలకు 7 వేల కోట్ల రూపాయల ప్రత్యేకమైన ప్యాకేజీని ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, సోనియా గాంధి గారిది, కేంద్రంలో అధికారంలో ఉన్న యు.పి.ఎ ప్రభుత్వానిది అని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, వడ్డీకి సంబంధించిన రాయితీలు ఇవ్వడం విషయంలో అయితేనేవి, శాశ్వతమైన కరవు నివారణ కార్యక్రమాలు చెయ్యడంలో అయితేనేమి మంచి విత్తనాలకి, విత్తనాల రీప్లేస్‌మెంట్‌కు వందల కోట్ల రూపాయలు ఇప్పించే విషయంలో, మైక్రో ఇరిగేషన్‌కు వేల కోట్ల రూపాయలు ఇప్పించే విషయంలో అయితేనేమి ఇంతకు ముందు ఎప్పుడైనా ఏ కేంద్రప్రభుత్వమైనా ఆత్మహత్యలు చేసుకున్న రైతుల విషయంలో ఇటువంటి ప్యాకేజిలు ప్రకటించిన ఘనత కేవలం కేంద్రంలో అధికారంలో ఉన్న యు.పి.ఎ ప్రభుత్వానిదని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, నాకు ఒకొక్కసారి చాలా బాధ అనిపిస్తుంది. ప్రతిపక్ష నాయకుడు గారు పార్లమెంటరీ డెమోక్రసీ గురించి మాట్లాడుతున్నారు. పార్లమెంటరీ డెమోక్రసీకి నిర్వచనాలు ఆయన చెబుతున్నారు.

పార్లమెంటరీ డెమోక్రసీ అంటే చర్చ చాలా అవసరం. కాని, చర్చకు కొన్ని పద్ధతులు ఉంటాయి. ఇప్పుడు మేము మాట్లాడుతున్నాము, తరువాత మళ్లీ కావాలంటే వారిని జవాబు చెప్పమనండి. మాకు అభ్యంతరం లేదు. వారు మంచి పాయింట్స్ చెప్పి, మేము జవాబు చెప్పుకోలేకపోతే లేక మేము అడిగిన పాయింట్లకు వారు జవాబు చెప్పుకోలేకపోయినప్పుడు ... అల్టిమేట్‌గా ప్రజలు చూస్తారు. ప్రజలు, అధికారంలో ఉన్న మా మాటలు వినవలసిందే, ప్రతిపక్షంలో ఉన్న వారి మాటలు వినవలసిందే. మేము వారి గొంతులు నొక్కే ప్రయత్నం చెయ్యకూడదు అలాగే వారు మా గొంతులు నొక్కే ప్రయత్నం చెయ్యకూడదు. దురదృష్టం ఏమిటంటే, దాదాపు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇవ్వాళ the way he behaves and the way he gesticulates-- ఇట్ల ఇట్ల చెయ్యి పెట్టి స్పీకర్ గారిని literally he threatens and blackmails. The body language exposes it. It is just not correct. ఎప్పుడైనా, ఎక్కడైనా పొరపాటున రియాక్ట్ అయితే అర్థం ఉంది కాని they make it a habit అధ్యక్షా.

ఆయన పక్కన డిప్యూటి లీడర్ ఉన్నారు. అంత అన్యాయంగా ఆయన బిహేవ్ చేస్తుంటే Is it not his responsibility to control the member? చాలా దురదృష్టం అధ్యక్షా. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి తన మెంబర్స్ ఎవరైనా బాగా బిహేవ్ చేస్తుంటే వాళ్లను లేవమని ఇట్లా ఇట్లా చెయ్యిచూపిస్తున్నారు. ఎవరైనా కొత్త మెంబర్స్ చేశారంటే అర్థం ఉంది. ఇది ఏమిటి అధ్యక్షా? ఆయన గారు మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతుంటే స్పీకర్ గారు మైక్ కట్ చేశారని అన్నారు. అధ్యక్షా, స్పీకర్ మైక్ కట్ చేసే కార్యక్రమం ఇవ్వాళ కొత్తగా ఏమైనా మొదలయ్యిందా? ఆయన గారు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, మేము అవతల ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు ఏ మేరకు మైకులిచ్చారు? ఎన్నోసార్లు మా మైక్స్ కట్ చేశారు. ఎక్కడైనా కూడా this is totally at the discretion of the Speaker. మేము మాట్లాడుతున్న భాష లేక మాట రిలెమెంట్‌గా ఉంది, సమయానుచితంగా ఉంది, సందర్భానికి సరిపడా ఉంది, మేము అవసరమైన మేరకు మాట్లాడుతున్నామనిపిస్తే తప్పకుండా స్పీకర్ మాట్లాడడానికి అలవ్ చెయ్య వచ్చు. మాట్లాడుతున్నది పుర్తిగా అసందర్భంగా, ఏమాత్రం రిలవెంట్‌గా లేని విషయాలు అయితే తప్పకండా it is your duty to cut the mike. This has been happening not after you became the Speaker. This has been the tradition of the House for the past some decades. అటువంటి కార్యక్రమమే జరుగుతుంది. ఇవ్వాళ ఏమి కొత్తగా జరగడం లేదు. ఇవ్వాళ కొత్తగా జరుగుతున్నట్లు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన ఈ విధంగా ప్రొజెక్ట్ చెయ్యడం తప్పు అధ్యక్షా. స్పీకర్ గారు, అంతకు ముందు వారి డిప్యూటి లీడర్ గారిని పట్టుకొని తమాషాగా ఉందా అని అన్నారు, అది ఏదో తప్పుగా అన్నట్లు స్పురించినట్లు మాట అన్నారు. స్పీకర్ గారు, ఒక సభ్యుడు తప్పుగా బిహేవ్ చెస్తుంటే, 'ఈ విధంగా బిహేవ్ చెయ్యవద్దు, తమాషాగా ఉందా, this is not a play, not a child's play, ఈ విధంగా బిహేవ్ చెయ్యకూడదు అని అడ్మానిష్ చెయ్యడం తప్పా ! You are very well within your right to say that. There is absolutely nothing wrong. In fact the complaint of majority of the House is that-- మీరు మరీ ఎక్కువగా కర్టియస్‌గా ఉంటున్నారు అందరితోనూ, ఏ ఒక్కరైనా తప్పుగా బిహేవ్ చేసినా దానిని అడ్మానిస్ చెయ్యడం లేదు అనేది మీ మీదున్న కంప్లెయింట్. You are more courteous than a member deserves.

అధ్యక్షా, ఈ మూడు సంవత్సరాలలో చూసాను, ఇవ్వాళ మీకు కోపం వచ్చింది. మీకు కోపం రాదు, అప్పుడప్పుడూ కోపం వస్తేనే బాగుంటుంది. క్వశ్చన్‌లో ప్రతిచోటా కూడా అసత్యాలు, సత్యదూర మైన

విషయాలు మాట్లాడడానికి ప్రయత్నం చేసారు. ఆ పార్టీ సభ్యుడు ఒకాయన మాట్లాడుతూ మహారాష్ట్రలో 5 వందల రూపాయలలో, ఎంతో సబ్సిడీ ఇస్తున్నారని అన్నారు.
ఉ.10-50

ఈ సంవత్సరం ఇవ్వలేదు, పోయిన సంవత్సరం ఇవ్వలేదు. మహారాష్ట్రలో అంతకు ముందు సంవవత్సరం ఇచ్చారు.

శ్రీ ఇ.దయాకరరావు: మహారాష్ట్రలో పోయిన సంవత్సరం క్వింటాలుకు ఐదు వందల రూపాయలు ఇచ్చారు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: కూర్చో అమ్మా కూర్చో. లాస్ట్ బిఫోర్ ఇయర్ మహరాష్ట్రలో ఇచ్చారు. ఇవాళ సబ్సిడీ ఇచ్చి గానీ లేకపోతే మినిమం సపోర్ట్ ప్రైస్ కావలసినంత పెంచి గానీ, సబ్సిడీ అంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినది, మినిమం సపోర్ట్ ప్రైస్ అంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది. మినిమం సపోర్ట్ ప్రైస్ చాలడంలేదని ఇన్‌పుట్ కాస్ట్‌కు అంటే రైతుకు సంబంధించి పెట్టుబడికి రైతుకు వచ్చే అల్టిమేట్ రెమ్యునరేషన్‌కు తేడాలు ఎక్కువగా ఉంటే ఆదాయమంత రాకపోతే, రైతులు అప్పుల్లో కూరుకపోతుంటే కేంద్ర ప్రభుత్వం కనీస మద్ధత ధర చాలలేదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తే తప్పకుండా మద్ధతు ధర ఇవ్వాల్సిందే. అడిషనల్ సబ్సిడీ ఇవ్వాల్సిందే. మేం అధికారంలోకి రాకముందు వారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రత్తికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కనీస మద్ధతు ధర క్వింటాలుకు పందొమ్మిద వందల ఇరవై రూపాయలు. కానీ మేం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం ఆ మొత్తాన్ని 2020 రూపాయలకు పెంచింది. ఆ విధంగా 2020 రూపాయలు తక్కువైతే కూడా మార్కెట్ ధర 2020 నుంచి 2300 రూపాయలు గానీ, 2400 రూపాయలు గానీ, 2500 గానీ ఉంటే రైతు బహిరంగ మార్కెట్‌లో అమ్ముకోవచ్చు. కానీ ఎప్పుడైనా ధర రెండు వేల రూపాయలకన్నా తగ్గితే వెంటనే సీసీఐ మార్కెట్ ఇంటర్వెన్షన్ చేస్తుంది. సెంటర్లను తెరుస్తుంది, ప్రత్తి కొనే ఏర్పాట్లు చేస్తుంది. ఆ విధంగా అన్ని ఏర్పాట్లు ఎప్పుడు అవసరమో, అప్పుడల్లా చేస్తుంది. పోయిన సంవత్సరంగానీ, ఈ సంవత్సరం గానీ, అంతకుముందు సంవత్సరంగానీ, ఇంతకు ముందు ఎప్పుడూ కూడా లేనంత ఎక్కువగా లక్షల క్వింటాళ్ల ప్రత్తి కొనుగోలు కార్యక్రమం జరిగింది. మా పార్టీకి చెందిన సత్తెనపల్లి శాసనసభ్యులు వారి నియోజకవర్గంలో దాదాపు 80 వేల క్వింటాళ్ల ప్రత్తి కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఆ విధంగా ప్రతి చోటా ఇంతకు ముందు కన్నా ఎక్కువగా కొనుగోలు కేంద్రాలు పెంచడం జరిగింది. ఏ ఒక్క చోటా రైతులకు ఇబ్బంది లేని విధంగా అవసరమైతే కొనుగోలు కేంద్రాల గురించి కేంద్ర టెక్స్‌టైల్ మంత్రి శ్రీ శంకర్ సింఘ్ వాఘేలాగారితో మాట్లాడినాను. ఈ సంవత్సరం కూడా ఒకటి, రెండు పర్యాయాలు మాట్లాడాను. గత సంవత్సరం కూడా రెండు, మూడు సార్లు మాట్లాడాను. ఎప్పుడు అవసరముంటే అప్పుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడడం, మా దృష్టికి రైతుల సమస్యలు వచ్చిన వెను వెంటనే ఆ సమస్యలను తీర్చే విధంగా చేయడంలో గానీ కనీస మద్ధతు ధర విషయంలో గానీ ఎప్పుడు కూడా వెనుక్కు పోలేదని తెలియజేస్తున్నాను. అల్టిమేట్‌గా రైతుకు సంబంధించి కావలసినది ఆదాయం . రైతు తను పెట్టిన పెట్టుబడికి తనకు వస్తున్న ఆదాయానికి పోలికలున్నాయా, లేదా? పెట్టుబడి కంటె ఆదాయం ఎక్కువగా ఉందా? లేదా? అనేది చాలా ముఖ్యమైన అంశం . ఒకవైపు వాటికి కనీస మద్ధతు ధర ఇప్పించే ఏర్పాట్లు చేస్తూనే రెండోవైపు దానికి సంబంధించి పెట్టుబడి తగ్గేట్లు చేశాం . పెట్టుబడి తగ్గించే విషయంలో ఇంతకు ముందు మా మంత్రిగారు చెప్పారు. మోన్‌శాంటో కంపెనీ సరఫరా చేసే బీటీ కాటన్ విత్తనాల 450 గ్రాముల ప్యాకెట్

వారు అధికారంలో ఉన్నప్పుడు 1950 రూపాయలు ఉండేది. ఒక్కో ఎకరాకు ఒకటిన్నర ప్యాకెట్ పడుతుందని నాకు తెలిసిన విషయం .

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

మోన్‌శాంటో కంపెనీ విత్తనాలకు సంబంధించి ఇంతకు ముందు ఏమి జరిగిందంటే ఆ విత్తనాలకు సంబంధించి ఒక్కో ప్యాకెట్ 450 గ్రాముల విత్తనాల చొప్పున ఉత్పత్తి ధర ఐదు వందలు, ఆరు వందల రూపాయలు ఉంటే మోన్‌శాంటో కంపెనీ దాదాపు పదకొండు వందల రూపాయల రాయల్టీ వసూలు చేస్తుండేది. ఇదెక్కడి న్యాయం? ఇదే మోన్‌శాంటో కంపెనీ చైనాలో, యూరప్‌లో, అమెరికాలో కేవలం వంద రూపాయలు రాయల్టీ వసూలు చేస్తూ మేమంత అమాయకులలాగా కనపడుతున్నామా, తెలియనివారిలాగా కనపడుతున్నామా ఇంత ఎక్కువ మొత్తం చార్జి చేస్తున్నారని భారతదేశంలో కేవలం ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మటుకే మోన్‌శాంటోతో న్యాయపరమైన, చట్టపరమైన పోరాటాన్ని జరిపింది.

(అధికార పక్షంనుంచి చప్పట్లు)

మోనోపలీస్ రెగ్యులేటరీ కమీషన్ ముందు పోరాడాం . ఎమ్ఆర్‌టీపీ కూడా మేం చెప్పిన ఆర్యుమెంట్‌ను ఒప్పుకొన్నది. మోన్‌శాంటో కంపెనీని పదకొండు వందల రూపాయల రాయల్టీ ఛార్జ్ చేయడం తప్పని చెప్పింది. ఇంతకు ముందు ఈ మోన్‌శాంటో కంపెనీ 450 గ్రాముల పత్తి విత్తనాల ప్యాకెట్ 1850 రూపాయలకు, 1950 రూపాయలకు అమ్ముతుంటే అప్పుడు చిన్న చిన్న కంపెనీలవారు కూడా మేం కూడా మోన్‌శాంటో లాంటి విత్తనాలను సరఫరా చేస్తామని ,మేం ఆరు వందల రూపాయలకే అంతే క్వాంటిటీ విత్తనాలు ఇస్తామని వారు వస్తే అనథరైజ్డ్ సీడ్స్ సప్లయర్స్ దగ్గర చాలా మంది రైతులు ఆ విత్తనాలను కొని కొన్ని చోట్ల మొలవక, మొలిచినా సక్రమంగా ప్రత్తి ఉత్పత్తి జరగక చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి ఈ స్పూరియస్ సీడ్స్ కారణమయ్యాయి. ఈవేళ మేం ఈవిధమైన న్యాయపోరాటం ఎమ్ఆర్టీపీ ముందు చేశాం . ఎమ్ఆర్టీపీలో రాష్ట్ర ప్రభుత్వం సక్సెస్ అయిన తరువాత మోన్‌శాంటో కంపెనీ మరలా సుప్రీంకోర్టుకు వెళ్లింది. సుప్రీంకోర్టు కూడా మా ప్రభుత్వ వాదనను ఒప్పుకొన్నది, మోన్‌శాంటో కంపెనీని తప్పు పట్టింది. మోన్‌శాంటో కంపెనీ తప్పనిసరి పరిస్థితుల్లో దిగి వచ్చింది. మోన్‌శాంటో కంపెనీతో ఈవిధమైన న్యాయపరంగా పోరాడితే మరొక మల్టీ నేషనల్ కంపెనీలు రాకుండా పోతాయి. దీనివల్ల పెట్టుబడులు రాకుండా పోతాయి, విదేశీ సంస్థలకు, విదేశీ కంపెనీలకు మన రాష్ట్రంపైన నమ్మకం తగ్గిపోతుందని, ఇదేమిటి రాష్ట్ర ప్రభుత్వం విదేశీ కంపెనీలతో పోరాట పథంలో ఉందని, మనకు చెడ్డ పేరు వస్తుందని అటువంటి పనులు చేయవద్దని నాతో చాలా మంది అన్నారు, వత్తిడి తీసుకొచ్చారు. కానీ ఇది రైతులకు సంబంధించిన అంశం . ఇంత పెద్దఎత్తున రైతులు నష్టపోతుంటే వారు ఆ విధంగా నష్టపోకుండా ఉండడంకోసం మేం చేస్తున్న న్యాయపోరాటాన్ని ఎటువంటి వత్తిడులు వచ్చినా, ఇలాంటి బహుళ జాతి సంస్థలతో పోరాడే విషయంలో ఏమాత్రం వెనకాడమని చెప్పి నిర్ద్వందంగా చేయడం జరిగింది. ఇవాళ భారతదేశం మొత్తంలో కేవలం ఈ విత్తనాన్ని తక్కువ రేటుకు అమ్మించే కార్యక్రమం మేం చేయగలిగాము కాబట్టే 450 గ్రాములు విత్తనాల ధర పందొమ్మిది వందల యాభై రూపాయలనుంచి ఏడు వందల యాభై రూపాయలకు తగ్గించాం కాబట్టే ప్రతి ప్యాకెట్‌పై పదకొండు వందల రూపాయలు తగ్గించడంతో మన దేశంలో ప్రత్తి పండిస్తున్న రైతులకు రెండు వేల కోట్ల రూపాయల ఖర్చు తగ్గింది. మన రాష్ట్రంలోనే దాదాపు రెండు వందల కోట్ల రూపాయలకు పైగా విత్తనాలకు సంబంధించిన ఖర్చు తగ్గించిన ఘనత మాది. ఆ విధంగా మంచి విత్తనాన్ని తక్కువ ధరకు సరఫరా చేశాం కాబట్టే పురుగుమందులకు సంబంధించిన ఖర్చు కూడా తగ్గిపోయింది. ఇంతకు ముందు వాడిన పురుగుమందులతో

పోల్చితే ఈ ఇప్పుడు ఆ ఖర్చు 75 శాతం తగ్గింది. పురుగుమందులలో రైతులకు ఖర్చు తగ్గింది. విత్తనానికి సంబంధించిన ఖర్చు తగ్గింది, పంట ఉత్పత్తి వచ్చిన తరువాత కనీస మద్ధతు ధర అంతకు ముందు పందొమ్మిది పందల ఇరవై రూపాయల కంటె మరో వంద రూపాయలు పెరిగింది. ఈవిధంగా జరిగింది కాబట్టే ఒకవైపు ప్రత్తి దిగుబడి పెరిగింది, ఉత్పాదకత పెరిగింది. రైతులకు దీనివల్ల ఆదాయం పెరిగింది. ఏప్పుడైనా, ఏ రోజైనా మార్కెట్‌లో రేటు తగ్గితే మేం వెంటనే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలు తెరిపించి, రైతులకు కనీస మద్ధతు ధర ఇప్పించే ఏర్పాటు చేయగలిగాం . ఇవాళ ప్రత్తి బాగా పండించే వరంగల్లు, ఖమ్మం, గుంటూరు జిల్లాల్లోని రైతాంగాన్ని అడగండి లేదా ఆ ప్రాంతానికి సంబంధించి రాజకీయ కారణాలు ప్రక్కనపెట్టి మాట్లాడే సభ్యులను అడగండి.

ఉ 11.00

ఈ విషయం జరుగుతుంటే మా మిత్రులు చాలా మంది చెబుతున్నారు. రైతులు ఈ సంవత్సరం పండించినంత పంట ఇంతకు ముందు ఎప్పుడూ కూడా పండించలేదని చెబుతున్నారు. అధ్యక్షా, ఆయనను గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. ఆయన 9 సంవత్సరాల పరిపాలనలో ఎప్పుడైనా రైతులు ఏ ఒక్క సంవత్సరమైనా పూర్తిగా, సంతృప్తికరంగా పంటలు పండాయి అని చెప్పి అనుకున్నారా? మాది మంచి ప్రభుత్వం కాబట్టి, భగవంతుడి దయ మా ప్రభుత్వం పైన ఉంది కాబట్టి ప్రజలను కూడా బాగా చూసుకుంటు న్నాడు. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి జరగలేదు. రైతులకు సంబంధించి ఎన్నెన్ని రకాల మేళ్లు చేశాం మేము. చెప్పమని చెప్పండి ప్రతిపక్షనాయకుడి గారిని. ఆయన గారు ముఖ్య మంత్రిగా ఉండగా, కేంద్రంలో ఎన్.డి.ఎ ప్రభుత్వం అధికారంలో ఉండగా పంట రుణాల పైన వడ్డీ ఎంత ఛార్జి చేసేవారు? 13 నుంచి 15 శాతం వడ్డీ ముక్కు పిండి రైతుల దగ్గర నుంచీ వసూలు చేసిన మాట అవాస్తవమా?

(కాంగ్రెస్ శాసన సభ్యుల నుంచీ షేమ్ షేమ్ అన్న మాటలు)

చెప్పమని చెప్పండి అధ్యక్షా, పంట రుణాల పైన వడ్డీ ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం యు.పి.ఎ ప్రభుత్వం కాబట్టి సోని యాగాంధీ గారికి రైతాంగం అంటే ప్రత్యేకమైన ప్రేమ ఉంది కాబట్టి, ప్రధాన మంత్రి మన్‌మోహన్ సింగ్ గారికి రైతుల పైన ప్రత్యేకమైన ప్రేమ, అవగాహన ఉంది కాబట్టి జాతీయ ఉత్పత్తి పెరగాలంటే వ్యవసాయం పెరుగుదల తప్పనిసరిగా మంచి పెరుగుదలలో ఉండాలన్న భావన ప్రధానమంత్రి గారికి ఉంది కాబట్టి ఇవ్వాళ పంట రుణాల పైన వడ్డీ రేటు పోయిన సంవత్సరం 13, 15 శాతం ఉన్నదానిని 9 శాతానికి తగ్గించి, 9 శాతం కూడా ఎక్కువ అనే ఉద్దేశ్యంతో మళ్లీ 2 శాతాన్ని పోయిన సంవత్సరం బడ్జెట్‌లో తగ్గించారు. ఇవ్వాళ మరో గంటలో కేంద్ర బడ్జె ట్ రాబోతోంది. మళ్లీ రైతులకు ఏ విధమైన మేళ్లు ఇస్తారో ఇంకో గంటలో తెలిసిపోతుంది. యు.పి.ఏ ప్రభుత్వం ప్రతి నిత్యం కూడా వారు అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటి బడ్జెటులోనే చెప్పడం జరిగింది. వచ్చే మూడు సంవత్సరాలలో పంటలకు సంబంధించిన రుణాలను రెట్టింపు చేస్తాము అన్నారు. మాటలలో కాదు చేతలలో జరిగాయా లేదా అంటున్నాను. ఈ మూడు సంవత్సరాలలో పంట రుణాలు ఈ రాష్ట్రంలో ఇంతకు ముందు పది వేల కోట్లు లేని పంటల రుణాలు ఇవ్వాళ ఇరవై వేల కోట్లకు పైగా అయ్యాయా లేదా ఈ ఒక్క రాష్ట్రంలోనే అని అడుగుతున్నాను. రిజర్వ్ బ్యాంకును ఆదేశించారు. తప్పనిసరిగా కావాలని చెప్పి అన్నారు. చేశారా, లేదా? వారు అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజునే అంతకు ముందు ఉన్న వడ్డీ ని రీషెడ్యూల్ చేసిన విషయం మనం మర్చిపోయామా? వడ్డీలు రీషెడ్యూల్ చేశారు. పంట రుణాలు రెట్టింపు చేయాలన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతాంగానికి 16 జిల్లాల్లో ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారు. మీరు ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రంలో ఎన్.డి.ఏ మీ చెప్పు చేతలలో ఉన్నప్పుడు ఎప్పుడైనా కనీసం కలలో

అయినా రైతాంగానికి మేలు చేయాలనే ఆలోచన చేశారా? కరవు వస్తే సుప్రీం కోర్టు అక్షింతలు వేసి కేంద్ర ప్రభుత్వాన్ని లక్షల టన్నుల బియ్యం మనకు ఇప్పిస్తే ఆ బియ్యం ఎవరు తిన్నారు అని అడుగుతున్నాను నేను. ఏ ఒక్క రోజైనా బీదవారన్నా, రైతులన్నా, రైతు కూలీలన్నా మీకు ఒక ఆలోచన ఉందా?

(అంతరాయం)

(టి.డి.పి శాసన సభ్యుల నుంచి ఎంక్వయిరీ కమిటీ చైర్మన్ అక్కడ ఉన్నారు. వారిని అడగండి అన్న మాటలు)

ఏ పని మేము చేయడం లేదు అని అడుగుతున్నాను. క్రాప్ ఇన్స్యూరెన్స్ గడచిన మూడు సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో ఎంతెంత వచ్చిందో చెబుతున్నాను. కావాలంటే దానికి ఒక ప్రత్యేకమైన చర్చ పెట్టండి. ఇంతకు ముందు ఎప్పుడూ కూడా లేని విధంగా క్రాప్ ఇన్స్యూరెన్స్ వచ్చింది. పోయిన సంవత్సరం మట్టుకే రు.300 కోట్ల రూపాయలు ఈ ఒక్క రాష్ట్రంలోనే క్రాప్ ఇన్స్యూరెన్స్ వచ్చింది.

(అంతరాయం)

(టి.డి.పి శాసన సభ్యుల నుంచి ఎవరికి వచ్చింది? పులివెందులలో వచ్చిందా? అన్న మాటలు)

గుంటూరు, కృష్ణా జిల్లాల్లో కూడా వచ్చింది. Yes. వచ్చిందీ. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో కూడా వచ్చిందీ.

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్:- రాష్ట్రం మొత్తం మీద రు.70 కోట్లు వచ్చింది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- మార్కెట్ ఇంటర్వెన్షన్ గురించి మాట్లాడారు. కనీస మద్దతు ధర ఉన్నవి కొన్ని పంటలు. ప్రధానంగా పండించే పంటలకు మద్దతు ధర ఉంటుంది. అది కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర. అవి బియ్యం కానీ, మొక్కజొన్న కానీ, పత్తి కానీ పప్పు ధాన్యాలు కానీ, గ్రౌండ్నట్ కానీ ఇటువంటి వాటికి కనీస మద్దతు ధరలు ఉంటాయి. కానీ స్పైసస్కు కనీస మద్దతు ధరలు ఉండవు. పసుపు కానీ, మిర్చి కానీ ఇటువంటి పంటలకు కనీస మద్దతు ధర లేనే లేదు. ఎప్పుడైనా మార్కెట్లో బాగా ఇబ్బంది పడితే తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ చేయాలి. మిర్చికు సంబంధించి ఆయన మార్కెట్ ఇంటర్వెన్షన్లో మేము ఎంత ఖర్చు పెట్టాము? మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎంత ఖర్చు పెట్టారు అని అడిగారు. నేను మనవి చేస్తున్నాను. ప్రతిపక్షనాయకుడు గారూ మీరు అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో ఖర్చు పెట్టిన దాని కంటే కూడా ఎక్కువ మేము అధికారంలోకి వచ్చిన తరువాత అంతకంటే ఎక్కువ మొదటి రెండు సంవత్సరాలలో మేము ఖర్చు పెట్టాము.

( తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచీ ఫిగర్స్ చెప్పండి అన్న మాటలు)

(అంతరాయం)

కావాలంటే ఫిగర్స్ తెప్పించే ఏర్పాటు చేస్తాను. We are ready for discussion also.

ఎటు తిరిగి దానికి ఏదైనా సమయం కేటాయిస్తే దానికి సంబంధించిన డిస్కషన్ కూడా పెడదాము.

(ఆ సందర్భంలో శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ముఖ్యమంత్రి గారికి ఏదో వివరించబోగా ముఖ్యమంత్రి గారు రఘు వీరా రెడ్డి గారిని సంబోధిస్తు నీవు దగ్గరకు రా అని పిలిచారు. అది గమనించిన తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు ఆ మంత్రి గారు రాష్ట్రంలోనే ఉండరు విదేశాలలో ఎక్కువగా పర్యటిస్తుంటారు ఆయనకు వ్యవసాయం గురించి ఏమి తెలుస్తుంది అనడం జరిగింది)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ప్రతిపక్ష నాయకుడి గారిని చెప్పమనండి. ఆయన మహిళా సాధికారత, డ్వాక్రా గురించి విపరీతంగా మాట్లాడేవారే ఆయన అధికారంలో ఉన్నప్పుడు. మార్క్‌ఫెడ్ ద్వారా, డ్వాక్రా మహి ళల ద్వారా పోయిన సంవత్సరం ఒక్క మొక్కజొన్న కొనుగోళ్లే వందల కోట్ల రూపాయిలలో జరిగాయా, లేదా?

(అంతరాయం)

మరీ ముఖ్యంగా అధ్యక్షా, తెలంగాణా జిల్లాల్లో మార్కెట్ కమిటీలకు సరుకులు తెచ్చే అలవాటు చాలా తక్కువ. గ్రామాలలో డ్వాక్రా మహిళలు నేరుగా రైతుల దగ్గరకు వెళ్లి కొనిపించి రైతుల ఇళ్ల దగ్గరకు వెళ్లి డ్వాక్రా మహిళల ద్వారా కనీస మద్దతు ధర మొక్కజొన్నకు ఇప్పించిన ఘనత మీ అన్ని జిల్లాల్లో జరిగిందా లేదా? మీ జిల్లాల్లో అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో, వరంగల్ జిల్లాలో జరిగిందా లేదా? అని అడుగుతున్నాను. కనీస మద్దతు ధర ఇప్పించే విషయంలో కానీ, అవసరమైన చోట మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఇప్పించే విషయంలో కానీ ఎప్పుడూ వెనకా డలేదు. మిర్చికి సంబంధించి ఇవ్వాళ ధరలు తగ్గిపోయినా కూడా 3200, 3300 రూపాయలకు పైనే ఉంది కానీ తక్కువ లేదు.

శ్రీ డి. నరేంద్ర కుమార్:- రు.8 వేల నుంచి రు.3 వేలకు వచ్చింది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:-దేనికీ ధరలు తక్కువ లేవు. రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటికంటే మేము చాలాసంతోషంగా ఉన్నామని చెప్పి మీ మీ అసెంబ్లీ నియోజక వర్గాలలో ఆఖరికి తెలుగు దేశం పార్టీ రైతు కూడా చెబుతాడు.

శ్రీ డి. నరేంద్ర కుమార్:- మీరు ఏదైనా ఒక ఏజెన్సీ చేత చెప్పించండి. ఎన్నికల ముందు మొన్న మీకు కూడా ఒక సర్వే రిపోర్టు వచ్చింది కదా? దాని వివరాలు చెప్పండి.

ఉ.11.10

పసుపు గురించి మాట్లాడారు. నిజమాబాదు జిల్లాలో మార్కెట్‌లో వున్న పసుపు రేటు కంటే సాంగ్లీ మార్కెట్‌లో పసుపు రేటు ఎక్కువగా వుంది. ఈ విషయం మా దృష్టికి వస్తూనే మేము ఊరుకోలేదు. నెలరోజుల క్రితం కొంతమంది నిజమాబాదు జిల్లా రైతులు మా దృష్టికి తీసుకువస్తే ఒక్క క్షణం కూడా మేము వూరుకోలేదు. వెంటనే అధికారులను సాంగ్లీ పంపించాను. అక్కడి మార్కెట్‌లోని పసుపు యొక్క క్వాలిటీని గమనించాను. అక్కడి పసుపు క్వాలిటీ వేరు. విషయం తెలిసి ఇక్కడి రైతులను అదే పనిగా మార్కెట్ సెన్సిటైజేష్ కొరకు అక్కడికి తీసుకువెళ్లి క్వాలిటీ పసుపు యిక్కడ కూడా వేసే కార్యక్రమం చేయవలసిందిగా చెప్పడం జరిగింది. వీరు పంపించే పసుపుకు సంబంధించి అక్కడ మార్కెట్‌తో టై అప్ చేయించి ఎంత ఎక్కువ వీలుంటే అంత ఎక్కువ యిప్పించే ప్రయత్నం చేశాము. సాంగ్లీ పసుపు క్వాలిటీకి ఎక్కువ రేటు వస్తోందని, తమ పసుపుకు తక్కువ రేటు వస్తుందని వారికి ఫీలింగ్ వుంది. సాంగ్లీ క్వాలిటీ పసుపు యిక్కడ కూడా పండించే ప్రయత్నం

చేస్తాము. తప్పకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. అటువంటి సీడ్ తీసుకురావాలి. ప్రభుత్వం నుండి ఆమేరకు, ప్రతి విషయంలో సహాయం చేస్తాము. అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను. కొత్తగా ఒక్క వొక్కరి పైన ట్యాక్సు వేయలేదు. సర్వీస్ ట్యాక్స్ గురించి చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. సర్వీస్ ట్యాక్స్‌ను మిల్లర్స్ పైన కేంద్రప్రభుత్వం వేసింది. దానికి సంబంధించి ఏదయితే అడిషనల్‌గా ఖర్చు చేస్తున్నారో అది They are passing on to their customers, అంతే తప్ప రైతులకు దాని వల్ల కొంచెం కూడా నష్టం జరగలేదు. సర్వీస్ ట్యాక్స్‌ను ఎవాయిడ్ చేయడానికి కొంతమంది రైతులు, జిన్నర్స్, అదిలాబాదు జిల్లాలో కొన్ని రోజులు ప్రత్తిని కొనకుండా యిబ్బంది పెట్టిన విషయం వాస్తవం . విషయం మాకు తెలిసిన వెనువెంటనే రైతుకు మినిమం సపోర్ట్ ప్రైస్ యివ్వాలని చెప్పి సిసిఐ ద్వారా కంట్రోల్ చేయించి, యిక్కడి మిల్లర్స్ కొనకపోతే సిసిఐ ద్వారా ప్రొక్యూర్ చేయించి ఎవరు దొరక్కపోతే మహరాష్ట్రకు పంపించే ఏర్పాటు చేశాము. మేము ఏ కొంచెం తక్కువ కార్యక్రమం చేయలేదు. నాలుగు రోజులు అటు యిటు అయి వుంటుంది. పసుపుకు సంబంధించి Turmeric is not a perishable commodity. పసుపును పూరవేసిన తరువాత సంవత్సరం కూడా నిల్వ వుంటుంది. ప్రతి మార్కెట్ కమిటీలో అవసరమైన మేరకు అక్కడో, యిక్కడో వుండే మార్కెట్ యార్డుల నుండి దీనికి సంబంధించి ట్యాక్స్‌కు గాను అడ్వాన్స్‌లు యిప్పించే ఏర్పాట్లు చేస్తున్నాను. ఏ వొక్క చోట కూడా రైతులకు సంబంధించిన మేళ్లు చేసే విషయంలో మేము గౌరవనీయులు చంద్రబాబు నాయుడు గారి దగ్గర పాఠాలు నేర్చుకోవలసిన పని లేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఇది రైతు పక్షపాత ప్రభుత్వం . మేము రైతుల మంచి చెడ్డలు గమనించిన వారము అధ్యక్షా. రైతులకు సంబంధించి .....

( 'మొసలి కన్నీరు కారుస్తున్నారు' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

మేము ప్రతిపక్షంలో వున్నప్పుడు రైతులకు ఉచితంగా కరెంట్ యిస్తామని అన్నాము. మేము అధికారంలోకి వచ్చిన తరువాత యిమీడియేట్‌గా ఉచితంగా రైతులకు కరెంట్ యిస్తే ' తీగల్లో కరెంట్ వుండదు . ఆ తీగలు బట్టలు ఆరవేసుకోవడానికి పనికివస్తాయి 'అని అన్నారు. ఆ తీగల్లో కరెంట్ వస్తుందో లేదో ఏ ఒక్క రోజైనా చంద్రబాబు నాయుడు పట్టుకొని చూశారా అని అడుగుతున్నాను.

(టిడిపి సభ్యుల నుండి యింటరప్షన్స్ )

పట్టుకొని చూస్తావా, ధైర్యం వుంటే? ఆ ధైర్యం చేయలేదు. అధ్యక్షా, యిప్పటికి కూడా , యింత చేసినా కూడా రైతాంగానికి ఉచితంగా కరెంట్ యిచ్చాము ఎంత కష్టమైనా సరే. అధ్యక్షా, తమకు తెలుసు, రెండు, మూడు మాసాల క్రితం డిసెంబర్ నెలలో మరీ ముఖ్యంగా తెలంగాణా జిల్లాలలో బాగా వర్షాలు పడితే, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, అదిలాబాద్ లాంటి జిల్లాలలో విపరీతంగా కొత్తగా బావులు తవ్వుకుంటే ఆ తవ్విన బావులకు మోటర్స్ పెట్టుకుంటే కరెంట్ అవసరం విపరీతంగా పెరిగింది. కరెంట్ విపరీతంగా అవసరం వస్తే మేము ఏమాత్రం వెనుకాడలేదు. అవసరమైన మేరకు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బు లేకపోతే, రు. 1200 కోట్లు అప్పు కోసం బ్యాంకుల దగ్గరకు అప్పటికప్పుడు వెళ్లాము. వారం రోజుల్లో రు. 1200 కోట్లు కొత్తగా రుణం శాంక్షన్ చేయించిన ఘనత మాది. ఆ రుణం మొత్తం అవసరమైన మేరకు , రైతాంగానికి చెప్పిన మాట మేరకు కరెంట్ యివ్వడం కోసం, అవవసరం అయితే యూనిట్ కరెంట్ రేటు రు. 6, రు. 7 పెట్టి అయినా సరే కరెంట్

కొని రైతులకు యిస్తున్నాము. ఇటువంటి పని వారు ఎప్పుడైనా చేశారా? దానికి బడ్జెట్ ప్రొవిజన్ లేదు. రు. 1200 కోట్లు ఒక్క డిసెంబర్ నెలలో అవసరం వస్తే ఏమాత్రం వెనుకాడకుండా రు. 1200 బడ్జెట్‌లో లేకపోయినా, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ యివ్వలేము అని గట్టిగా చెప్పినా బ్యాంకుల దగ్గరకు వెళ్లి అప్పు తెచ్చి వెనువెంటనే నాఫ్తా కొని గాని, యితర రాష్ట్రాలనుండి రు. 6, రు. 7కు యూనిట్ వంతున కొని డిసెంబర్‌లో యిచ్చాము. ఒక వారం, పది రోజులు కరెంట్ యిబ్బందులు వస్తే పెద్ద గొడవ చేశారే? నేను అడుగుతున్నాను, ఒక్క రైతుకు ఒక్క ఎకరా పొలం ఎండిందేమో చెప్పమనండి. మీరు చేయలేరు, ఎవరైనా చేస్తే చూసి సంతోషించలేరు.

( ' మీ గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పండి, రోజుకు 9 గంటలు కరెంట్‌యిచ్చారా?' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

దయచేసి నిస్సిగ్గుగా మాట్లాడవద్దు. మీరు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు పయ్యావుల కేశవ్ గారూ. మీరు అధికారంలో వున్నప్పుడు , 2003 సంవత్సరంలో జనవరి నెల నుండి రోజుకు 7 గంటలు కరెంట్ యిచ్చిన విషయం నూటికి నూరు పాళ్లు వాస్తవం – మీకు 2004 మే నెలలో అధికారం పోయింది – అదే యిప్పటికీ కంటిన్యూ అవుతూ వుంది.

( ఇంటరప్షన్స్ )

కావాలంటే ఎంక్వయిరీకి సిద్ధం . మీరు అధికారంలో వున్న 2003 సంవత్సరం జనవరి నెల 1వ తేదీ నుండి రోజుకు 7 గంటలు కరెంట్ ఈ రాష్ట్ర రైతాంగానికి యిచ్చిన విషయం నూటికి నూరు పాళ్లు నిజం . ఆరోజు మీరు ఏవిధంగా యిచ్చారో, అదే విధంగా మేము రోజుకు 7 గంటలు కరెంట్ యిస్తున్నాము. మీకు మాకు ఒకటే తేడా. మీరు ముక్కు పిండి వసూలు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు రు. 250, రు. 350, రు. 450 ఈ రకంగా యిష్టం వచ్చినట్లు పెంచి డబ్బు వసూలు చేసి కరెంట్ యిస్తే, అదే 7 గంటల కరెంట్‌ను రైతులకు మేము ఉచితంగా యిస్తున్నాము. మీకు మాకు తేడా ఒక్కటే గుర్తు పెట్టుకోండి.

( దళిత వాడలకు కరెంట్ లేదు అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

రైతులు బిల్లులు కట్టాలని మీరు కేసులు పెట్టారు, జైళ్లకు పంపించారు. రైతులు బిల్లులు కట్టలేదని అరదండాలు చూపించారు. దీన్ని గురించి మీరు మాట్లాడతారా? దయచేసి ఆపండి. రైతులను గురించి మాట్లాడడానికి మీకు ఏవిధమైన నైతిక హక్కు వుంది అని అడుగుతున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మీరు తల క్రింద పెట్టి కాళ్లు పైకి పెట్టి తపస్సు చేసినా రైతులు మిమ్ములను నమ్మరు.

( ధైర్యం వుంటే ప్రజల్లోకి రండి, చూసుకుందాం అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

ఉ. 11.20

తొమ్మిది జిల్లాలలోని సెంట్రల్ బ్యాంక్‌లకు సంబంధించి , వాటికి ఆర్థిక సహాయం చేయకుండా కోఆపరేటివ్ బ్యాంకులను పూర్తిగా లిక్విడేట్ చేయించే కార్యక్రమం వారు చేశారు. కోఆపరేటివ్ బ్యాంకులను ఎక్కడైనా

లిక్విడేట్ చేస్తారా? వ్యవసాయానికి సంబంధించిన బ్యాంకులలో మీ పార్టీ వారికి సంబంధించి నాన్ ఎగ్రికల్చరల్ లోన్స్ యిబ్బడి ముబ్బడిగా యిప్పించి బ్యాంకులను దివాలా తీయించిన పరిస్థితి మీది కాదా?

( అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు )

మేము అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సంవత్సరం బడ్జెట్‌లో లేకున్నా రు. 217 కోట్లు రైతాంగం తరఫున ఆప్‌కాబ్‌కు కట్టిన ఘనత మా ప్రభుత్వానిది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా తీసుకునే రుణాలను 5 శాతం వడ్డీకి యిచ్చిన విషయం వాస్తవం కాదా? పంటరుణాలను ఐదు శాతం వడ్డీకి యిస్తున్నాము.

( ఇంటరప్షన్స్ )

యిన్ని చేసినా మేమేదో పూర్తిగా చేశామని అనడం లేదు. అలనాడు శ్రీరాముని పాలనలో రామరాజ్యంలో నెలకు మూడు వర్షాలు పడేవట. పంటల కాలంలో ప్రతి నెల సక్రమంగా మూడు వర్షాలు పడేవట. ఈనాడు పెరుగుతున్న కాలుష్యం వల్ల వస్తున్న యిబ్బందులు, ఎల్‌నినో, గ్లోబల్ వార్మింగ్ మొదలైన వాటివల్ల ఒక్కొక్కసారి 30 రోజులు, 40 రోజులు కూడా వర్షాలు పడడం లేదు. మెట్ట పంటలు వేసుకునే రైతాంగం తీవ్ర సంక్షోభానికి గురియగుచున్నారు. మెట్ట రైతు చేతికి ఫలసాయం వచ్చే వరకు నమ్మకం లేని పరిస్థితులు వున్నాయి. మాకున్న ఓర్పు, చిత్తశుద్ధిలో 50 శాతం వారికి వున్నా, మేము రైతులకు చేయాలనుకున్న మేళ్లలో కనీసం పది శాతం చేద్దామని వారు అనుకున్నా ఈ రాష్ట్రం చాలా బాగుండేది. చంద్రబాబూ దయచేసి గుర్తు తెచ్చుకో. ఐ థింక్ 1996లో అనుకుంటాను, నేను అప్పుడు యంపిగా వున్నాను, జూబ్లీ హాలులో బడ్జెట్ సెషన్‌కు ముందు సమావేశం జరిగింది. బడ్జెట్ సెషన్‌కు ముందు యంపిలతో మీటింగ్ పెట్టే ఆనవాయితీ వుండేది. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా మీటింగ్ కండక్ట్ చేశారు. నాకు గుర్తున్నంతవరకు 1996 లోనే. మేమంతా పార్లమెంట్ మెంబర్స్‌గా మీటింగ్‌కు పోయినాము. చంద్రబాబు సియంగా మీటింగ్‌కు వచ్చారు. నాకు మాట్లాడడానికి అవకాశం వచ్చినప్పుడు ' చంద్రబాబు గారూ, 2000 సంవత్సరం తరువాత కృష్ణా జలాలకు సంబంధించి పునఃపంపిణీ జరగబోతున్నది. సర్‌ప్లస్ వాటర్ ఏమయినా వుంటే ప్రాజెక్టులు కట్టండి. న్యూ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ కృష్ణా వాటర్ 2000 సంవత్సరం తరువాత జరగబోతోంది. ఇప్పుడు మంచి అవకాశం వచ్చింది. 2000 సంవత్సరం వరకు ముఖ్యమంత్రిగా వుండే అవకాశం మీకు వచ్చింది. 1996లో చెప్పాను అధ్యక్షా. ఇంతవరకు కృష్ణా నదిపై చేపట్టిన ప్రాజెక్టులు నత్తనడక నడుస్తున్నాయి. ఎప్పుడో యన్ . టి. రామారావు ముఖ్యమంత్రిగా వుండగా 1983లో మొదలుపెట్టిన తెలుగుగంగ 1996 వచ్చినా కనీసం 25 శాతం కూడా పూర్తి కాలేదు. తెలుగుగంగ కాకుండా మిగిలిన ప్రాజెక్టులు హంద్రీ-నీవా, గాలేరు- నగరి, మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్, శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, ప్రకాశం జిల్లాకు మేలు చేసే వెలిగొండతో సహా కృష్ణా నదిపై వున్న ప్రతి ప్రాజెక్ట్‌ను టేకప్ చేయండి. యుద్ధ ప్రాతిపదిక మీద ప్రాజెక్టులు కట్టండి' అని చెప్పాను. ఆరోజు యథాలాపంగా అన్నాను. ' వెంటనే యిటువంటి పనులు మీరు చేయగలుగుతే మంచిది. కృష్ణా నదిపై పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులు, దక్షిణ తెలంగాణా, నెల్లూరు, రాయలసీమలోని జిల్లాలు కలుపుకొని మొత్తం 8 జిల్లాలకు మేలు చేసే ప్రాజెక్టులు యివి. ఇవి చేస్తే మీ పేరు చరిత్రలో శాశ్వతంగా మిగిలిపోతుంది. చేయలేకపోతే మీరు చరిత్రహీనులు అవుతారు' అని నేను అంటే ఆనాడు వారిపార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యురాలు ఒకరు నా మీద విపరీతంగా విరుచుకుపడింది. దయచేసి గుర్తు తెచ్చుకోండి.

( ' ఆమె మీ పార్టీలోనే మంత్రిగా వుంది కదా ' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

మాకు కమిట్‌మెంట్ వుంది కాబట్టే మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఏమాత్రం వెనుకాడకుండా పూర్తిగా చిత్తశుద్ధితో జలయజ్ఞం ప్రారంభించాము. ఆరోజు 26 పెండింగ్ ప్రాజెక్టులకు రు. 46 వేల కోట్లు కావలసి వుండేది. ఐదారు సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు యిక్కడ, మేము అక్కడ ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రాజెక్టులను నిర్మించవలసిందిగా మేము గట్టిగా హౌస్‌లో అడుగుతే ఆయన జవాబు చెబుతూ రు. 46 వేల కోట్ల దాకా అవుతుందని, అంత డబ్బు ఎక్కడి నుండి వస్తుందని, బహుశా 1999, 2000 సంవత్సరం ప్రాంతంలో చెప్పారు. అధ్యక్షా, మేము భయపడలేదు. ఒక మంచి కార్యక్రమం యిది. There is a goodwill. God will always be bountiful towards us, అనుకున్నాను. బెగ్, బారో ఆర్ స్టీల్, కానీ ప్రజలకు, రైతాంగానికి సంబంధించిన మేళ్లు తప్పకుండా చేయాలని గట్టిగా నిర్ణయించుకున్నాను. అందుకే అన్ని పెండింగ్ ప్రాజెక్టులను మొదలుపెట్టాము.

( స్టీలింగ్ బాగా జరుగుతోంది అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

ఈనాడు రాష్ట్రంలో కోటి ఎకరాలకు రు. 1 లక్ష కోట్లు ఖర్చు చేసి నీరు యివ్వడానికి సంకల్పించాము. ఇప్పటికి మొదలు పెట్టిన ప్రాజెక్టులు, ఈ సంవత్సరం మొదలుపెట్టబోయే ప్రాజెక్టులు, యివన్నీ మొదలుపెడితే రు. 1 లక్ష కోట్లతో అదనంగా కోటి ఎకరాల భూమికి నీరు యివ్వగలుగుతే ఈ రాష్ట్ర రైతాంగానికి శాశ్వతంగా ప్రయోజనం చేకూరుతుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అధ్యక్షా, మరొకసారి మనవి చేస్తున్నాను. రైతాంగాన్ని గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు )

వారు మాట్లాడితే రాష్ట్రం మొత్తం నవ్వుతుంది అధ్యక్షా.

( రాష్ట్రం సంగతేమో గాని రాజశేఖర రెడ్డి మాత్రం నవ్వుతున్నాడు అంబూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

నాది వెకిలి నవ్వో ఏమో తెలియదు గాని నేను మామూలుగా నవ్వుతున్నాను. వారు రైతులను గురించి మాట్లాడితే నవ్వేను తప్ప మరొకటి కాదు అధ్యక్షా.

శ్రీ ఎం . ఎ. గఫూర్: అటు వారికి, యిటు వీరికి తప్ప మాకు అవకాశం రాదా అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం యిస్తాను, కూర్చోండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: గఫూర్ గారూ, ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు ఆ విషయం చెబితే బాగుండేది.

మిస్టర్ స్పీకర్: ఈ సబ్జెక్ట్ అయిపోయిన తరువాత I will tell you what it is. I will let you know.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గంటా 30 నిముషాలు మాట్లాడారు. మీరు నాకు రీజనబుల్ టైమ్ యిస్తారని ఆశ్తున్నాను అధ్యక్షా. ఇంటర్వెన్షన్స్ లేకుండా నాకు అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాను.

( ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, నిన్న , ఈరోజు ముఖ్యమంత్రిగారు యింతకుమునుపు మా మిత్రులు చెప్పినట్లుగా ఎంత అసహనం చూపాలో అంత అసహనం చూపుతున్నారు. ఆయన మనసులో నా మీద ఎంత కోపం ఆగ్రహం వుందో ఆయనకు తెలియకుండానే ఎక్స్‌ప్రెస్ చేసే పరిస్థితికి వచ్చారు. కరెంట్ వైరు కూడా నేనే పట్టుకోవాలి. నేను కరెంట్ వైర్ పట్టుకుంటే , నాకు ఏదయినా జరుగుతే ముఖ్యమంత్రి ఆనందపడతారు నాకు ఏదయినా అవుతుందని. రిమోట్ కంట్రోల్‌తో స్విచ్ ఆన్ చేసి యిలా జరగాలని ఆలోచిస్తున్నారు. రాజశేఖరరెడ్డీ, భయపడకండి. మీరు ఎన్నో ప్రయత్నాలు చేశారు. మీ ప్రయత్నాల వల్ల ఏమీ కాదు.

DR. Y.S. RAJASEKHARA REDDY : It is in a lighter vein. ఆయన పోవాలనే వుద్దేశం నాకు లేదు. చాలా lighter veinలో అన్నాను. తమరు వుండాలి నిండు నూరేళ్లు. ప్రతిపక్షంలో అలాగే వుండాలి.

ఉ.11.30

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, సభలో హుందాగా ఉండాలి. ఇప్పుడే మళ్లీ కూడా చెప్పారు. న్యూస్‌పేపర్లలో వచ్చింది, ఏ విధంగా నా సెక్యూరిటీని తగ్గించారో. రికార్డులున్నాయి. నాకు బాధ లేదు. ఆయన చెప్పినట్లు ప్రతిపక్షంలో ఉంటామో అధికారంలో ఉంటామో. అపోజిషన్లో ఉంటే ఏం మాట్లాడాలో ఇప్పటి నుంచే వారు ప్రిపేర్ అవుతున్నట్టున్నారు. నిన్న పంజాబ్, ఉత్తరాఖండ్‌ల ఫలితాలు చూశాక కూడా ఇంకా కళ్లు తెరవలేకపోతున్నారంటే తప్పకుండా అదే గతి పడుతుంది. భయపడనక్కర లేదు. రోజులు దగ్గర పడ్డాయి. వాచ్ చేసుకోండి.

ముఖ్యమంత్రి గారు ఎప్పుడు మాట్లాడినా వెకిలి చేష్టలతో మాట్లాడతారు. 8 సంవత్సరాల 8 నెలల 13 రోజులు అంటూ రిపీట్ చేస్తూ ప్రతి రోజూ మాట్లాడతారు. ఒక విధంగా నాకు గర్వంగా ఉంటుంది అధ్యక్షా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డాక ఇంత ఎక్కువ సమయం ముఖ్యమంత్రిగా ఉండే అవకాశం ప్రజలు నాకిచ్చినందుకు గర్వ పడుతున్నాను. అందుకనే మీకు నా మీద కోపంతోను, తాపంతోను చెబుతారు. ముఖ్యమంత్రి గారూ, హుందాతనం పెంచుకోండి. మొన్న బుద్ధి లేదా అని మాట్లాడేరు. నేను అదే మాట మాట్లాడితే ముఖ్యమంత్రిగా మీరేం అవుతారో గుర్తుంచుకోండి. మీకు నోరుంది కదా అని బెదిరిద్దామని, భయపెడదామని అనుకుంటారు. ప్రజాస్వామ్యంలో మీ బెదిరింపులకు, మీ చూపులకు భయపడే పరిస్థితి లేదు రాజశేఖర రెడ్డి గారూ. కొన్ని వేల మందిని చూశాము. మీ వల్ల ఏమీ కాదు. చులకనగా మాట్లాడతారు. అది మీ అలవాటు. మీ సంస్కృతి. మా వాళ్లు మీ కంటే చులకనగా మాట్లాడగలరు కాని సాంప్రదాయాలను గౌరవించి మాట్లాడటం లేదు గాని ఇంకొకటి కాదు. వారు ముఖ్యమంత్రి సీట్లో కూర్చున్నారు. కాబట్టి కనీస సభా మర్యాదలను కాపాడండి. ఒక పద్ధతి

ఉంది. గౌరవం ఇచ్చి, పుచ్చుకోండి. అప్పుడే హుందాగా ఉంటుంది. దీనికంటే నేను పోను. మీరే చెప్పారు, ఒక ప్రధానమంత్రి, ఒక ముఖ్యమంత్రి వేదిక మీద ఉంటే, చెప్పులు వేస్తే, దానిని గురించి ఇటీవల ప్రశ్నించినపుడు నేను వాళ్ల పైన వేయలేదు, మైసూరారెడ్డి గారి మీద వేశాను అని మీరే చెప్పారంటే అది ఎంత నీచాతినీచం! అది మీ మానసిక స్థితి. అది మీ పాలసీ. ఇంతకంటే చెప్పవలసిన పని లేదు. ఈ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. దీని కంటే నేను ఎక్కువ పోను. ఇదే హౌసులో నేను రైతుల సమస్య గురించి మాట్లాడుతూ వుంటే, ముఖ్యమంత్రి గారు నవ్వుతారు. నేను ఆ సమస్యల పైన నవ్వలేదు, మీరు మాట్లాడుతూ వుంటే నవ్వు వచ్చింది అన్నారు. మొన్న కరన్‌థాపర్ గారు వీరిని ఇంటర్వ్యూ చేస్తూ చాలా సీరియస్ ఇష్యూస్ మాట్లాడుతూ వుంటే వీరు నవ్వుతూ వుంటే, ఈ సమస్యలు మీకు నవ్వు తెప్పించేవిగా ఉన్నాయా, is it a laughing issue అని ఒక లీడింగ్ జర్నలిస్టు అడిగేరంటే, దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు మీరు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో, మీ మానసిక పరిస్థితి ఏ విధంగా ఉందో.

మిస్టర్ స్పీకర్ : సబ్జెక్టు పైన మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : చాలా సంతోషం అధ్యక్షా. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ వుంటే, మీరు మా వైపు చూడలేదు. గంటన్నర సేపు మేము చూశాము. మీకు బుద్ధి లేదు అని ఆయన అన్నపుడు మీరు ఇంటర్వీన్ కావాలి. రోశయ్య గారు మా డెప్యూటీ లీడర్‌ను చేతులు తీస్తాము అని అంటే మీకేం కనబడ లేదు. ముఖ్యమంత్రి గారు నోరు మూసుకోమని అంటే వినలేదు మీరు. మీరు ఇప్పుడు మా వైపు చూస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నపుడు వారి వైపు చూశాను. మీరు మాట్లాడుతున్నపుడు మీ వైపు చూస్తున్నాను. ఎటువైపు చూడాలో చెబితే అలా చూస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఇటే చూడండి అధ్యక్షా. అటువైపు చూస్తే ప్రమాదం. తర్వాత మీరే భయపడతారు.

అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి గారు చెప్పినవే ప్రస్తావిస్తాను. అన్నీ మాట్లాడేరు ముఖ్యమంత్రి గారు, కాని కనీస మద్దతు ధర, ఎంఎస్‌పి గురించి మాత్రం మాట్లాడే పరిస్థితి లేదు. అధ్యక్షా, వారు ప్రతిపక్షంలో ఉన్నపుడు చెప్పిన మాటలు - 4 శాతం మార్కెట్ సెస్ ఉంటే, 2 శాతం వేస్తామన్నారు. 3 సంవత్సరాల నుంచి 2004-05లో రూ.5,200 కోట్లు కనీస మద్ధతు ధర లేకుండా నష్టపోయారు. 2005-06లో రూ.3 వేల కోట్లు, 2006-07లో రూ.3,300 కోట్లు నష్టపోయారు. మీరు వచ్చిన 3 సంవత్సరాలలో మొత్తం రూ.11,500 కోట్లు కనీస మద్దతు ధర లేకుండా నష్టపోయే పరిస్థితి వచ్చింది. కేంద్రంలో వేరే ప్రభుత్వం ఏదో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. కాటన్ మీద 12.5 శాతం సర్వీసు టాక్సు వేశారు. మార్కెట్ సెస్ తగ్గించారు, వ్యాట్ వేశారు. పురుగుల మందులు, విత్తనాల మీద తగ్గించామని మాట్లాడుతున్నారు. పురుగుల మందుల పైన 4 శాతం వ్యాట్ వేశారు. పసుపు పైన 4 శాతం వ్యాట్ వేశారు. ఈ రోజు గొప్పలు చెప్పుకుంటున్నారు. కేంద్రంలో ఉండే ప్రభుత్వం, సోనియా గాంధీ గారు ఏదో ఉద్ధరించామని గొప్పలు చెప్పుకుంటున్నారు. కేంద్రంలో ఉండే మీ వ్యవసాయ మంత్రి చరిత్రలో మొట్టమొదటి సారి గోధుమ ఉత్పత్తి తగ్గిపోయి దిగుమతి చేసుకునే పరిస్థితి వచ్చిందనడం చాలా బాధాకరం. ఈ రోజు బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారక్కడ. ధరలు పెరగడానికి కారణం,

ఉత్పత్తి తగ్గిపోవడం అనే మాట మీ ఫైనాన్స్ మినిస్టరు ఒప్పుకున్నారు. మీరు వచ్చేక వ్యవసాయోత్పత్తి పడిపోయింది. ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనికి కారణం మీ చేతకాని కేంద్ర ప్రభుత్వం, మీ రాష్ట్ర ప్రభుత్వం.

ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలి. ఈ రోజు న్యూస్‌పేపర్లో వచ్చింది. ప్రత్తి రైతు ఆత్మహత్య మీకు కనబడదా? సత్యనారాయణ, రాఘవపురం, నందిగామలో గిట్టుబాటు ధర లేక ఈ రోజు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. అనంతపురం విషయం ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడితే మాకే ఆశ్చర్యంగా ఉంది. అధికారంలో ఉన్నారా, ప్రతిపక్షంలో ఉన్నారా? అనంతపురంలో సోనియాగాంధీ గారు వస్తే, రూ.22,500 ఇచ్చామన్నారు. ఎంతమంది కిచ్చేరు? ఇటీవల మళ్లీ ఎక్స్‌గ్రేషియా ఇచ్చామన్నారు. అందరికీ ఇచ్చారా? ఇవ్వలేదు. అది చెప్పాల్సిన అవసరం ఉంది.

వ్యవసాయ మంత్రి గారు చెప్పారు, రైతుల మానసిక బలహీనతల వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయని. ఇదే మూల కారణమని మీరు మాట్లాడుతున్నారు. ఇంకో పక్క రైతు భేషజాలకు పోతున్నారు, కార్పొరేట్ హాస్పిటల్సుకు పోతున్నారు, పెద్ద ఎత్తున పెళ్లిళ్లు జరుపుతున్నారని, విపరీతమైన ఖర్చు చేస్తున్నారని చెబుతున్నారు. దీని వల్ల అప్పుల పాలవుతున్నారన్నారు. వ్యవసాయం జూదం అని మాట్లాడేరు. ఇదే వ్యవసాయ శాఖా మంత్రి గారు వ్యవసాయాన్ని ఒక జూదం అని మాట్లాడే పరిస్థితి వచ్చింది. వరి వేస్తే తల్లి రక్తం తాగినట్లే అని మీరు మాట్లాడేరు. ఇది వాస్తవం. 2 రోజులు మద్యం, బిర్యాని, సినిమాలు మానేస్తే, ఆ డబ్బుతో కెపాసిట ర్లు కొనుక్కోవచ్చని ఇంకో మినిస్టరు దివాకర రెడ్డి గారన్నారు. బెదిరిస్తున్నారా అని ఇంకో మంత్రి గారు ఆత్మహత్యలు చేసుకునే వారిని అన్నారు. అంటే రైతు పైన మీకు ఎంత ప్రేమ ఉందో అనే దానికి ఇదే ఉదాహరణ. ఇటీవల ముఖ్యమంత్రి గారు మాట్లాడేరు. వ్యవసాయం గురించి మాట్లాడుతూ రైతులు వేరేగా మారాలి, వ్యవసాయాన్ని తగ్గించాలి అని ఇదే ముఖ్యమంత్రి గారన్నారు.
ఉ.11.40

వ్యవసాయం గురించి మాట్లాడేటప్పుడు ఒకప్పుడు నేను ఏమన్నానంటే, రాబోయే రోజుల్లో వ్యవసాయం నుండి వేరే సర్వీసెస్‌కి, ఇండస్ట్రీస్‌కి చాలా మంది వస్తారు, చాలా బాగా చదువుకుంటున్నారు, మనం కూడా వ్యవసాయ రంగం నుండి ఇతర రంగాల్లో సెటిల్ అయ్యామంటే నన్ను అప్పుడు ఎగతాళి చేశారు. నిన్నా, మొన్నా డిస్కవరి చేసినట్లు, వ్యవసాయ రంగం నుండి బయటకు రావాలని వారు మాట్లాడే పరిస్థితి వచ్చింది. అది వాస్తవం కాదాఅని అడుగుతున్నాను. ప్రధానమంత్రిగారు వస్తే , విదర్భ ప్యాకేజ్‌లో ఇదే ముఖ్యమంత్రిగారు 4,000 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వారే స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ విషయం గుర్తు చేసుకోవాలని అంటున్నాను. వారు రిప్రజెంటేషన్ ఇచ్చారు. 4,000 మంది ఆత్మహత్యలు ఈ మూడు సంవత్సరాల పాలనలో చేసుకోవడం జరిగింది. అయితే, ఎంత మందికి ఎక్స్-గ్రేషియా ఇచ్చారు. వీరు రు.1 లక్ష, కేంద్ర ప్రభుత్వం రు.50,000 ఇస్తామన్నారు. ఆ రు.1.50 లక్షలు ఎంత మంది రైతులకు ఇచ్చారో, సదరు జిల్లాలవారీ లిస్ట్‌ను ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రిగారిని తమ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. ఇదే ముఖ్యమంత్రిగారు మిర్చి విషయంలో ఎమ్.ఎస్.పి., ధర లేదు, గిట్టుబాటు ధర లేదు కాబట్టి రుణాలు ఇవ్వవద్దని ఎస్.ఎల్.బి.సి మీటింగ్‌లో చెప్పిన మాట వాస్తవం అవునా, కాదాఅని అడుగుతున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారిని తమ ద్వారా నిలదీస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం చేయించలేదుకానీ ఆంధ్రలో ఉండే రైతులను ఆఫ్రికాకి తీసుకువెళ్లి వ్యవసాయం చేయిస్తామన్నారు. ఎంత మందిని తీసుకువెళ్లి సెటిల్ చేయించారు. రాష్ట్రంలో ఉండే ఆత్మహత్యలను నిర్మూలించలేదుకానీ రైతులను ఆఫ్రికాకు తీసుకువెళ్లి ఉద్ధరించే పరిస్థితి అంటే ఆలోచన చేయవలసిన విషయం. వ్యవసాయ శాఖా మంత్రిగారు ఆంధ్ర రాష్ట్రానికి వ్యవసాయ శాఖామంత్రా లేక ఆఫ్రికాకా? వారే ఆ విషయం నిర్ణయించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆఫ్రికాలో అందరిని వ్యవసాయం చేయించారా? ఎందుకు ఈ పరిస్థితికి తీసుకువచ్చారు. ఒక రోజు రైతులు కరెంటు లేకుండా ఉంటే, ఆయన ఆఫ్రికాలో ఉంటారు, విదేశాలకు బ్రహ్మాండంగా తిరుగుతున్నారు. ఎంత మంది రైతులను ఆస్ట్రేలియా, ఆఫ్రికాలకు తీసుకువెళుతున్నారో చెప్పవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. కొలొంబో పొలంబాట పోయింది, ఆస్ట్రేలియా పొలంబాట పోయింది. ఆఫ్రికా పొలంబాటఅని పెట్టారు. అదే కంటిన్యూ చేయమనండి. చాలా బాగా వ్యవసాయం ఉంటుంది.

తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియచేసేదేమంటే, వారు చెప్పిన ఫిగర్స్, నా దగ్గర ఉన్నాయి. 12 లక్షల ఎకరాలకు అదనంగా ఆయకట్టు తీసుకువచ్చామని చెప్పారు. ఈ సంవత్సరం 11 లక్షల ఎకరాలు తగ్గిందని చెప్పారు. 11 లక్షల ఎకరాలు తగ్గిపోయిందంటే 23 లక్షల ఎకరాలు తగ్గింది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పారు. రు.20,000 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ప్రజలకు అప్పులు మిగిలాయి. వారికి మాత్రము కమీషన్స్ ముట్టాయి. వారు బెగ్, బారో, స్టీల్ అంటున్నారు. బెగ్, బారో ఏమైనా స్టీల్ బాగా ఎఫెక్టివ్‌గా చేస్తున్నారు. దొంగతనం బ్రహ్మాండంగా చేస్తున్నారు. లూఠీ జరుగుతోంది. దానికి ఉదాహరణ ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఆనందంగా ఉన్నారు. వారు నవ్వుతున్నారంటే దానిని బట్టే అర్ధమవుతోంది ఆయన మానసిక పరిస్థితి. దాని గురించి ఎక్కువగా మాట్లాడను.

రు.20,000 కోట్లు ఖర్చు పెట్టి ఈ సంవత్సరం 147 మెట్రిక్ టన్నుల ఆహారోత్పత్తి జరిగిందన్నారు. ఆలోచించాల్సిన విషయం, పేద ప్రజలకు పంజాబ్ బియ్యం గతి అయింది. వారిని వీరు పట్టించుకోలేని పరిస్థితి అయింది. ఆహారోత్పత్తి గణనీయంగా పడిపోయింది. ఇరిగేషన్‌లో డెవలప్‌మెంట్ జరిగి ఉంటే నీరు వచ్చి ఉంటే, ఎందుకు ఆహారోత్పత్తి పడిపోయేది? దానికి సంబంధించి వారు చెప్పవలసిన అవసరం ఉంది. 2000-01లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 161 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారోత్పత్తి జరిగితే దానిని అధిగమించే పరిస్థితిలో లేరంటే అది వారి చేతగానితనం. మాకు నీతులు చెబుతున్నారు ముఖ్యమంత్రిగారు. వారు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు ఇక్కడ కూర్చున్నప్పుడు వారు ఎన్ని సార్లు పోడియం వద్దకు వచ్చారు. ఎందుకు వచ్చారు, తమరు వెనుక కూర్చుని ఉన్నారు. ఎన్ని సార్లు తమరు చూశారు. ఎన్ని సార్లు వారు వచ్చారు. వారు ఆ విషయం చెప్పవలసిన అవసరం ఉంది. ఆనాడు ఛైర్‌ని ఎన్ని విధాలుగా కించపరచే విధంగా మాట్లాడారో, అమ్మో, అమ్మోఅని ఎగతాళిగా మాట్లాడారు. సర్‌క్యాస్టిక్‌గా మాట్లాడారు. ఇప్పటికీ అవన్నీ గుర్తున్నాయి. ఆ విషయాలు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. 'నీ 'అని సంభోదించడం వారికి అలవాటు. చాలా తమాషాగా, చిల్లరగా మాట్లాడతారు. వ్యక్తులంటే గౌరవం లేదు. ఎవరు, ఏ పొజీషన్‌లో ఉన్నా గౌరవం లేదు. వ్యవస్థ అంటే గౌరవం లేదు. ఏమీ లేని పరిస్థితి ఉంది. అన్నింటికన్నా ముఖ్యంగా ఈనాడు ఫార్మర్స్ ప్యాకేజ్ చూస్తే ఎంత దారుణమో. రు.20,000 కోట్ల రుణాలు పెంచామని అంటున్నారు. వారు పెంచిన రుణాలకుగాను ఏ విధంగా సమస్య వచ్చిందంటే కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో వడ్డీ మాఫీ చెయడం కోసం ముందుకు పోతే, పోయిన సంవత్సరం రీ-షెడ్యూల్ చేసి అసలు ప్లస్ వడ్డీ వేసి రు.1,650 కోట్లు రైతులకు రావలసిన వడ్డీ రాయితీ రాకుండా పోయింది. కనీసం దాని మీద తీర్మానం పాస్ చేయడమో,

ఢిల్లీకి వెళ్లి పోరాడి దానిని క్లియర్ చేయించే పరిస్థితి లేదు. ఈ రోజు రాష్ట్రానికి అన్ని విధాలా అన్యాయం జరుగుతోంది.

నిన్న కూడా రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపించారు. వారు నోరు ఎత్తలేకపోయారు. దానికి కారణం వారి ఉద్యోగ అభద్రతాభావం తప్ప మరొకటి కాదు. 24 గంటలూ సోనియా గాంధి, రాజీవ్ గాంధి, ఇందిరా గాంధి భజనతప్ప ఇంకొకటి లేదు. ఈనాడు మనం పార్లమెంట్ డెమాక్రసీకి తప్పకుండా కట్టుబడి ఉండవలసిన అవసరం ఉంది. మేమూ చెబుతున్నాము. పార్లమెంట్ డెమాక్రసీలో ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలి. మేము వారినే అడుగుతాము. గట్టిగా పోరాడతాము. మావి సొంత సమస్యలు కావు. ఈ రోజు ఉదయం రైతు సమస్య వచ్చింది. ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది. పత్తి రైతు, పసుపు రైతు, మిరప రైతు నష్టపోతున్నారు. మిరప క్వింటాల్ రు.6,000 ఉంటే, 20 రోజుల్లో రు.3,000లు అయింది. వారు పట్టించుకున్నారాఅని అడుగుతున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రిగారు చెప్పిన సమాధానం చూస్తే, సాంగ్లీకి మేము కూడా పంపించాము. అప్పుడు క్వాలిటి బాగా ఉంది. రాబోయే సంవత్సరం క్వాలిటి పెంచుతామన్నారు. ఇదే రైతుకు ఇదే పంట పోయిన సంవత్సరం క్వింటాల్ రు.3,500లకు వచ్చింది. వారి నియోజకవర్గంలో పసుపు రైతులు ఎక్కువగా ఉన్నారు. పసుపు రైతుల వాస్తవ పరిస్థితి తెలుసు. వారైనా కేంద్ర ప్రభుత్వానికి చెప్పి న్యాయం చేయకపోతే ఇంకెవరు న్యాయం చేస్తారో ఒక్కసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. మొన్న ఇదే సభలో వారే చెప్పారు. వారి సతీమణి ఇంటి నుండి టి.వి. లైవ్ ప్రొసీడింగ్స్ చూశారని చెప్పారు. అపోజిషన్ పార్టీ వారు గట్టిగా మాట్లాడుతూ ఉంటే ఎందుకు ఊరికే ఉన్నారని చెప్పారని అన్నారు. రాజశేఖరరెడ్డిగారి గురించి నాకు అర్థం కాలేదు. వారి సతీమణి చెప్పారు. కాబట్టి వారు కోపంగా వచ్చి ఏమి చేస్తారో నాకు అర్థం కాలేదు. వారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. హుందాగా వారిని ఉండమనండి. లేని పోని ఆవేశాలు వద్దు. అది మంచిది కాదు.

ఇంకొక విషయం చూస్తే, ఎస్.ఈ.జడ్. దీనికి సంబంధించి చెప్పాలి. రైతు ప్రభుత్వం, రైతు ప్రభుత్వమని చెబుతూ ఉంటారు. స్పెషల్ ఎకనామిక్ జోన్స్‌అని 55 పెట్టారు. కేంద్రప్రభుత్వంతో మాట్లాడుతున్నారు. మేము ఎక్కడా వ్యవసాయ భూములు ఇవ్వడం లేదు. ఇరిగేషన్ భూములు ఇవ్వడం లేదు. ఎక్కడయినా వేరే భూములు ఇస్తున్నారంటే, 1.50 లక్షల ఎకరాలు ఎస్.ఈ.జడ్‌లో పెట్టాలనుకుంటున్నారు. దేశం అంతా కోడై కూస్తోంది, అవినీతికి ఆలవాలంగా తయారయింది. ఈనాడు డబ్బు కోసం వారు అవినీతికి పాల్పడి ఎస్.ఈ.జడ్ పెట్టి రాష్ట్ర రైతాంగానికి చెటగోపురం పెట్టే పరిస్థితి వస్తోంది. అది మంచిది కాదు. పోయిన సంవత్సరం క్రాప్ ఇన్సూరెన్స్ అన్నారు. 70 శాతమని అన్నారు. మేమూ ఇవ్వాలని అనుకున్నాము. ఎక్కడిచ్చారు? ఆ ఫిగర్స్‌ని పెట్టమనండి నేను ఛాలెంజ్ చేస్తాను. ఈ ముఖ్యమంత్రిగారు పులివెందులలో, ఇంకో మంత్రిగారు తాడిపత్రిలో, ఇంకో మంత్రిగారు మడకసిరలో ఈ మూడు నియోజకవర్గాల్లో 70 శాతం ఇచ్చారు. రాష్ట్రం మొత్తం పులివెందుల, తాడిపత్రి, మడకసిరతప్ప ఆ రెండు నియోజకవర్గాల్లో ఎక్కడా కరువు లేదా? పంటలు దెబ్బతినలేదా? అవన్నీ పేపర్లో వస్తే, వాటికి సమాధానం చెప్పకుండా మళ్లీ సమర్థించుకునే పరిస్థితి చాలా బాధాకరమైనది.

ఉ.11.50

మీ ఉపన్యాసం చూస్తుంటే, ఎమ్.ఎస్.పి. లేదు కాబట్టి మేము ధరలు ఇవ్వలేమని అంటున్నారు. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైంది. మా ప్రభుత్వ హయాంలో ధరలను అదుపులో

పెట్టాము. ఈ మూడు సంవత్సరాల్లో మార్కెట్ ఇంటర్వెన్షన్‌ఫండ్ గురించి మీరు సమీక్ష చేయలేదు. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌లో ఈ సంవత్సరం ఒక్క పైసా కూడా పెట్టకుండా ఉంటేనే మీ చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తోంది.

డ్వాక్రా విషయం చెపుతూ, మెయిజ్ కొనిపిస్తున్నట్లు చెప్పారు. మీరు కొనిపించేది ఏమీ లేదు, కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. దానిని మీరు కొంత వరకు ఇది చేస్తున్నారే తప్ప మరొకటి కాదు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇవన్నీ చేయడం జరిగింది. నేడు రైతాంగం పూర్తిగా నష్టపోయింది. ఆహార ఉత్పత్తులు పడిపోయాయి. దేశంలో బియ్యం, గోధుమలు లేని పరిస్థితి ఉంది. ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. మన రాష్ట్రంలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. పంజాబ్ బియ్యాన్ని తినాల్సిన పరిస్థితికి వచ్చామంటే ఎంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నామో అర్ధమౌతోంది. ఉచిత కరెంట్ ఇస్తున్నామని అంటున్నారు. ఉచిత కరెంటులో కూడా మీరు సొమ్ముని ఆదా చేసుకొంటున్నారు. 9గంటల పాటు నిరంతరాయంగా కరెంటు ఇవ్వాల్సింది పోయి, కేవలం 7 గంటల పాటు ఇచ్చారు. గంటకు ఐదు వందల కోట్లరూపాయలు ఆదా చేసుకొంటున్నారు. రెండు గంటల పాటు కరెంటు ఇవ్వకపోవడం వల్ల వెయి కోట్ల రూపాయలు ఆదా అవుతోంది. వారికి రూ.450కోట్లు రాయితీ ఇచ్చారే తప్ప మరొకటి కాదు. దీంట్లో కూడా రూ.500కోట్ల మిగులు ఉంది. మీరు రాత్రి పూట కరెంట్ ఇవ్వడం వల్ల దాదాపు 300 మంది రైతులకు పాములు కరిచో లేక కరెంటు షాక్ కొట్టో చనిపోయారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. కరెంటు సక్రమంగా సరఫరా చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయి. రాత్రి కరెంటు ఇవ్వడం వల్ల బావుల వద్దే కాపురాలు చెసుకొనే పరిస్థితి ఏర్పడింది. మమ్మల్ని మీరు ఎగతాళి చేస్తున్నారు, తిడుతున్నారు. మీ కోపాన్ని తీర్చుకొంటున్నారు. మా సభ్యుణ్ణి సస్పెండ్ చేశారు. అన్నిటిని భరిస్తున్నాము. ఇప్పటికైనా ముందుకు వచ్చి పసుపు, ప్రత్తి, మిర్చీ రైతులను ఆదుకోండని కోరుతున్నాను. మార్క్‌ఫెడ్, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఉన్నాయి. వారు ఇంటర్వీన్ అయ్యే అవకాశం ఉంది. దయచేసి వెంటనె వాటిని ఇంటర్వీన్ కండి. రైతులను ఆదుకోండి. ఇంకా మీకు కోపంగా ఉంటే..... నేను ఒకటి రెండుసార్లు చూశాను, మా ఎదుటికి పరిగెత్తుకు వచ్చే పరిస్థితిలో ఉన్నారు. మిమ్మల్ని చూస్తే కొట్టే పరిస్థితిలో ఉన్నారు. బాధలేదు. మేము రైతుల కోసం అడుగుతున్నాము. ముఖ్యమంత్రి గార్కి నమస్కారం పెట్టిమరీ కోరుతున్నాము. మీరు తిట్టినా నేను బాధపడను. రైతులు నష్టపోతున్నారు. ఒక్క రోజు ఆలస్యం జరిగితే అవన్ని ఎండిపోతున్నాయి. వారికి మార్కెట్ యర్డులో పెట్టుకొనే శక్తి రైతుకి లేదు. రైతులు చాలా కష్టాల్లో ఉన్నారు. వారిపై దయతలచండి. మాపైన కోపం మా పైన చూపించండి. దయచేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

డా. జి. విజయరామారావు :-అధ్యక్షా, ఈ ప్రశ్న ప్రత్తి రైతులకు మద్దతు ధరకు సంబంధించింది. దీనిపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. ప్రతిపక్షనాయకుడు, ముఖ్యమంత్రిల మధ్య వాగ్వివాదం వల్ల సమస్యకు పరిష్కార మార్గం కనిపించకుండా పోయింది. ఈ సంవత్సరం తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్రా ప్రాంతాల రైతాంగం ఆత్మహత్యలకు పాల్పడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 3909 మంది రైతులు ఆత్మహత్య చేసుకొన్నారు. కాగా అందు అధికంగా 2550 మంది తెలంగాణాకి సంబంధించిన రైతాంగమే ఉంది. ఈనాటి చర్చ సందర్భంగా ముఖ్యమంత్రిగారు ఒక అంశం చెప్పారు. వారు ఎమ్.పి.గా, చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఎం.పి. ల సమావేశం సందర్భంగా, కృష్ణా నదీ జలాలు రాష్ట్రానికి పూర్తి స్థాయిలో వాడ బడాలి, ఆ జలాలను వాడుకోవడంలో, జలాలు ఉపయోగించుకోవడంలో శ్రద్ధ చూపించాలని వారు మాట్లాడారు. ఇది కృష్ణా జలాలకు సంబంధించి, కృష్ణా నదీ జాలలను తరలించే అనేక ప్రాజెక్టులకు సంబంధించి వారు ప్రస్తావించారు. చంద్ర బాబునాయుడు గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు వారు మాత్రం పోచంపాడు

ఎత్తిపోతల పథకం పైన  లేకపోతే ఎల్లంపల్లి పైన తెలంగాణాకు సంబంధం ఉన్న ఇచ్చంపల్లి పైన, వారేమీ పని చేయలేదు.  ఎక్కడా కూడా పని జరగలేదు.  ముఖ్యమంత్రిగా, ఆనాడు ఎంపిగా లేదా ప్రతిపక్షనాయకుడుగా ఇద్దరి దృష్టి  కూడా  కృష్ణా నదీ జలాలను తరలించుకుపోవడంపైనే ఉంది.  తెలంగాణా ప్రాజెక్టులపై ఆనాడు, ఈనాడు పూర్తి స్థాయిలో ద్రోహం జరుగుతోంది.  దాని వల్లనే తెలంగాణా ప్రాంతంలో 2555 మంది రైతులు ఆత్మహత్య  చేసుకొన్నారు.   గతంలో, నేడు రైతులు ఆత్మహత్యలను నిరోధించేందుకు, పూర్తి స్థాయిలో, చిత్తశుద్ధితో అంకిత భావంతో ఏ ప్రభుత్వం కూడా పనిచేసింది లేదని తెలియజేస్తున్నాను.  తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ఈ రెండుపార్టీలు దొందూ దొందే అన్న చందంగా వ్యవహరిస్తున్నాయని తెలియజేస్తున్నాను. తెలంగాణా  జలాలను  దొంగిలించుకుపోవాలని  చూస్తున్నారు.    విద్యుచ్ఛక్తి,  ముడిసరకులు  ఎక్కడ లభ్యమౌతున్నాయి. విద్యుచ్ఛక్తి సంబంధించిన ధర్మల్‌పవర్ ముడిసరుకు తెలంగాణా ప్రాంతంలో లభిస్తోంది. రామగుండం, కొత్త గూడెం, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు సంబంధించిన ప్రాంతాల్లో బొగ్గు గనుల నిక్షేపాలు విస్తారంగా  ఉన్నాయి.  విద్యుచ్ఛక్తి ఇక్కడ ఉత్పత్తి అవుతున్నా, కరంటు కోత వల్ల ఎన్నో వేల మంది తెలంగాణా రైతాంగం ఆత్మహత్యలు ఇంకెంత కాలం  చేసుకోవాలి అని అడుగుతున్నాను.    ఈ రోజు విద్యుచ్ఛక్తికి సంబంధించిన ప్రశ్న కూడా పోస్ట్ అయింది.  విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సంబంధించిన విధానం స్పష్టంగా లేదు.  మరో 5 సంవత్సరాలైనా విద్యుచ్ఛక్తి సంక్షోభం పరిష్కరించగలిగే  నిర్ణయాలు జరిగినట్లు, ప్రభుత్వ విధానాల్లో, ప్రభుత్వం చెప్పే సమాధానాల్లో కనిపించడం లేదు.  గతంలో చంద్రబాబునాయుడు గారు 7 గంటలే కరెంటు ఇచ్చారు, మేము కూడా అదే కొనసాగిస్తాం, ఇది మేము ప్రవేశపెట్టింది కాదని సమస్యకు పరిష్కార మార్గం కనుక్కోకుండా, రైతుల ఆత్మహత్యలను నిరోధించాలని అనుకోవడం లేదు.  విద్యుచ్ఛక్తి పై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు ఆత్మహత్యలను నిరోధించగల్గిన విద్యుత్ ఉత్పాదన ప్రభుత్వ పరంగా జరిగిందా.  ఈ మూడు సంవత్సరాల మీ పాలనలో,  ఎంత వరకు  విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని చేయగలిగారు.  గ్యా స్ ఆధారిత విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సంస్థల తో, గ్యాస్ వస్తోంది, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాబోతోందని.......

మిస్టర్ స్పీకర్ :-  విద్యుచ్ఛక్తి డిమాండ్ వస్తుంది. అప్పుడు చెప్పండి.

డా. జి. విజయరామారావు :-నిన్న మొన్నటి వరకు ప్రత్తి, పసుపు, వరి పంటలకు ఇన్‌పుట్ ఏమిటి? ముడిసరకు ఏమిటి  నీరు కరంటు కాదా అని అడుగుతున్నాను.  నీటికి సంబంధించి, కరెంటుకి సంబంధించిన ఉత్పత్తులకు సంబంధించిన నిర్ణయాలు సక్రమంగా తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆనాడు చంద్రబాబునాయుడు, రాజశేఖరరెడ్డి గారు నీటికి సంబంధించిన నిర్ణయాలు ప్రాంతాల వారిగా ఎక్కడైతే అత్యవసరంగా షార్టేజీ ఉంటుందో, సమస్య తీవ్రత ఉంటుందో, ఆ సమస్య తీవ్రతను బట్టి ప్రభుత్వాలు నిర్ణయాలు చేయాల్సిన అవకాశాలు ఉన్నాయి.  చేయాల్సిన అవసరం కూడా ఉంది.  అలా చేయకపోవడం వల్ల, కొన్ని ప్రాంతాల్లోని రైతాంగం విపరీతంగా ఆత్మహత్యలు చేసుకొంటోంది.   ఈ సంఖ్య తగ్గించాలంటే కొన్ని ప్రాంతాలకు  నీరు తరలించకుండా, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సరఫరా సక్రమంగా చేయించక పోవడం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు.

మ. 12.00

ఎక్కడైతే నీటి కొరత తీవ్రంగా ఉందో, ఎక్కడైతే రైతులు విద్యుత్‌పై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారో, ఆ ప్రాంతాలలో విద్యుత్తును సమర్థవంతంగా  ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.   అలాగే సాగు నీటి ప్రాజెక్టులు కేవలం  కృష్ణా నది నీటిని ఆధారంగా చేసుకుని,  తెలంగాణా ప్రాంతంలోని  వెనుకబడిన జిల్లాలలో  సాగు నీటి ప్రాజెక్టులను అందించవలసిన అవసరం ఉంది.   ఆ దిశలో నిర్ణయం తీసుకునే

ప్రయత్నాలు చేయాలి. ఆ విధంగా చేయనందునవల్ల రైతుల ఆత్మహత్యలు ఆగవు. రైతులకు సరైన సౌకర్యాలు కల్పించకపోతే ఈ ఆత్మహత్యలు తప్ప మరొకటి ఉండవు. కాబట్టి రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వం నిర్ణయం చేయాలి. ఆత్మహత్యలను నిరోధించే విధంగా ప్రభుత్వం విద్యుత్తును సరఫరా చేయాలి.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, ఒకటైతే వాస్తవం సార్. వ్యవసాయ ప్రధానమైనటువంటి ఉత్పత్తికి సంబంధించి చర్చ ఇక్కడ జరుగుతున్నది. అందులో ఇప్పుడు ప్రత్తికి సంబంధించి చర్చ వచ్చింది. కొంత ప్రక్కకు పోయినా ముఖ్యమంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి గారు దానికి సంబంధించినటువంటి బాగోగులు చెప్పారు. నేను తమరి ద్వారా వ్యవసాయోత్పత్తులకు సంబంధించి, ప్రభుత్వ విధానానికి సంబంధించి, గత ప్రభుత్వ విధానాలకు, ఈ ప్రభుత్వ విధానాలకు సంబంధించి ఏమి మార్పులు వచ్చాయో వాళ్లే పోల్చి చూపవలసినటువంటి అవసరం ఉందని ఆ అంశాలను తమ ద్వారా నేను చెప్పదలచుకున్నాను.

ఇక్కడ మార్కెటు దోపిడీకి సంబంధించి, రైతులు నష్ట పోతున్న దానికి సంబంధించి జయతీ ఘోష్ కమీషన్ తెచ్చారు. ఆ అంశం తెచ్చిన తర్వాత ఆ రెకమెండేషన్సు ఒప్పుకున్నారు. తర్వాత అవన్నీ అమలు చేస్తున్నాం అని కూడా అన్నారు. అమలు చేసిన విషయాలు ఏవి అన్నదాని గురించి ఈ రోజు సమీక్ష చేయాలి. ఆ విధమైన సమీక్ష ఇక్క..డ జరగలేదు. సమీక్ష క్షేత్ర స్థాయి నుంచి పై దాకా జరగాలి. ఆ విధంగా సమీక్ష జరిగినప్పుడు మాత్రమే దాని ఫలితాలు వస్తాయి. ఇప్పుడు ఒకటి సార్, నేను తమరి ద్వారా చెప్పేది ఏమిటి అంటే రైతులు మోసపోతున్నారు.' ప్రభుత్వానికి ఒక్క పైసా పెట్టుబడి లేకుండా రైతుకు 20 నుంచి 25 శాతం డబ్బు పెరిగేందుకు అవకాశం ఉన్నటువంటి సోర్సు ఏమిటంటే మనం మార్కెట్ దోపిడీని అరికట్టడమే. ఆ విధంగా అరికడితే రైతుకు రూ. 100 వచ్చే చోట రూ. 120 లేక 125 వచ్చే అవకాశం ఉంటుంది. దీనిని 3 సంవత్సరాలలో మీరు ఎంత అరికట్టగలిగారో ఒకసారి చూడండి. అంతకు ముందు మార్కెటులో ఏ విధంగా వారు దోపిడీకి గురయ్యారో, మీరు వచ్చిన తర్వాత మీరు రైతులు దోపిడీకి గురి కాకుండా ఏమి చర్యలు తీసుకున్నారు? ఏ విధంగా వారు దోపిడీకి గురికాకుండా నిరోధించబడ్డారో, వారికి ఏ విధంగా లాభం వచ్చిందో ఆ విషయాలను ఒకసారి మీరు చూడండి. రైతులు బాగా నష్టపోతున్నారు. దీనికి కారణం రైతులకు వ్యవసాయ పరమైన సలహాలు లేకపోవడమే. 10 వేల మంది వ్యవసాయ విస్తరణ అధికారులను గ్రామాల వారీగా వారికి శిక్షణ ఇవ్వడం మూలంగా రైతులకు వ్యవసాయ సలహాలు వారు ఇవ్వగలుగుతారు అంటున్నారు. అందువల్ల వ్యవసాయోత్పత్తి ఖర్చు తగ్గించుకోగలుగుతారు. రైతులు వ్యవసాయంలో ఏ రకమైన విత్తనాలు వాడాలి, ఏమిటి అనేటువంటి తగు సాంకేతిక సలహాలను తీసుకోవలసిందిగా జైట్లీ కమిషన్ చెప్పింది. కానీ వారేమంటున్నారంటే గ్రామానికి ఇద్దరు రైతులకు శిక్షణ ఇస్తే, ఆ రైతులు ఇతర రైతులకు సలహాలు చెబుతారని. నిన్న మొన్న మనం గవర్నరు గారి ప్రసంగంలో చూసినప్పుడు ఈ విషయం చూడటం జరిగింది. నేను ఒకటే అంటున్నాను. మీరు చేసినటువంటి ఈ చర్చల వల్ల మీరు చెప్పినది, ఒప్పుకున్నది చేయకపోవడం వల్ల రైతుల ఆత్మహత్యలు పెరిగాయని వార్తా పత్రికలలో నేడు వార్తలు వచ్చాయి. ఇన్క్లూడింగ్ వార్తపేపర్ .

నేను మిమ్మల్ని తప్పుపట్టాలనో, మరొకరిని తప్పు పట్టకూడదనో ఇది చెప్పడం లేదు. మీకు మీరుగా ఈ విషయంలో రియలైజ్ కావాలి కదా? మరి ఇన్ని చేసినా ఎందుకు ఇలా అవుతున్నది? నేను ఒక మాట చెబుతాను. సిసిఐ కి సంబంధించి పెద్దగా దాని మీద బర్డన్ పడలేదు అన్నారు. బయట రేటు ఉంది కాబట్టి మీపై ఎవరూ వచ్చి ఒత్తిడి చేయలేదు. కానీ బయట రేటు రూ. 2,300 ఉన్న దానిని సిసిఐ స్టార్ట్ చేసిన

తర్వాత అది రూ. 2 వేలకు పోయింది. నేను కూడా నల్గొండ జిల్లాకు చెందిన వాడిని. ఎక్కువ మంది తక్కువ క్షేత్రంలో ఎక్కువ పంట పండించిన రైతులున్నారు. వారిలో మా కుటుంబం కూడా ఒకటి. నేను అందుకే చెబుతున్నాను. డబ్బు రాని మాట వాస్తవం . ఫర్టిలైజర్సును వేసుకునేందుకు రైతులకు శక్తిలేని మాట వాస్తవం . అయితే మీరు చేస్తున్న చర్యల వల్ల , ఒక విత్తనాల ధర తగ్గించినంత మాత్రాన ఏమీ సరిపోదు. మీరు మార్కెటులో రైతులపై దోపిడీని అరికట్టండి. కల్తీ పురుగు మందులు, కల్తీ విత్తనాలు మార్కెటులో రాకుండా చేయండని చెబుతున్నాను. ఈ రోజు అది జరగడం లేదు. అందువల్ల రైతులు వ్యవసాయంలో నష్టపోతున్నారు.

ఇక్కడ ఉన్నటువంటి మీరు అధికారంలోకి రాకముందు మార్కెటులోని దోపిడీని అరికట్టాలన్నారు. మార్కెటుకు సంబంధించినటువంటి దోపిడీని అరికట్టడం కోసం రైతులకు నేను మార్కెట్ స్టెబిలైజేషన్ కోసం రూ 500 కోట్లు ఇస్తున్నాం అని ఇప్పుడు అన్నారు. ఆ రూ. 500 కోట్లు పేపర్ మీద మాత్రమే పెట్టారు. అంతకు ముందు తర్వాత అందులో ఎంత ఖర్చు చేశారు. కనీసం రూ. 50 కోట్లు కూడా ఖర్చు కాలేదు. తర్వాత దాని గురించి మరచిపోయారు. మార్కెట్ స్టెబిలైజేషన్ వంటివి పెట్టకుండా ...... తెలంగాణా కాబట్టి తమరికి తెలుసు '' బీటుకు పోయిన సరకులు గానీ, కాటికి పోయినవి గానీ తిరిగి రావు '' అని. ఇప్పుడు అడ్డికి పావు శేరు అమ్ముకుంటున్నారు. మీరు ఈ విషయంలో బాధ్యత వహించాలి. అది మీ బాధ్యత కాదా? రైతు పరిస్థితిని ఇప్పుడున్న విధంగా కాకుండా , వారిపై దోపిడీలను అరికట్టాలంటే ఏమి చేయాలో అది మీరు చేయలేదు. మీరు చేయలేదు, కాని వారిని వ్యవసాయం గురించి మాటలనే నైతిక హక్కు మీకు లేదని అంటున్నారు. వాళ్లకు నైతిక హక్కు లేదు కాబట్టే మిమ్మల్ని అక్కడకు పంపించారు. మరి మీరు వచ్చి ప్రభుత్వంలోకి 3 సంవత్సరాలు అయింది. వారు చేసిన దానిని మీరు చేసిన దానిని పోల్చి చూపించాలి కదా? అలా మీరు చెప్పగలిగారా? పోల్చి చెప్పడంలో ప్రతి విమర్శ మాత్రం చేస్తున్నారు. దానితో రైతుకు లాభం జరుగుతుందా? ఆ విషయాన్ని ఆలోచించకపోవడం అత్యంత బాధాకరం .

నేను వేరే చెప్పడంలేదు. మన ఎకనమిక్ సర్వే చెప్పిందే చెబుతున్నాను. Page No. 24 - Area of production - Economic Survey: దీనిలో ఏమంటారంటే "As per the advanced estimates, the production of total food grains in the State might be decreased to 147.82 lakhs m.tonnes in the year 2006-07 from 169.65 m.tonnes. నేననేది ఏమిటంటే కల్టివేషన్ కూడా తగ్గిందని నేననేది ఏమిటంటే కల్టివేషన్ కూడా తగ్గిందని చెబుతున్నాను. ఎకనమిక్ సర్వే తగ్గింది. మీకు మీరుగా ఆలోచించుకోకపోతే అది ఎలా ఉంటుందంటే '' మీరు చచ్చిపోయిన బర్రె పగిలిపోయిన బుడ్డెడు పాలు ఆ గేదె ఇచ్చింది '' అన్నట్లుగా ఉంది . ఈ విధంగా ఎన్ని రోజులు మీరు ఇక్కడ చదువుతారు. వచ్చి 3 సంతవ్సరాలు జరిగిపోయాయి. మీరు చేసిన దాని గురించి, మీ గురించి మీరు ఆలోచిస్తే మీరు రైతులకు పని చేసిన వారు అవుతారని నేను చెప్పదలచుకున్నాను.

ఇప్పుడు నేను అనేది ఏమంటే ఖచ్చితంగా మమ్మల్ని సపోర్టు చేసే వారే, తెలంగాణా రైతుల శ్రేయోభిలాషి , రైతు కుటుంబం నుంచి వచ్చిన వారు. ఎకనమిక్ సర్వే ప్రకారం 46.6 శాతం ల్యాండు కల్టివేషన్ ల్యాండు వోన్లీ త్రూ ఎలక్ట్రికల్ పవర్ ఉన్నాయి. మీరు ఉచిత కరెంటు ఇవ్వలేదని, రైతులకు సబ్సిడీ ఇవ్వలేదని, వారికి ఉన్న బకాయిలను రద్దు చేయలేదని అంటున్నామా? అనడం లేదే. రైతుకు ఎప్పటికప్పుడు , ఏ పూటకు ఆ పూటే కష్టమే కదా. అందువల్ల మీరు ఇంత పర్సెంట్ 46.6 శాతం కల్టివేషన్

విద్యుత్‌కు సంబంధించి గెయిల్ వారు మనకు ఇవ్వకపోవడం వల్ల మీరు ఈ రోజు యూనిట్ ఒకటికి రూ. 5 లేక 7 చొప్పున కొంటున్నారు. మరి వారి మీద కాంపెన్‌జేషన్ ఎందుకు వేయరండీ? గెయిల్ రూ.30 వేల కోట్లు ఈ రోజు ప్రాఫిట్‌లో ఉంది. ప్రధానమంత్రిని అడిగితే వస్తుంది. అన్ని పక్షాల వారం వెళ్లి అడుగుదాము. రైతులను కాపాడటానికే మనం ఉన్నాము. మీరు ఆ ప్రయత్నం ఎందుకు చేయడం లేదు. ఆ వైపు మీరు ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది.

నా సూచన ఏమిటంటే అవును అని, కాదని రైతు అనేక రకాలుగా దగాకు గురి అవుతున్నాడు. అది పచ్చ రైతుల కాలమా లేక మూడు రంగుల రైతుల రాజ్యమా అనేది కాదు. రైతు దగాకు గురి అవుతున్నాడు. మనం చేసేటువంటి రక్షణ చర్యలు పూర్తిగా దేవతా వస్త్రాలు అయిపోయాయి. దేవతా వస్త్రాల గురించి నేను మరొక సారి పూర్తి అర్థం చెబుతాను. ఈ రోజు ఒకసారి చూస్తే లాభాల వల్ల మాత్రమే ఇది జరుగుతుందా? ముఖ్య మంత్రి ఆ తోటల మీద బాగా బేరం అని చెప్పారని నేను విన్నాను.
మ.12.10

ఇప్పటివరకు నిమ్మకు మార్కెట్ లేదు. నిమ్మకు మార్కెట్ ఉండదా? బత్తాయి, ఇతర పంటలు మార్కెట్‌లకు పోతే నిలువుదోపిడీనే. మీకేమైనా దీనిపై పట్టు ఉందా? మంత్రిత్వశాఖకు పట్టు ఉందా? రైతు బజార్లకు సంబంధించి చూస్తే రైతులను నిలువునా దోచుకునే బజార్లుగా అవి తయారయ్యాయి. గత ప్రభుత్వం ఈ రైతు బజార్లను ఏర్పాటుచేసింది. మీకు వాటిపై ఎందుకు కంట్రోల్ లేదు? మీ కాన్సెప్ట్ రైతు రాజ్యం అంటున్నారు. మరి ఎందుకు మోసం చేస్తున్నారు? విత్తనాల సరఫరాకు సంబంధించి మీరు సప్లై చేసిన విత్తనాలు ఎంత దారుణంగా ఉన్నాయంటే వ్యవసాయ మంత్రిగారు సిగ్గుపడాలి. 42.69 మెట్రిక్ టన్నుల విత్తనాలు కావాలని అనుకుంటే తమరు 17.8 మెట్రిక్ టన్నులే సరఫరా చేశారు. ఈ విషయంలో మీరేమి చేస్తున్నారని మీకు కాగ్ అక్షింతలు కూడా వేసింది. జయతీఘోష్ కమిషన్ వెలుగులో ఆర్.డి.ఓ. స్థాయినుండి రాష్ట్ర స్థాయివరకు మార్కెట్ దోపిడీలను అరికట్టటానికి మార్కెట్ ఇంటర్వెన్షన్‌పై ప్రతి మూడు మాసాలకు ఒకసారి రెవ్యూచేస్తారా? కలెక్టర్‌లకు, జె.సి.లను బాధ్యులను చేస్తారా? రాష్ట్రంలో 24 లక్షలమంది కౌలు రైతులు ఉన్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నవారిలో కౌలు రైతులు చాలామంది ఉన్నారు. రైతు కుటుంబాలకు సంబంధించి విద్య, వైద్యం అందటంలేదు. వారు అప్పులబారిన పడుతున్నారు. జయతీఘోష్ కమిషన్ వెలుగులో వారి సంక్షేమంకోసం చర్యలు తీసుకుంటారా? రామచంద్రారెడ్డి కమిషన్, పి.ఎ. చౌదరి కమిషన్‌లు పోయాయి. కనీసం జయతీఘోష్ కమిషన్ సూచనల వెలుగులోనైనా ఆలోచించవలసినదిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, నేను మొదటిసారి సభ్యుడను. ఒకటి, రెండు సందర్భాలలో ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. నాకు ఇక్కడ కొంత స్వేచ్ఛ ఇవ్వాలి. ఇప్పుడు ఇక్కడ ఈ ప్రశ్న ఏమిటి, సందర్భం ఏమిటి, చర్చ ఏమిటి అనే వాదన కూడా ఒకటి ఉన్నది.

మిస్టర్ స్పీకర్: దీనిపైన అందరూ మాట్లాడిన తరువాత క్లారిఫై చేస్తాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: ఈరోజు పరిస్థితి ఏమంటే మీరు లిబరల్‌గా ఉన్నారు, ఉంటామని అన్నారు, వచ్చినప్పుడే చెప్పారు. సమస్య ఏమంటే ప్రధాన ప్రతిపక్షం, అధికార పక్షాలు ఈ సభను నడుపుతున్నాయని

మేము అర్థంచేసుకుంటున్నాము. నేను రైటా, రాంగా అనేది వేరే విషయం. ప్రజా సమస్యలు ఇక్కడ చర్చించబడాలి. ప్రత్తి రైతులు, మద్దతు ధరలకు సంబంధించిన ప్రశ్న చర్చకు వచ్చింది. దీనిపై మనం ఎక్కడదాకా పోయామంటే ప్రాజెక్ట్లు, రకరకాల సమస్యలదాకా పోయాము.

మిస్టర్ స్పీకర్: స్పీకర్పైన కూడా.

శ్రీ చాడా వెంకటరెడ్డి: గత ప్రభుత్వ వైఫల్యాలు, ఇప్పటి ప్రభుత్వ వైఫల్యాలు, గతాన్ని మరొక్కసారి విమర్శించుకోవటం, మరల ఇప్పుడు జరుగుతున్న దానిని విమర్శించుకోవటం, విమర్శల పరంపర లేదా ఒక చర్చలో ఆ చర్చవద్దని మరొక చర్చ జరిగే పరిస్థితిదాకా వెళ్లాము. అసలు సమస్య ప్రక్కకుపోతోంది. ''ఆవులు, ఆవులు కొట్టుకుంటే లేగదూడల కాళ్లు విరుగుతాయి.'' చంద్రబాబునాయుడుగారు మాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ప్రస్తుత ముఖ్యమంత్రి. వీరిద్దరూ వాదోపవాదాలు పెట్టుకుంటే మేమందరం నష్టపోతున్నాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: సామెత తప్పుగా చెప్పారు. ''ఆంబోతులు ఆంబోతులు కొట్టుకుంటుంటే మధ్యలో ఆవుల కాళ్లు విరిగాయి.''

శ్రీ చాడా వెంకటరెడ్డి: సమస్య ఏమంటే అసలు రైతు నలిగిపోతున్నాడు. ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్న పరిస్థితి ఉన్నది. అన్నదాత రైతన్న ఆక్రోశాలు, ఆక్రందనలు మనం ఈనాడు ఒకసారైనా చర్చించుకోవాలి. గత ప్రభుత్వ కాలంలో ఏమైనది అనేది కాదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జయతీఘోష్ కమిషన్ను ఏర్పాటుచేసింది. దానికి సంబంధించి ఒకసారి పరిశీలనచేస్తే కేబినెట్ సబ్కమిటి కూడా వారి రికమండేషన్స్ను ఆమోదించింది. రూ.500 కోట్లతో తప్పనిసరిగా ధరల స్థిరీకరణకు రిస్క్ ఫండ్ ఏర్పాటుచేయాలి. ఒక్క పైసా అయినా దానికి కేటాయించి ధరల స్థిరీకరణకు ఆ ఫండ్ను ఏర్పాటుచేయలేదు. స్వయంగా నేను కూడా ఒకటి, రెండుసార్లు ఆందోళనలు లేవనెత్తాను. ప్రత్తి రైతుల ఆందోళనలో స్వయంగా నేను కూడా పాల్గొన్నాను. హుస్నాబాద్, కరీంనగర్లలో జరిగిన ఆందోళనలలో పాల్గొన్నాను. ఈనాడు క్వింటాళు రూ.1400, రూ.1600, రూ.1700కు అమ్ముకునే పరిస్థితి ఉన్నది. మార్కెట్ దోపిడి రైతులను నిలువునా ముంచివేస్తోంది. దీనిని అరికట్టటానికి మార్కెట్ కమిటీలు ఉన్నాయి. క్రొత్తగా ఆ కమిటీలకు నామినేట్ చేశారు. నేడు మార్కెట్లో సరుకులు కొనే పరిస్థితి లేదు. ఈ పరిస్థితి హుస్నాబాద్, హుజూరాబాద్, కరీంనగర్లలో చాలా స్పష్టంగా కన్పిస్తోంది. ఖరీదుదారులంతా కుమ్మక్కవుతున్నారు. మార్కెట్ అధికారులు కూడా నామమాత్రంగానే మిగిలిపోతున్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ సరిగా లేనందువలన రైతు ఎంతో నష్టపోతున్నాడు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించినప్పటికీ రైతుకు మద్దతుధర రావటంలేదు. మద్దతు ధర రావాలంటే రైతులకు మనం సపోర్ట్గా నిలబడాలి. నోరులేని, ఐక్యతలేని రైతు సమస్యలను అర్థంచేసుకోవాలి. ప్రత్తి రైతుకు సంబంధించి ఈరోజు చాలా స్పష్టంగా చర్యలు తీసుకోవాలి. 10, 20 రోజుల్లో సీజన్ అయిపోతుంది. పసుపు రైతుల సమస్యలను స్వయంగా చూశాము. ఎడ్జర్న్మెంట్ మోషన్ కూడా ఇవ్వటం జరిగింది. నిజామాబాద్లో రైతుల జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. క్వింటాళు రూ.4,000కు అమ్ముడుపోవలసినది రూ.1,400, రూ.1,600కు అమ్ముడుపోతున్నాయని చెబుతున్నారు. వీరి విషయంలో

సపోర్ట్ లేదు. దీనిపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం జయతీఘోష్ కమిషన్ రికమండేషన్స్‌ను అమలుచేయటానికి ప్రయత్నించాలి. ప్రతి రైతును, మిర్చి రైతును, పసుపు రైతును ఆదుకోవాలి. Paddyకి కొంత సపోర్ట్ ప్రైస్ వస్తోంది. దానిగురించి చెప్పటంలేదు. లోపాలు ఎక్కడైతో ఉన్నాయో, రైతులు ఎక్కడైతే నిలువుదోపిడీకి గురవుతున్నారో, ఎక్కడైతే రైతులు పెట్టుబడులు కోల్పోతున్నారో అక్కడ చూడాలి. వారు ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నారు? అన్నివిధాలుగా సపోర్ట్ లేకపోతేనే వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నంపసాని సత్తైన్న, నందిగామ మండలం, రాగాపురం గ్రామంలోని ప్రత్తిరైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈరోజు కూడా ఆత్మహత్యల పరంపర కొనసాగుతోంది.

ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి అనేక ఇబ్బందులుపెడుతున్నారు. ఈవిధంగా అనేక సమస్యలు ఉన్నాయి. ఎక్కడైతే లోపాలు ఉన్నాయో, ఏవిధంగా అయితే రైతులకు న్యాయంచేయగలమో అనే విషయాలపై చర్చ చేయాలి. సభా సమయం వృథాచేస్తే ఏమి లాభం? ఈరోజు వ్యవసాయ వృత్తి దోపిడీకి గురవుతోంది. వ్యవసాయదారులు, రైతు మార్కెట్‌లో విత్తనాలు కొనుగోలుచేయటం నుండి, క్రిమిసంహారక మందులు, ఎరువులు కొనుగోలుచేయటంనుండి అన్ని విధాలుగా నష్టపోతున్నాడు. కల్తీ విత్తనాలవల్ల నష్టపోతున్నాడు, మద్దతు ధర లేక నష్టపోతున్నాడు. ప్రధానంగా కోరేదేమంటే జయతీఘోష్ కమిషన్ ఈ సమస్యలపై ఆలోచన చేసింది. ఆ రిపోర్ట్‌ను అమలుచేయాలని డిమాండ్ చేస్తున్నాము. ధరల స్థిరీకరణ, మార్కెట్ ఇంటర్వెన్షన్ తప్పనిసరిగా అవసరం. మార్కెట్ కమిటీలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడి మార్కెట్‌లలో సరుకులు కొనాలి లేకపోతే ఆ కమిటీలను రద్దుచేయాలి. బయట కొనుగోలుచేసినా సెస్‌వస్తే చాలని అనుకోవటం సరి కాదు. రైతుకు మద్దతు ధర ఇప్పించే విషయంలో ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా ఖచ్చితంగా చూడాలి. నిత్యావసర వస్తువులకు సంబంధించి ప్రభుత్వం సీరియస్‌గా దాడులు చేయిస్తోంది. నిఘా విభాగాలు యాక్టివ్ అయ్యాయి. అక్రమ నిల్వలు ఉన్న గోదాములపై దాడులు జరుపుతున్నాయి. మద్దతు ధర విషయంలో కూడా ప్రభుత్వం ఇంత సీరియస్‌గా ఉంటే రైతుకు న్యాయం జరుగుతుంది. అప్పుడు మాత్రమే రైతుకు న్యాయం జరుగుతుందని తమకు మనవిచేస్తున్నాను.

మ.12.20

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్ చూసిన తరువాత రైతులందరూ తాము ఆంధ్రప్రదేశ్‌లో వున్నామా లేక ఇడుపులపాయ ఎస్టేట్‌లో వున్నామా అని చాలా ఆనందడోలికల్లో తేలియాడుతున్నారు. వారు ఈ స్టేట్‌మెంట్ చూశాక ఆంధ్రప్రదేశ్‌లో వున్నామా లేక వేరే లోకంలో వున్నామా అంటూ గిచ్చుకొని చూస్తారు ఈ విషయాన్ని టివీల్లో చూసిన తరువాత. ఆ రకంగా ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్ వాస్తవ విరుద్ధంగా ఉంది. రైతులు గిట్టుబాటు ధరలు లేక బాధపడుతూ వుంటే మనం ఇక్కడ బల్లలు చరుచుకుంటూ కూర్చున్నాం . ఈ అసెంబ్లీలో ఇది న్యాయం కాదు. ఇది రైతు రాజ్యం చేయవలసిన సేవనా? ఈ ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. రైతు పండించిన పంటను తన చేతులతో తానే కాల్చుకుంటుంటే ఈ అసెంబ్లీలో మనం బల్లలు చరుచుకుంటూ ఎదుటివారి మీద రాళ్లు వేస్తున్నాం, ఇది న్యాయం కాదు. మీ ఎన్‌డిఏ ప్రభుత్వం ఏమి చేసిందన్నారు . ముఖ్యమంత్రిగారికి తెలుసినా తెలియనట్లు మాట్లాడారు. అగ్రికల్చరల్ లోన్స్ మీద ఇంట్రెస్ట్ రేటును 14 శాతం నుంచి 9 శాతానికి మేము తగ్గించామా లేక మన్మోహన్‌సింగ్‌గారు తగ్గించారా? వారు చెప్పవలసిందిగా కోరుతున్నాను . అదే విధంగా చెరకుకు టన్నుకు ధర మీరు మహారాష్ట్ర వెళ్లి చూసినా, గుజరాతుకు వెళ్లి చూసినా ఆంధ్రప్రదేశ్‌లో వస్తున్న తక్కువ రేటు భారత దేశంలోనే కాదు ఏ దేశంలోనూ లేదు ఇంత తక్కువ ధర

వున్న రాష్ట్రం ఒక్కటే ఒకటుంది, అది ఆంధ్రప్రదేశ్ . కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం పెంచింది ఎంత? రూ. 795 లు గత సంవత్సరం ఉంటే ఈ సంవత్సరం రూ. 802.50 పైసలు వుంది. అంటే క్వింటాలుకు 75 పైసలు, టన్నుకు ఏడున్నర రూపాయలు పెంచారు.. ఎన్‌డిఏ అధికారంలో ఉన్నప్పుడు చెరకుకు 2003 లో రూ 85 లు ఒకేసారి పెంచాం . మీరు పెంచింది ఏడున్నర రూపాయలు . మీకు మాకు తేడా ఎంత? మీరు రైతుల గురించి మాట్లాడుతారా?

ఇప్పుడు కాటన్ గురించి చర్చించుకున్నాం . ఈ సంవత్సరం మీరిచ్చిన నోటు ప్రకారం చూస్తే గత సంవత్సరం కాటన్ 9.73 లక్షల హెక్టార్లలో సాగు చేశాం . ఈ సంవత్సరం 9.48 లక్షల హెక్టార్లకు తగ్గిపోయింది మీ రైతు రాజ్యంలో . మీరు ఉచిత కరెంటు ఇస్తున్న పరిస్థితుల్లో, సాగునీటి ప్రాజెక్టులు కడుతున్న సందర్భంలో, మీరు మద్దతు ధరల గురించి మాట్లాడుతున్నారు. మరి కాటన్ సాగు విస్తీర్ణం ఎందుకు తగ్గిపోయింది? అంత తక్కువ సాగు జరిగినపుడు గిట్టుబాటు ధర ఎందుకు ఇవ్వలేకపోతున్నాం? ఈరోజు చెరకు విషయంలోగాని, కాటన్ విషయంలో గాని గిట్టుబాటు ధర లేక రైతుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. అదే విధంగా పసుపు విషయంలో కూడా నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరు, గౌరవ స్పీకర్‌గారి నియోజకవర్గానికి చెందిన రైతులను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల రైతులను తీసుకుని నేను నెల రోజుల క్రితం గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసి చెప్పాను, పసుపు ముక్కలను కూడా చూపించాను. అంత ఇబ్బందికర పరిస్థితులున్నాయి. పది సంవత్సరాల క్రితం క్వింటాలు పసుపుకు రూ. 2వేలుంటే ఇప్పుడు కూడా ఆల్‌మోస్ట్ అదే రేటుంది. పది సంవత్సరాల క్రితం ఉన్న రేటు ఇప్పుడు కూడా ఉంటే రైతులు ఆత్మహత్యలు చేసుకోక ఏమి చేస్తారని అడుగుతున్నాను. మన ప్రక్కన వున్న మహారాష్ట్రలోని సాంగ్లీలో గాని, లేకపోతే ఇంకొక రాష్ట్రంలో గాని రేటు అత్యధికంగా ఉంది. కాని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం చాలా తక్కువగా ఉంది. అందువల్ల నిజామాబాదులో ని పసుపు రైతులు అల్లాడిపోతున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ఇంటర్‌వీన్ కావాలని చెప్పాను. గత అ సెంబ్లీ సమావేశాలలో అగ్రికల్చర్ మినిష్టర్‌గారు చెప్పారు, మార్కెటింగు శాఖా మంత్రిగారు కూడా చెప్పారు , ముఖ్యమంత్రిగారు కూడా చెపాపరు మేము ఇంటర్‌వీన్ అవుతామని . కాని ఇంతవరకు కాలేదు. నేను ఈ సందర్భంగా మళ్లీ కోరుతున్నాను, ఈ పసుపు ధరల విషయంలో మీరు కొంత డబ్బులు కేటాయించి రైతులను ఆదుకోవలసిన అవసరం వుంది, లేకపోతే పసుపు రైతులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుంది. మే 14 న మీ ప్రభుత్వం వచ్చిన రోజున లాల్‌బహదూర్ స్టేడియంలో మీరు చెప్పారు, నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోవడానికి వీలు లేదు, అలా చేసుకోరని చెప్పారు. ఈ రోజు మూడు సంవత్సరాలు కావస్తోంది, ఎన్ని వందల, వేల రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఇంతకు ముందు చనిపోయిన వారికి ఎంతమందికి ప్యాకేజీ ఇచ్చారో చెప్పాలని కూడా అడుగుతున్నాను. ఎన్ని కుటుంబాలను ఆదుకున్నారో, మీ హెల్ప్‌లైను ఎక్కడ పోయిందో చెప్పాల్సిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

(ఈ దశలో మైకు కట్ అయింది. )

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు) ః అధ్యక్షా, ఇక్కడ ప్రభుత్వం గాని, ప్రతిపక్షాలు గాని మిగతా పక్షాలు గానీ మైదాన ప్రాంతాలకు సంబంధించి మార్కెటింగ్ సదుపాయాల గురించి, గిట్టుబాటు ధరల గురించి మాట్లాడుతున్నారు . కానీ గిరిజన ప్రాంతాలలో అసలు మార్కెటింగు సదుపాయమే లేదు. అక్కడున్న మార్కెటింగు కమిటీలన్నీ కూడా సెస్‌లు వసూలు చేసే కమిటీలుగానే పరిమితం అయ్యాయే తప్ప గిట్టుబాటు

ధర కల్పించే ప్రయత్నం ఇంతవరకు జరగలేదు. మైదాన ప్రాంతాలలో పత్తి ధర పడిపోయినా, ధాన్యం ధర పడిపోయినా ప్రభుత్వానికి సంబంధించిన వాణిజ్య సంస్థ మార్క్‌ఫెడ్ నుంచి కొనుగోలు చేయిస్తున్నారు. కానీ గిరిజన ప్రాంతాలలో అంతర్జాతీయ స్థాయిలో పంటలు పండిస్తున్నారు, అవి కాఫీ, పసుపు, పిప్పళ్లు, అల్లం వంటి పంటలు వాటికి సంబంధించి ప్రభుత్వంవైపు నుంచి గిట్టుబాటు ధరలు కల్పించాలనే ఆలోచన లేదు. వాటిని పట్టించుకునే పరిస్థితే లేదు. మార్కెటింగు సదుపాయం లేదు. అందువల్ల అక్కడి రైతులు బహిరంగ దోపిడీకి గురవుతున్నారు. వ్యాపారస్తులు వారు దోచుకుంటున్నారు. ఆ రకంగా ప్రైవేటు వర్తకులు, బయటి వర్తకులు వారిని దోచుకుంటున్న పరిస్థితుల్లో వారు తమ పంటలను వృధాగా పాడు చేసుకోవడం తప్ప వేరే మార్గం లేదు. వారికి సంబంధించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించవలసిన అవసరం వున్నది. అందుకోసం మార్క్‌ఫెడ్ ద్వారా అటువంటి సదుపాయాలు కల్పించవలసిన అవసరం వుంది. ఈవిధంగా వారికి గిట్టుబాటు ధరలు కల్పించడంకోసం ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారా ఎందుకు కొనుగోలు చేయకూడదు? ఇందుకు సంబంధించి మార్కెటు సదుపాయాలు కల్పించడం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందా, లేదా? ప్రభుత్వ వాణిజ్య సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా వీటిని అమలు చేస్తారా లేదా అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.30

అక్కడ మొత్తం రైతులందరూ వ్యవసాయం, అటవీ ఉత్పత్తుల మీద ఆధారపడి బతుకుతున్నారు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి జిసిసి ను ఏర్పాటు చేశారు. కాని జిసిసి కి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదు. నిధులు ఇవ్వకపోవడం వల్ల చింతపండు, చీపుర్లు తదితర అటవీ ఉత్పత్తులకు ధరలు లేవు. పరిస్థితి ఈవిధంగా వుంటే ఇక రైతుల జీవన ప్రమాణాలు ఎలా మెరుగవుతాయి? ప్రభుత్వం ఈ విషయాలను పట్టించుకోకపోవడం చాలా అన్యాయం? గిరిజన ప్రాంతాలలో మార్కెటు సదుపాయాలు కల్పించడం కోసం, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి సంబంధించి వెంటనే ఒక సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు తగ్గిపోయాయి. రైతుల సమస్యలు కూడా తీరిపోతున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి అగ్రికల్చర్ ప్రైస్ కమిషన్‌ను ఏర్పాటు చేసి పసుపు, చెరకు మొదలైన వాటికి మద్దతు ధర ప్రకటించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత ప్రభుత్వ హయాంలో ఏవైతే ఆత్మహత్యలు జరిగాయో అవి ఇప్పుడు లేవు. ముఖ్యంగా మా ప్రాంతంలోని పసుపు, చెరకు గురించి మాట్లాడినపుడు, వాటికి తప్పకుండా మద్దతు ధర ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యస్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, సభా నియమాలకు విరుద్ధంగా చర్చ మొదలైనా, ఒక రైతుగా నేను సంతోషిస్తున్నాను. ఎందుకంటే రైతు గురించి రెండు, మూడు గంటలపాటు ఇక్కడ చర్చ జరగడమన్నది ఒకరైతుగా నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తోంది.

(ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీ సభ్యులు – మంత్రిగా బాధ పడుతున్నారా? అని అడిగారు. )

మంత్రి తాత్కాలికం, ఎంఎల్ఏ తాత్కాలికం, రైతే శాశ్వతం . ప్రత్యేకంగా నేను ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. కారణమేమంటే, ఈ రాష్ట్రంలోని అన్ని వరాల ప్రజలు – రైతు సంక్షేమం గురించి, రైతు ప్రాధాన్యతను గుర్తించినటువంటి ప్రభుత్వమని ప్రశంశిస్తున్నారు. అంతేగాకుండా, అమెరికా ప్రెసిడెంటు జార్జి బుష్ భారతదేశానికి వస్తే , మేము అతన్ని ఆహ్వానించలేదు, విమానం దిగగానే బూట్లు పాలిష్ చేయడానికి పోలేదు, నేరుగా అతనే ఇక్కడి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి వచ్చి, ఈ రాష్ట్రంలో రైతులకు సంబంధించి ప్రత్యేకమైన కార్యక్రమాలు తీసుకుంటున్నారనే విషయాన్ని గమనించి – శభాష్ ముఖ్యమంత్రిగారూ, రైతు కోసం బాగా చేస్తున్నారు అని ప్రశంశించిన పరిస్థితి . మేము అంతా గొప్పగా చేశామని ముఖ్యమంత్రిగారు ఎన్నడూ చెప్పలేదు, ప్రయత్నాలు చేస్తున్నామని, ఇంకా చేయవలసిన అవసరం ఇంకా ఉందని చాలా బాధ్యతగానే మా ప్రభుత్వం చెప్పింది. భారతదేశంలోనే రైతులపట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని చేస్తున్నటువంటి ప్రభుత్వం డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వమని ప్రొఫెసర్ స్వామినాథన్‌గారు ఒకటికి పది సార్లు చెప్పారు. 120 దేశాల ప్రతినిధులతో కూడుకున్న వరల్డ్ అగ్రికల్చర్ ఫోరం ఒకటి ఉంది. వాళ్లు ఈ దేశంలోనే కాదు, చాలా చోట్ల కంపేర్ చేసిన తర్వాత, రైతు గురించి అహోరాత్రులు శ్రమిస్తున్న ప్రభుత్వం, ఆ ప్రభుత్వ అధినేత డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారున్నారని గమనించి, మే ఎనిమిదో తేదీన అమెరికా లోని సెయింట్ లూయిస్‌లో జరగబోయే వరల్డ్ అగ్రికల్చర్ ఫోరం సమావేంలో మీరు ఒక ముఖ్య అతిథిగా పాల్గొనడమే గాకుండా ఇనాగురల్ స్పీచ్ ౦ ఇవ్వాలని దానికి అధ్యక్షులుగా వున్న నెదర్లాండు మాజీ ప్రధాని నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారికి ఆహ్వానం వచ్చింది. దాదాపు 40, 50 దేశాల అగ్రికల్చర్ మినిష్టర్స్, ప్రైమ్ మినిష్టర్స్, ప్రెసిడెంట్స్ అటెండవుతున్న ఆ సమావేశానికి మీరు వచ్చి ప్రముఖమైన ఉపన్యాసం ఇవ్వాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి ఆహ్వానం వచ్చింది. ఈ రాష్ట్ర ప్రజలు కూడా ప్రతి ఎన్నికలో, అది కోఆపరేటివ్ ఎలక్షన్ గానీ, మండల్ ఎలక్షన్స్ గానీ, సర్పంచ్ ఎలక్షన్స్ గానీ, జిల్లా పరిషత్ ఎలక్షన్స్ గానీ ప్రతి ఎలక్షన్‌లో కూడా శభాష్ రాజశేఖర్‌రెడ్డిగారూ, రైతుకు బాగా చేస్తున్నారు, ఇంకా బాగా చేయాలంటూ వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాని ఒక వ్యక్తిలో మార్పు తీసుకరావడానికి ముఖ్యమంత్రిగారికి మూడు సంవత్సరాలు పట్టింది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని ఆటంకాలు వచ్చినా అందరినీ ఒప్పించగలిగారు. గత ప్రభుత్వంలో రైతులకు గానీ, గ్రామీణాభివృద్ధికి గానీ 38 శాతం నిధులు మాత్రమే ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం రైతులకు గానీ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం 58 శాతం ఖర్చు పెడుతోంది. వ్యవసాయమే శుద్ధ దండగ అన్న మాజీ ముఖ్యమంత్రి, నేటి ప్రధాన ప్రతిపక్షనాయకులు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మూడు సంవత్సరాల తర్వాత రైతుల విషయంలో కొంచెం మారినట్లు కనిపిస్తోంది. రైతుల గురించి మాట్లాడకపోవడం, రైతులను గతంలో కించపరచడం, రైతుల గురించి తెలుగుదేశం పార్టీ ఇనీషియేటివ్ తీసుకోకపోవడం తప్పని లెంపలు వేసుకుని ఈ క్షణం నుంచి రైతుల గురించి తెలుగుదేశం పార్టీ పూర్తిగా తన కాలాన్ని వెచ్చిస్తుందని తెలుగుదేశం ఆఫీసులో అన్నట్లు మొన్న మేము పేపర్లలో చూశాం . ఆయనలో ఆమార్పు తీసుకరావడానికి ముఖ్యమంత్రిగారికి మూడు సంవత్సరాలు పట్టింది. ఏదేమైనా ఆ మార్పు రావడం, ప్రతి ఒక్కరూ రైతు గురించి ఆలోచించాలి, రైతు గురించి మాట్లాడాలి, రైతు గురించి శ్రమించాలనే నినాదానికి ఆలస్యంగానైనా వాళ్లు కూడా కలసి వస్తున్నందుకు అభినందనలు తెలియజేస్తున్నాను.

కొన్ని విషయాలు ఇక్కడ ప్రస్తావించారు. అనంతపూర్ జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు సోనియాగాంధీగారి చేతుల ద్వారా రూ. 22,222 ల చొప్పున దాదాపుగా వంద మందికి ఇప్పించారు గదా, మరి లక్షన్నర రూపాయల చొప్పున ఇచ్చే ప్యాకేజీ అందరికీ ఇప్పించగలిగారా అని ప్రతిపక్ష నాయకులు అడిగారు.

దానికి సమాధానం ఎవరు చెప్పాలి అధ్యక్షా? మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు మాత్రమే కాదు ఈ ప్యాకేజీ, అంతకు పూర్వం ఆత్మహత్యలు చేసుకున్నటువంటి రైతులకు కూడా ఈ ప్యాకేజీని వర్తింపజేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ప్రకటించడమే కాదు, ఇస్తున్నాం . గతంలో ఆత్మహత్యల విషయం మాట్లాడితే మీకు గగుర్పాటు పొడిచేది, మీ ఒంటి మీద తేళ్లు, పాములు పాకుతున్నట్లు భయపడేవారు. కాని ఈరోజు రైతుల ఆత్మహత్యలను నిర్ధారించడానికి ఒక అధికారిక కమిటీని వేసిన ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆత్మహత్యలు చేసుకున్న ప్రతి రైతుకు రూ. 1.5 లక్షలు ఇవ్వడమే కాదు, పోయిన ప్రభుత్వ హయాంలో చేసుకున్న వారికి కూడా ఇస్తున్నాం .

మ.12.40

దురదృష్టం కొద్దీ పోయిన ప్రభుత్వం కనీసం ఆత్మహత్యలకు ఎవిడెన్సు కూడా లేకుండా చేశారు. గత ప్రభుత్వ డైరెక్షన్సు, వాళ్ల ఆదేశాల ప్రకారం ఎఫ్ఐఆర్, పోస్ట్‌మార్టమ్స్ కూడా లేకుండా చేశారు. ఏ ఆధారాలు లేకుండా చేశారు. మాకు కూడా బాధ వేస్తుంది. ఆధారాలున్న ప్రతి ఒక్కరికీ ఇచ్చాము. కొంతమందికి ఆనాడు ఆత్మహత్యలు చేసుకున్న వారికి రు.1.5 లక్షలు రాలేదంటే కారణం మీరు ఆ రోజు ఎవిడెన్సు లేకుండా చేశారు. వారి ఉసురు మీకు తగులుతుంది. నేను ఒక రైతుగా ఈ రోజు రైతుల గురించి నా మాట మీద నిలబడతాను. రైతులు పెండ్లిళ్లు చేయడానికి, వైద్యానికి అప్పులు చేసి క్రుంగిపోతున్నారు. పెండ్లిళ్ల గురించి ప్రతిష్టలకు పోవలసిన అవసరం లేదని ఆనాడు చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతాను. మీకు వ్యవసాయమంటే తెలియదు. మీరు రైతు కాకపోతిరి . మీరు చెప్పలేకపోయారు. I have every right. నామాటను వక్రీకరించడానికి మీరు ప్రయత్నం చేయలేరు. మా కన్‌సన్ ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

(టిడిపి సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

పెండ్లిళ్లు, వైద్యం మొదలైన వాటికి విపరీతమైన ఖర్చులు అవుతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు టిటిడి ద్వారా ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎవరూ ఊహించడానికి వీలు లేనటువంటి ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. ఎవరికైతే 18 సంవత్సరాలు పూర్తి అయిన అమ్మాయి ఉంటుందో , 21 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఒక అల్లుడిని వెతుక్కుంటే మీరు పెండ్లి చేసి పెట్టండని ముఖ్యమంత్రిగారిని అడిగినట్లయితే టిటిడి ద్వారా పెండ్లిళ్లు చేస్తున్నాము. పెండ్లి చేయాలంటే రు.40వేలు అప్పు చేసి కళ్యాణ మండపానికి, మంగళ వాయిద్యాలకు భోజనానికి, పురోహితునికి ఖర్చు పెట్టే స్థోమత లేని వారికి, మంగళసూత్రం , కాలికి మెట్టెలు ఇచ్చి, వచ్చిన వారికి భోజనాలు పెట్టి మొన్ననే ఐదు వేలకు పైగా టిటిడి ద్వారా పెండ్లిళ్లు చేసిన ఘనత ఆయనకు దక్కింది. ఇది ఆషామాషీ కాదు. మరల ఆగస్టు 26న ఉచితంగా పెండ్లిళ్లు చేయబోతున్నాము. ఈ రాష్ట్రంలో ఏ ఒక్కరు అయినా మేము పెండ్లి చేయలేము, మీరు పెండ్లి చేయండి అంటే ఈ ప్రభుత్వం ఎన్ని లక్షల మందికి అయినా పెండ్లిళ్లు చేసే పవిత్రమైన బాధ్యత తీసుకున్నది. దానిని హర్షించలేక, అవహేళన చేస్తున్నారా? రైతు కుటుంబాలలో వారికి పెద్ద పెద్ద జబ్బులు వస్తే రు.1 లక్ష కూడా ఖర్చు పెట్టలేని పరిస్థితి ఉంది. మేము అన్నమాట కాదు, మీ వెనుక ఉండి స్లోగన్సు ఇస్తున్న ఎమ్ఎల్ఏలు అంటున్నారు. మా చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కనీసం సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ అడిగితే కూడా పిల్లికి బిచ్చం పెట్టలేదని అంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్ఎల్ఏలు సూచించిన వారికి కూడా మా ముఖ్యమంత్రిగారు రు.1.30కోట్లు ఇచ్చారు.

( ఈ దశలో రైతులకు గిట్టుబాటు ధరలు ఇప్పించండి, మార్క్‌ఫెడ్‌ను వెంటనే రంగంలోకి దింపాలని టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు .)

దీనిని గమనించి గౌరవ ముఖ్యమంత్రిగారు అనంతపురం, మహబూబ్‌నగర్, శ్రీకాకుళం జిల్లాల్లో ఆరోగ్య భీమా పథకానికి రు.50 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. రైతు కుటుంబాల వారైనా, ఏ తెల్ల కార్డు హోల్డర్‌కు అయినా పెద్ద పెద్ద జబ్బులు వస్తే రు.2 లక్షల వరకు ఆరోగ్యం కోసం ఖర్చు పెట్టే కర్తవ్యాన్ని ఈ ప్రభుత్వం తీసుకుంది. దానిని మీరు అభినందించడం లేదు.

(టిడిపి సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

నేను ఆస్ట్రేలియాకు, చైనాకు వెళ్లానని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ఆస్ట్రేలియాకు, చైనాకు వెళ్లాను. అక్కడున్న విషయాలు గమనించి కాస్తో, కూస్తో రైతులకు మేలు చేయాలని వెళ్లాము. అమెరికాకు వెళ్లి ఈ రాష్ట్రాన్ని అమెరికాలాగా, జపాన్‌కు వెళ్లి జపాన్‌లాగా, ఇథియోపియా వెళ్లి ఇథియోపియాలాగా మారుస్తానని చెప్పడానికి మేము ప్రయత్నం చేయలేదని ఈ సంధర్భంగా గుర్తు చేస్తున్నాను.

(టిడిపి సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

రాత్రి పూట కరెంటు గురించి అడిగారు. నేను 30, 40 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నాను. నేను ప్రైమరీ స్కూలు నుండి పొలాలకు వెళ్లి నీళ్లు పెట్టే వాడిని. ఆ అలవాటు నలభై సంవత్సరాల నుండి ఉంది. ఈ రోజు అది మహాపాపము, మహా తప్పిదమన్నట్టు చెబుతున్నారు. ఇది సరైంది కాదు. వ్యవసాయం గురించి సివిల్‌సప్లైస్ కార్పోరేషన్, మార్క్‌ఫెడ్ కాని, ఎపిఆగ్రోస్‌వారు రైతులకు సేవలందిస్తున్నారు. ఎపిఆగ్రోస్ వారు విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రు.70 కోట్ల ట్రాన్సాక్షన్ చేస్తే చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత దానిని అమ్మి వేయడానికి ప్రయత్నం చేశారు. దాని లావాదేవీలు రు.7 కోట్లకు తెచ్చారు. ఈ రోజు రాజశేఖర్ రెడ్డిగారు ఆగ్రో సంస్థ ద్వారా ప్రతి రైతుకు ఎరువులు, మెకనైజేషన్, సహకారం అందేలా రు.250 కోట్లు ట్రాన్సాక్షన్‌కు పెంచారు. ముఖ్యమంత్రిగారు రెండుసంవత్సరాల నుండి ప్రతి రైతు కుటుంబం నుండి వ్యవసాయేతర ఆదాయం ఖచ్చితంగా ఉండాలని, వ్యవసాయంతోపాటు, చిన్న వ్యాపారమైనా ఉండాలని చెబుతున్నారు. ఇప్పుడు కూడా చెబుతున్నాము. మీ మాదిరిగా వ్యవసాయం శుద్ధదండుగ అనే పరిస్థితి ఈ ప్రభుత్వం చేయదు. జయంతీఘోష్ ఇచ్చిన రికమండేషన్సు నూటికి నూరుపాళ్లు అమలు చేస్తున్నాము.

మ. 12.50

నూటికి నూరు పాళ్లు అమలుపరుస్తున్నాము. 20 వేల మంది రైతులను గుర్తించి, వెయ్యి రూపాయల గౌరవ వేతనం ఇచ్చి ఆ రైతులకు బెస్ట్ ప్యాకేజ్ ఇచ్చే కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. స్వామినాథన్ గారు ఇటీవలే భారతప్రభుత్వానికి ఇచ్చిన రికమండేషన్స్‌ను అమలుపరిచినటువంటి మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని మనవి చేస్తున్నాను. ఏది ఏమైనా ప్రతిపక్షనాయకులు అర్థం చేసుకోవాలి, ప్రతిఒక్కరూ అర్థం చేసుకోవాలి. నవ్వడం అనేది ఒక వరం. నవ్వించడం అనేది ఒక యోగం, నవ్వలేకపోవడం అనేది ఒక రోగం.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: The subject is closed now. That is enough. దయకర్ రావు గారు కూర్చోండి. It has taken five hours. The entire day has gone on one question. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతారు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇవ్వాళ డిస్కషన్ అంతా పత్తికి కనీస మద్దతు ధర వస్తుందా లేదా అనేది. కనీస మద్దతు ధర ఒక పత్తికే కాదు, కేంద్రప్రభుత్వం కనీసమద్దతు ధర ఇచ్చిన ఏ ఒక్క వ్యవసాయ ఉత్పత్తికైనా కూడా it is our commitment that we will see to it that MSP is implemented. ఇందులో ఏ మాత్రం తేడా లేదు. ఎక్కడైనా, ఏదైనా సమస్య వచ్చినప్పుడు మా దృష్టికి ఆ సమస్య వెంటనే వస్తుంది. We got all needful rectification steps. We will take care. ఇందులో ఏ మాత్రం తేడా లేదు. కనీసమద్దతు ధర రు. 2020/- అన్నాము. గడచిన మూడు సంవత్సరాలుగా వస్తూనే ఉంది, ఇంకా వచ్చే సంవత్సరం ధర పెరిగితే, పెరిగిన మద్దతు ధర కూడా ఇస్తాము. అంత కంటే ఎక్కువ మార్కెట్‌లో ఉంటే the farmer is totally at liberty to sell in the market. మార్కెట్‌లో కనీస మద్దతు ధర లేకపోతే తప్పనిసరిగా it is the responsibility of the Government to see that. కనీస మద్దతు ధర వచ్చే ఏర్పాటు చేస్తాము. అలాగే మార్కెట్ ఇంటర్వెన్షన్ అన్నారు. ఎప్పుడైతే అవసరం ఉంటుందో అప్పుడు తప్పనిసరిగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, పసుపు కాని మిర్చి కాని మరొకటి కాని మార్కెట్ ఇంటర్వెన్షన్ పెద్ద ఎత్తున చెయ్యలేము. మార్కెట్ ఇంటర్వెన్షన్ చెయ్యాలంటే ఎం.ఎస్.పి, కేంద్రప్రభుత్వం మద్దతుధర ఉండవు. రాష్ట్రప్రభుత్వం అంతో,ఇంతో చేసే కార్యక్రమాన్ని మార్కెట్ ఇంటర్వెన్షన్ అంటారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న ఎనిమిది సంవత్సరాల ఎనిమిది నెలల పదమూడు రోజులలో మార్కెట్ ఇంటర్వెన్షన్‌లో ఎంత ఖర్చు పెట్టారో మేము అంత కంటే ఎక్కువ ఈ రెండు సంవత్సరాలలో ఖర్చు పెట్టాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నరేంద్రకుమార్ గారు వినండి. మార్కెట్ ఇంటర్వెన్షన్ విషయంలో పెద్ద ఎత్తున ఎం.ఎస్.పి లాగ కొనడానికి అవకాశం ఉండదు. ఎం.ఎస్.పి లేని పంటలు అత్యాశకు పోయి ఎక్కువ వేసుకోవద్దని ఇంతకు ముందు చెప్పాము. ఎం.ఎస్.పి ఉన్న పంట అయితే ఎంత వేసుకున్నా దానికి ఎం.ఎస్.పి పెంచే బాధ్యత మాది. ఎం.ఎస్.పి లేని పైరు విషయంలో కొంచెం జాగ్రత్తగా ఉండండి. నేను ఇంతకు ముందే చెప్పాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఇ. దయాకర్ రావు చే అంతరాయం)

మీరు పూర్తిగా వినకపోతే ఎట్లా? దయాకర్ రావు గారు ఎం.ఎస్.పి ఏ పైర్లకు ఉందో చెప్పమంటున్నారు. ఇవ్వాళే, పొద్దునే ఏ ఏ పైర్లకు ఎం.ఎస్.పి ఉందో గంట, గంటన్నర సేపు చెప్పాను. మళ్లీ చెప్పాలా? వరి ధాన్యం, సిరెల్స్, పల్సెస్, మొక్కజొన్న, పత్తి, వేరుశెనగ, ఆయిల్ సీడ్స్‌కు ఎం.ఎస్.పి ఉంది. అధ్యక్షా, అన్ ఫార్చ్యునేట్‌లీ , చాలా మందికి ఎం.ఎస్.పి అంటే ఏమిటో, మార్కెట్ ఇంటర్వెన్షన్ అంటే ఏమిటో తెలియదు. రైతులకు తెలియదంటే అర్థం ఉంది. మనమైనా తెలుసుకునే ప్రయత్నం చెయ్యాలి. ఇవ్వాళే

చెప్పాను, మళ్లీ ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఎం.ఎస్.పి ఉన్న పైర్లు ఎంతైనా వేసుకోండి. టోటల్ ఎక్స్‌టెంట్‌లో ఎం.ఎస్.పి ఉన్న పైర్లు వేసుకున్నా ఏమి ఇబ్బంది లేదు. ఎం.ఎస్.పి లేని పైర్లు అయిన మిర్చి, సుగంధ ద్రవ్యాలు, ఇటువంటి క్యాటగిరీలో ....

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఇ. దయాకర్ రావు చే తిరిగి అంతరాయం)

MR. SPEAKER: Dayakar Rao, please listen. Please sit down. ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు మైక్ కావాలంటే ఎట్లా? Let him complete first. It is not good practice. ఏమిటిది? మీరు వినండి. పూర్తయ్యేదాకా ఓపిక పట్టండి. Let the Chief Minister complete.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: మేము అందుకే చెబుతున్నాము. రైతుకు ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలలో ఎం.ఎస్.పి ఉన్న పంటలు వేసుకున్నా ఏమి ఇబ్బంది లేదు. We will see to it that the MSP is protected. కాని, పసుపు, మిర్చి, ఇటువంటి పైర్లకు, ఒక రైతుకు పది ఎకరాలుంటే నాలుగు ఎకరాలలో ఇవి వేసుకొని, మిగిలిన దాంట్లో వేరే పైర్లు వేసుకుంటే, ఒకవేళ దీనికి సంబంధించిన రేటు బాగా తగ్గినా కూడా గవర్నమెంట్ చెయ్యగలిగింది మార్కెట్ ఇంటర్వెన్షనే! తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ విధంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ చేసిందో అంతకంటే ఎక్కువే చేస్తున్నాము మేము.

(అంతరాయం)

దయచేసి మధ్యలో ఇంటర్‌ఫియర్ అవ్వొద్దు. మధ్యలో డిస్ట్రబ్ చెయ్యొద్దు.

అధ్యక్షా, మనకు గిట్టుబాటు ధర ఉంది. ఎం.ఎస్.పికి కూడా గిట్టుబాటు ధర కాకుండా కొన్ని చోట్ల ఉండొచ్చు. ఎం.ఎస్.పికి గిట్టుబాటు కావాలంటే బెటర్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ ఉండాలి. చాలా మంది, రైతకు సంబంధించిన ప్రతి పని మాకు తెలుసని చెబుతూ ఉంటారు. మనం కూడా, మనం మామూలుగా చేసే పనులన్నీ తెలుసని మనం అనుకుంటున్నాము. చిన్న చిన్న మెళకువలు చాలా మందికి తెలియవు. చిన్న, సన్నకారు రైతులకు కూడా చాలా మందికి చిన్న చిన్న మెళకువలు తెలియవు. ఇటువంటి రైతులకు పెస్ట్ వచ్చినప్పుడు, అడ్వాన్స్‌డ్ నాలెడ్జ్‌తో పెస్ట్ రాకముందే గమనించి ....

(అంతరాయం)

అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఈ రెండు మూడు సంవత్సరాలలో ఎప్పుడైనా విన్నారా? మిత్ర పురుగులు, శత్రు పురుగులు అనేవి ఉంటాయని ఎవరికైనా తెలుసా? చాలా మందికి తెలియదు. ఇవన్నీ నేర్పించే ప్రయత్నాలు చేస్తున్నాము. పొలంబడి అనే కార్యక్రమం పెట్టాము, రైతు సదస్సు అని పెట్టాము. పొలంబడికి, రైతు సదస్సుకు వారిని కూడా రమ్మంటున్నాను. రైతాంగానికి సంబంధించిన సమస్యలు తెలుసుకోవడంలో వారిని కూడా పార్టిసిపేట్ చెయ్యమని చెబుతున్నాను. ఒక చోట ఒక పైరు మీద మిత్ర పురుగులు తగ్గి శత్రు పురుగులు వస్తే వెంటనే ఐడెంటిఫై చేసి మందులు కొట్టవలసిన అవసరం .....

(INTERRUPTIONS FROM SRI P. KESHAV)

అధ్యక్షా, ఈ రకంగా మందులు కొట్టాలి. పైరుకు రోగం వచ్చి నప్పుడు మందు కొట్టినా ప్రయోజనం ఉండదు.

మ. 1.00

రోగం వస్తున్న సూచనలు ఏ కొంచెం కనబడినా వెంటనే ఐడెంటిఫై చేసి తగు నివారణ చర్యలు తీసుకుంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందడానికి వీలుంటుంది. ఆ విధంగా రైతాంగానికి శిక్షణ యిచ్చే కార్యక్రమమే ' పొలం బడి'. పొలం బడి కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతోంది, మీరు కూడా పార్టిసిపేట్ చేయండి. రైతు చైతన్య యాత్రలు, రైతు సదస్సులు పెట్టాము. ఇవన్నీ రైతుల్లో ఎవేర్‌నెస్ పెంచడానికే చేస్తున్నాము. వ్యవసాయ మంత్రి చెప్పారు ఈ సంవత్సరం 20 వేలమంది ఎగ్రికల్చరల్ సైంటిస్టులను నియమించే కార్యక్రమం చేస్తున్నట్లుగా. గ్రామానికి చెందిన ప్రోగ్రెసివ్ రైతును , యింటర్‌మీడియేట్ దాకానో, అంతో, యింతో చదువుకున్న వారిని ఐడెంటిఫై చేసి, ఆ గ్రామానికి చెందిన చిన్న రైతు పిలిచినా, యితర రైతులు పిలిచినా పలకడానికి వీలుగా వుంటుందనే వుద్దేశంతో రు. 1000 ఆనరోరియం యిచ్చి నియమించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేస్తున్నాము.

( మీ కార్యకర్తలకే యిస్తున్నారు అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

వ్యవసాయ ప్రమాణాలను పెంపొందించడానికి యిదంతా చేస్తున్నాము. ఇన్‌పుట్ కాస్ట్స్, దిగుబడి అన్నీ లెక్కకట్టి , రైతుకు వచ్చే ప్రాఫిట్ లెక్కకట్టి చేస్తాము. ఇన్‌పుట్ కాస్ట్ పెరిగినా రైతుకు యిబ్బందే. ఒక్క చోటైనా రావలసిన దిగుబడి తగ్గినా రైతుకు యిబ్బందే. మినిమం సపోర్ట్ ప్రైస్ వున్నా దిగుబడి తగ్గుతే యిబ్బందే. ఇన్‌పుట్ కాస్ట్ పెరగకూడదు. దిగుబడి తగ్గకూడదు. అల్టిమేట్‌గా యంయస్‌పి వుండాలి. ఈ మూడింటిలో ఏవి లేకపోయినా రైతులు యిబ్బందిపడతారు. అటువంటి ఎక్స్‌పాన్షన్ వర్క్ విపరీతంగా చేస్తున్నాను. ఎగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లోని వేకెన్సీలను ఫిలప్ చేస్తున్నాము. వ్యవసాయానికి సంబంధించిన ఫలానా పని మేము చేయలేదు అనకుండా అన్నీ చేస్తున్నాము. అధ్యక్షా, మరొకసారి మనవి చేస్తున్నాను. మార్కెట్ యింటర్‌వెన్షన్ కు సంబంధించి సుగంధ ద్రవ్యాల విషయంలో తక్కువ పంటలు వేసుకోండని చెబుతున్నాము. మిర్చి పంట వేసుకునే వారు నాలుగు ఎకరాలు వేసుకునే బదులు రైతు రెండు ఎకరాలు వేసుకోవాలి. రేటు తక్కువ వచ్చినా యిబ్బంది వుండదు. మిగతా పంటలు యంయస్‌పి వుండే పంటలు వేసుకుంటే యిబ్బంది వుండదు. పోయిన సంవత్సరం పల్సెస్ దిగుబడి తక్కువగా వుంది. కేంద్ర ప్రభుత్వం యిచ్చిన యంయస్‌పి కంటే మేము రాష్ట్ర ప్రభుత్వం తరఫున యంయస్‌పి రు.350 అదనంగా యిచ్చాము. Over and above the MSP we are paying Rs. 350 as bonus for Pulses. పప్పు దినుసులకు రు. 350 అదనంగా బోనస్ యిస్తున్నాము యంయస్‌పి కంటే. ఒక వైపు పప్పుదినుసులకు సంబంధించి రైతుకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర వచ్చేటట్లు చూడాలి. మార్కెట్‌లో వినియోగదారులకు తక్కువ ధరకు వస్తున్నాయా, లేదా అనేది చూడాలి. పప్పు దినుసుల ఉత్పత్తి పెరగాలనే వుద్దేశంతో కేంద్రం యిచ్చిన యంయస్‌పికి అదనంగా రు. 350 రాష్ట్ర ప్రభుత్వం యిచ్చింది. మార్కెట్ రేటు అంతకంటే ఎక్కువ వుంది, కాదనడం లేదు. మార్కెట్ రేటు ఎక్కువ వుంటే రైతు మార్కెట్‌లో అమ్ముకుంటాడు. మార్కెట్ రేటు తక్కువ వుంటే యంయస్‌పి వస్తుంది. అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉత్పత్తి గతసంవత్సరం ఉత్పత్తికంటే తక్కువగా వుందని అన్నారు. ' మీరు పెద్ద ఎత్తున వ్యవసాయానికి సంబంధించిన కార్యక్రమాలు చేస్తున్నామని అంటారు. మీరు ఏమి చేశారు ? పోయిన సంవత్సరం వేసుకున్నంత పైరు ఈ సంవత్సరం వేసుకోలేకపోయారు. పోయిన సంవత్సరం వచ్చినంత ఉత్పత్తి ఈ సంవత్సరం రాలేదు' అన్నారు. పోయిన సంవత్సరం 71 లక్షల 21 వేల హెక్టార్లలో పంటవేయడం జరిగింది. ఈ సంవత్సరం 70 లక్షల 65 వేల హెక్టార్లలో పంట వేశారు. అంటే దాదాపు 59 వేల హెక్టార్లలో పంట వేయలేదు. కారణం ఏమిటి? కొన్ని

జిల్లాలలో వరదలు, కొన్ని జిల్లాలలో కరవు. కానీ పోయిన సంవత్సరం చక్కగా పంటలు పండాయి. క్రాప్స్ యొక్క టోటల్ ఈల్డ్ 169.24 లక్షల మెట్రిక్ టన్నులు. ఇది ఆల్ టైమ్ రికార్డ్. ఇంతకుముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా వారి గవర్నమెంట్‌లో వారు వేసిన లెక్కలు యివి. చంద్రబాబు అధికారంలోకి వచ్చింది 1994-95లో. 1994-95 నుండి లెక్క చూస్తే 1994-95లో 116 లక్షల మెట్రిక్ టన్నులు, 1995-96లో 136 లక్షల మెట్రిక్ టన్నులు, 1996-97 సంవత్సరంలో 136 లక్షల మెట్రిక్ టన్నులు, 1997-98లో 108 లక్షల మెట్రిక్ టన్నులు, 1998-99లో 149 లక్షల మెట్రిక్ టన్నులు, 1999-2000 సంవత్సరంలో 136 లక్షల మెట్రిక్ టన్నులు, మీరున్న 9 సంవత్సరాల్లో ఒక్క సంవత్సరం పంట బాగానే పండిందని అన్నారు. 2000-01 సంవత్సరంలో 160 లక్షల మెట్రిక్ టన్స్, 2001-02 సంవత్సరంలో 148 మెట్రిక్ టన్స్ం, 2002-03 సంవత్సరంలో 106 లక్షల మెట్రిక్ టన్స్, 2003-04 సంవత్సరంలో 136 లక్షల మెట్రిక్ టన్స్, 2004-05 సంవత్సరంలో 130 లక్షల మెట్రిక్ టన్స్ ఉత్పత్తి అయింది. మేము వచ్చిన మొదటి సంవత్సరం 2005 అన్నమాట. ఆ సంవత్సరం శాకం మీదే. 2005-06 సంవత్సరంలో 169 లక్షల మెట్రిక్ టన్స్ ఉత్పత్తి అయింది. It is all time record.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఈ సంవత్సరం పంటలు బాగా పండలేదు. రాష్ట్రంలో కొంత భాగం వరదలు, కొంత భాగం కరవు. 169 లక్షల మెట్రిక్ టన్నులు పోయిన సంవత్సరం పండగా, ఈ సంవత్సరం 159 లక్షల మెట్రిక్ టన్నులు వస్తాయని అడ్వాన్స్డ్ ఎస్టిమేషన్ వేశాము. రబీ పంట అనుకున్న దానికంటే బాగా పండే పరిస్థితి వుంది. లేటెస్ట్ అడ్వాన్స్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం 159 లక్షల మెట్రిక్ టన్స్ పంట వస్తుందనుకుంటే 180 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండే అవకాశం కనబడుతోంది. ఇది ఫైనల్ ఫిగర్ అనడంలేదు. విషయాలు అలా కనబడుతున్నాయి.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఇవన్నీ ఎలా జరుగుతున్నాయంటే ప్రతి చోటా మేము జాగ్రత్తలు తీసుకుంటున్నాము. వ్యవసాయానికి, రైతుకు సంబంధించి అవసరమైతే అక్కడక్కడ మైన్యూట్ యాంగిల్స్‌లో కూడా చర్యలు తీసుకుంటున్నాము. వ్యవసాయం అంటే తెలిసిన వ్యవసాయ శాఖ మంత్రి వున్నారు. అవగాహన , ఆలోచన వున్న ప్రభుత్వం మాది. అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటున్నాము. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ సోనియా గాంధీ గారు వచ్చి దాదాపు వంద మందికి రు. 22 వేల చొప్పున యిచ్చారని అన్నారు. అందరికీ మీరు ఎక్స్‌గ్రేషియా యిచ్చారా అని అడిగారు. నిజంగా దురదృష్టం . వారు అధికారంలో వున్నప్పుడు రైతుల ఆత్మహత్యలు జరుగుతూ వుంటే జరుగుతున్నాయని ప్రకటన చేయడానికి కూడా వారు యిబ్బందిపడ్డారు. ఆత్మహత్యలు జరగడంలేదని బుకాయించే ప్రయత్నం చేశారు. ఎవరు అడిగినా, పేపర్లలో వ్రాసినా, లేనే లేవు అని చెప్పే ప్రయత్నం చేశారు.

మ 1.10

ఒక ఎవిడెన్స్, , ప్రభుత్వానికి సంబంధించిన పోస్ట్‌మార్టం రిపోర్ట్ లేదా పోలీస్ రిపోర్టు యివేవీ లేకుండా అల్టిమేట్‌గా ప్రభుత్వానికి సంబంధించిన డబ్బు లక్షల్లో యివ్వవలసినప్పుడు ఎవిడెన్స్ లేకుండా యివ్వడం కష్టం . ఎవిడెన్స్ లేకుండా చేసిన ఘనత వారిది అవునా, కాదా అని అడుగుతున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడే ఈ మధ్య సిరిసిల్లాకు సంబంధించిన వీవర్స్ ఆత్మహత్యలు చేసుకుంటే ఎవిడెన్స్ లేకుండా చేశారు. దాదాపు 90 నుండి 100 మంది ఆత్మహత్యలు చేసుకుంటే ఏ విధమైన ఎవిడెన్స్ లేదు. వారి

యిబ్బందులను చూసి, వారు మాటిమాటికి వచ్చి అడుగుతూ వుంటే జిల్లా కలెక్టర్స్‌ను రిపోర్ట్ పంపించవలసిందిగా అడిగాము. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ప్యాకేజ్ యిస్తున్నాము. వీరికి ( వీవర్స్‌కు ) ఏ విధమైన ఎవిడెన్స్ లేదు కాబట్టి సియంఆర్‌యఫ్ ద్వారా రు. 25 వేల చొప్పున యిస్తున్నాము. In whatever manner we can help, we are doing it. After all we are a benevolent Government. వీలైనంతవరకు కంపాషన్‌తో ఆలోచనలు చేస్తాము. దయ అనేది ప్రభుత్వంలో అధికారంలో వున్నవారికి వుండాలి. మానవీయ దృక్పథం వుండాలి. మాకు వీటిలో ఏ కాస్త కూడా తక్కువ లేదు. దయచేసి ఒకటి గమనించండి. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు అంటే 1996 నుండి మన రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు మొదలైనాయి. 1996 నుండి 2004 వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న చివరి ఆరు, ఏడు సంవత్సరాల్లో , మేము అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి రెండు సంవత్సరాల్లో కలిసి దాదాపు 4000 ఆత్మహత్యలు జరిగాయి. 4000 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు అంటే , ఆత్మహత్యలు చేసుకునే వారికి ధైర్యం పెరుగుతున్నదని అందామా? I don't want to go into it. ఆత్మహత్యలు చేసుకోలేక శవాలుగా జీవిస్తున్న వారు చాలా మంది వున్నారు. ఆత్మహత్యలు చేసుకునే తెగింపు లేక పిరికితనంతో జీవచ్ఛవాలుగా బ్రతుకుతున్న వారు కూడా వేలమంది, లక్షలమంది వున్నారు. అటువంటి వారికి మేలు చేయాలనే వుద్దేశంతో ప్రైమ్ మినిస్టర్స్ ప్యాకేజ్ తీసుకురావడం జరిగింది. సోనియా గాంధీ గారు, ప్రధాని మన్మోహన్ సింగ్ గారు దీని పైన ప్రత్యేకంగా కృషి చేశారు. I will just mention important aspects of this component. The funds are allocated by Government of India in the Prime Minister's Special Package. ప్రైమ్ మినిస్టర్స్ ప్యాకేజ్ ఎలకేషన్ వివరాలు చెబుతాను. ఎక్స్‌గ్రేషియా అసిస్టెన్స్ ఫ్రం పియంస్ నేషనల్ రిలీఫ్ ఫండ్ రు. 8 కోట్లు యిస్తే అది పూర్తిగా సబ్సిడీ. ఇది కాకుండా ఇంటరెస్ట్ వెయివర్ రు. 1436 కోట్లు. ఎస్యూర్డ్ యిరిగేషన్‌లో మేజర్ యిరిగేషన్‌కు రు. 3558 , మైనర్ యిరిగేషన్‌కు రు. 2231 కోట్లు, మొత్తం కలిపి రు. 5789 కోట్లు. సీడ్ రిప్లేస్‌మెంట్ అనేది వెరీ వెరీ యింపార్టెంట్ కాంపొనెంట్. పంట దిగుబడి తగ్గడానికి కారణం సీడ్ రిప్లేస్‌మెంట్ జరగకపోవడమే. సీడ్ రిప్లేస్‌మెంట్‌కు మూడు సంవత్సరాల్లో రు. 4770 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి గ్రాంట్ యిచ్చే కార్యక్రమం జరుగుతోంది. వాటర్ షెడ్ డెవలప్‌మెంట్‌లో పార్టిసిపేటరీ వాటర్ షెడ్ ప్రాజెక్టులకు రు. 436 కోట్లు, చెక్ డ్యామ్స్‌కు రు. 480 కోట్లు, రెయిన్ వాటర్ హార్వెస్ట్ పిట్స్ కొరకు రు. 48 కోట్లు, మొత్తం రు. 960 కోట్లు కాగా అందులో సగం కేంద్ర సబ్సిడీ, సగం రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకోవలసి వుంటుంది. మైక్రో యిరిగేషన్‌కు రు. 640 కోట్లు, పూర్తిగా సబ్సిడీ. హార్టీకల్చర్‌కు రు. 75 కోట్లు పూర్తి సబ్సిడీ. ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్‌కు రు. 8 కోట్లు పూర్తి సబ్సిడీ. యానిమల్ హజ్బెండ్రీకి రు. 263 కోట్లు పూర్తి సబ్సిడీ. మొత్తం శాంక్షన్డ్ ఎమవుంట్ రు.9650 కోట్లు కాగా అందులో రు. 5943 కోట్లు సబ్సిడీ. అంటే దాదాపురు. 6000 కోట్లు కేంద్రం పూర్తి సబ్సిడీగా యిచ్చింది ఈ రాష్ట్ర ప్రభుత్వానికి .

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఇది కాక రిస్ట్రక్చరింగ్, రిషెడ్యూలింగ్‌కి సంబంధించి రు. 5745 కోట్లు , రైతులకు సంబంధించిన అప్పులను రెషెడ్యూల్ చేసి అడిషనల్‌గా అప్పులు యిచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది. రిషెడ్యూల్ రు. 5745 కోట్లు కాగా కొత్త అప్పులు రు. 1387 కోట్లు. ఇవి కాకుండా రు. 9650 కోట్లు . ఇంత పెద్ద ప్యాకేజ్‌ని కేంద్రప్రభుత్వం ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాల కోసం , 16 జిల్లాలలో యిబ్బందులు వున్నాయనే వుద్దేశంతో పెద్ద ఎత్తున తీసుకోవడం జరిగింది. ఇటువంటి ప్రయత్నం ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా కేంద్రంతో చేసిందా? ఈ యిబ్బందులు మాకున్నాయి అంటూ కేంద్రాన్ని అడిగిన రాష్ట్ర ప్రభుత్వాలు వున్నాయా? ఆత్మహత్యలు జరుగుతూ వుంటే, జరగలేదని బుకాయించాయి. ఉన్నది వున్నట్లుగా మాట్లాడదాము. ఎవడు ఏమయినా అనుకోనీ. ఉన్నది వున్నట్లు మాట్లాడితే ఈ విధంగా గత ప్రభుత్వం చేయగలిగేదా? పరిస్థితులను

మేము దాచిపెట్టుకునే ప్రయత్నం చేయలేదు కాబట్టి కేంద్రం ద్వారా సాధించగలిగాము. సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్, శరద్ పవార్ లాంటి వారిని అప్రోచ్ కాబట్టే యిక్కడ మంచి కార్యక్రమాలు జరిగాయి. ' వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు అని మీరు అన్నారు' అని ప్రతిపక్షనాయకులు అన్నారు. నిజమే, వ్యవసాయం ఒక్కటి గిట్టుబాటు కావడంలేదు. దయచేసి గమనించండి. వ్యవసాయానికి సంబంధించిన పెరుగుదల రేటు చాలా తక్కువగా వుంది. మన రాష్ట్రంలోనే కాదు, దేశం మొత్తం మీద అలాగే వుంది. మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా మరీ అన్యాయంగా తయారైంది పరిస్థితి. ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా నీరు పారి పైరు పచ్చే కార్యక్రమం జరుగుతే రాబడి పెరుగుతుంది. ఎంత పెరిగినా వ్యవసాయానికి సంబంధించిన పెరుగుదల 4 శాతం కంటే ఎక్కువ వుండడం కష్టం . వ్యవసాయం మీద ఆధారపడిన వారు 60 శాతం మంది వుంటే , బాగా కష్టపడితే 4 శాతం రావచ్చు. ప్రస్తుతం వున్న పరిస్థితుల్లో రెండు శాతం కాదు కదా, ఒక శాతం కూడా లేదు. వ్యవసాయం ఒక్కటే చాలదు. వ్యవసాయం కాకుండా యితర రంగాల్లో అదనపు ఆదాయం రావాలి. గొర్రెల పెంపకం, బర్రెల పెంపకం, మొదలైనవి పెట్టుకోవాలి. వ్యవసాయంతోబాటు వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు చేపడితే , రైతుకు తప్పకుండా ఆదాయం పెరిగి, జీవన స్థితిగతులు మెరుగుపడతాయి. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ 25 నుండి 26 శాతం కూడా వుండడం లేదు. 60 శాతం మంది రైతులు 25, 26 శాతం జాతీయ స్థూల ఉత్పత్తి పైన ఆధారపడుతున్నప్పుడు వీలైనంతవరకు అదనపు ఆదాయపు వనరులను గురించి ఆలోచించాలి. ఉదాహరణకు ఒక తండ్రికి యిద్దరు కొడుకులు వుంటే ఒక కొడుకును ఉద్యోగానికి పంపించే కార్యక్రమం చేస్తాడు. రెండు ఎకరాలు పొలం వున్న రైతుకు యిద్దరు కొడుకులు వుంటే, ,చెరి ఎకరం భూమి పంచుకుంటే ఏమాత్రం ప్రయోజనం వుండదు. వ్యవసాయం ఒక్కటే జీవనాధారం కాకూడదు. అందువల్ల ఒక కొడుకు వ్యవసాయంపై ఆధారపడినా, మరొక కొడుకుకు చదువు చెప్పించి ఉద్యోగావకాశాలు కల్పించే కార్యక్రమం చేస్తున్నాడు.ఇవన్నీ చేసి అల్టిమేట్‌గా వ్యవసాయం మీద ఆధారపడే వారి స్ట్రెంగ్త్ తగ్గిస్తే తప్పు ఏమిటి? వ్యవసాయం మీద ఆధారపడిన వారు రోజుకు మూడు పూటలా తినగలుగుతున్నారా? కావలసిన కనీసావసరాలకు సరిపడిన సంపద వుందా, లేదా? వారి జీవన స్థితిగతులు బాగున్నాయా, లేదా? మేము యివన్నీ గమనిస్తున్నాము. నేను వ్యవసాయాన్ని గురించి తక్కువ చేసి ఎప్పుడూ మాట్లాడలేదు అధ్యక్షా. ఆఫ్రికా వ్యవసాయం అన్నారు. నేను ఆఫ్రికా వ్యవసాయం గురించి ఎప్పుడు మాట్లాడానో ఆయన ఎప్పుడు విన్నారో నాకు తెలియదు. నాకు ప్రపోజల్ వచ్చింది, ఆఫ్రికాకు కొందరు రైతులను పంపించే కార్యక్రమం చేయవలసిందిగా . దాని మంచి చెడ్డలను గురించి ఆలోచన చేశాము. ఇక్కడి నుండి వెళ్లిన రైతులకు అక్కడ యిబ్బందులు ఏర్పడితే మనకే బాధ కాబట్టి, ప్రైవేటుగా ఎవరైనా వెళ్లదలచుకుంటే వెళ్లవచ్చునని, వారు అక్కడ బాగుంటే అప్పుడు చూడవచ్చునని అనుకున్నాము తప్ప అంతకంటే ఏమీలేదు. తాము అధికారంలో వుండగా రోజుకు 9 గంటలు కరెంట్ యిచ్చామని చెప్పే ప్రయత్నం వారు చేస్తున్నారు. అది నూటికి నూరు పాళ్లు సత్యదూరమైన విషయం .

( అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు )

అధికారికంగా 2003 సంవత్సరం జనవరి నుండి ఆ రోజు అధికారంలోవున్న ప్రభుత్వం అధికారికంగా యిచ్చిన సప్లయ్ కేవలం 7 గంటలు మాత్రమే.

( మిగతా 7 సంవత్సరాల సంగతి ఏమిటి అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

కావాలంటే మీ యిష్టం వచ్చిన ఎంక్వయిరీలు వేయండి.

మీ ఇష్టం వచ్చిన ఎంక్వయిరీ వేయించండి. 2003 సంవత్సరం జూన్‌నుండి 2004 సంవత్సరం వరకు మీరు పదిహేడు మాసాలు 7 గంటలపాటు మాత్రమే విద్యుత్ ఇచ్చారు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

అగ్రికల్చరల్ డిమాండ్ చాలా తక్కువ ఉన్నా మీరు ఆరోజు 7 గంటలే విద్యుత్ ఇచ్చారు. అంతకంటే నాణ్యమైన విద్యుత్ మేము ఇస్తున్నాం . అప్పటికి ఇప్పటికీ ముప్పై, నలభై శాతం వినియోగం పెరిగినా కూడా మేం 7 గంటలు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం . అప్పుడు మీరు విద్యుత్ పగలు, రాత్రి ఇచ్చారు. మేము కూడా అలాగే పగలు, రాత్రి విద్యుత్ ఇస్తున్నాం . వీలున్న చోటల్లా అబద్ధాలు చెప్పి, సత్యదూరమైన మాటలు చెప్పి తప్పించుకొని పోయే ప్రయత్నాలు చేయకండి చంద్రబాబు నాయుడుగారూ. మీరు అధికారంలో ఉన్నప్పుడు రాత్రిపూట కూడా వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వలేదా? బాగా దండిగా కరెంటు ఉండి అమ్ముకోవడానికి కూడా వీలు లేకుండా వృథా అవుతున్నప్పుడు ఖరీఫ్‌లో పగలు కూడా విద్యుత్ ఇచ్చాం . రాత్రిపూట కూడా కరెంటు ఇచ్చాం . మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా అలా ఇచ్చారా? మీరు అధికారంలో ఉన్నప్పుడు మీరెలా ఇచ్చారో అదే విధంగా మేం కూడా ఇప్పుడు ఇస్తున్నాం . కానీ మీకంటే నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నాం. మీరు రైతుల ముక్కు పిండి బిల్లులు వసూలు చేసారు, బిల్లులు చెల్లించలేకపోతే జైలుకు కూడా పంపారు. మీరు ఆ విధంగా కార్యక్రమాలు చేస్తే మేం వ్యవసాయానికి విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం . మీకు, మాకు తేడా అది.

(అధికారపక్షం నుంచి చప్పట్లు)

(ప్రతిపక్షం నుంచి అంతరాయం)

వారు అధికారంలో ఉన్నప్పుడు రెండు లక్షల డెబ్బై ఒక్క కేసులు విద్యుత్ చౌర్యం గురించి రైతుల మీద పెట్టారని మా మంత్రివర్గ సహచరులు షబ్బీర్ అలీ చెబుతున్నారు. ఆ కేసులన్నీ మేం ఎత్తివేశాం. ఏమి మాట్లాడుతున్నారు చంద్రబాబునాయుడుగారూ.

(శ్రీ పయ్యావుల కేశవ్ నుంచి అంతరాయం)

కేశవ్ ఏమి మాట్లాడుతున్నావు. మీరు ఎన్ని అయినా చెప్పండి, మీరు మాట్లాడే మాటలు జనం నమ్మడానికి సిద్ధంగా లేరు.

(అంతరాయం)

ఇంతకు ముందు మిత్రులు విజయరామారావుగారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, రాజశేఖరరెడ్డి ఇద్దరూ కేవలం రాయలసీమకు నీరైలా తీసుకెళ్లాలా అని ఆలోచిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు అలా ఆలోచన చేయలేదు. ఆయన నీరు ఎక్కడికీ తీసుకెళ్లాలనే ఆలోచన చేయలేదు. నాకైతే రాయలసీమకు నీరు తీసుకెళ్లాలని ఉంది. రాయలసీమతోబాటు దక్షిణ తెలంగాణాలోని నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలు, దక్షిణ కోస్తా జిల్లాలైన ప్రకాశం, నెల్లూరు జిల్లాలతోబాటు మొత్తం 8 జిల్లాలకు కృష్ణా జలాలను తీసుకెళ్లడానికి అవకాశముంది. శ్రీశైలంనుంచి ఎంత ఎక్కువ నీరు తీసుకోవడానికి వీలైతే అంత ఎక్కువగా ఆ ఎనిమిది జిల్లాలు బాగుపడతాయి. గోదావరినుంచి సముద్రంలో వృథాగా కలిసిపోతున్న నీటిని అక్కడి ఆయకట్టుకు, అక్కడి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాం తప్ప ఒకరికి తక్కువ చేసే సమస్య లేదు.

(అంతరాయం)

ప్రతి ప్రాంతానికి ఎంత ఎక్కువ నీరు ఇవ్వగలుగుతామో అంత ఎక్కువ నీరిస్తాం . మరీ ముఖ్యంగా తెలంగాణాలోని వెనుకబాటుతనాన్ని రూపుమాడంలో ఇప్పుడు జరుగుతున్న ప్రయత్నాలు ఇంతకు ముందెన్నడూ జరగలేదు. ఆ విషయాన్ని గర్వంగా చెప్పుకోగలుగుతున్నాను విజయరామారావుగారూ.

మొత్తంమీద ఈరోజు చాలా సుదీర్ఘమైన ఉపన్యాసం జరిగింది. ఇప్పుడు నేనొక విషయాన్ని మనవి చేయాలి. వ్యవసాయానికి సంబంధించి ప్రతి విషయంలోనూ మేలు చేసే విషయంలో రైతు పక్షపాత ప్రభుత్వం మాది. రైతులకు ప్రతి విషయంలో ఎక్కడెక్కడ ఏ విధంగా మేలు చేయగలమో వెతికి వెతికి మరీ మేలు చేస్తున్నాం . రైతులతోబాటు రైతు కూలీలను ఆదుకుంటున్నాం . జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకం తీసుకొచ్చి రైతు కూలీలకు ప్రతి ఒక్కరికి కనీసం సంవత్సరంలో వంద రోజులు పని కల్పించేలా వారికి ఏమాత్రం తక్కువ కాకుండా వారిని కూడా గమనిస్తున్నాం . స్వాతంత్ర్యం వచ్చి యాభై సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ కూడా ఇల్లులేని వారు చాలా మంది ఉన్నారంటే అత్యంత బాధాకరమైన విషయం . అటు సాచ్యురేషన్ అనే కాన్సెప్ట్ తీసుకొచ్చి ప్రజలకు ఇల్లు నిర్మించే కార్యక్రమాలు చేస్తున్నాం . మేము చేయనిది ఏమిటో చెప్పండి. అది కూడా చేస్తాం . చంద్రబాబు నాయుడుగారూ, మీరెప్పుడూ అలా చేయలేదు. మీరు చేయని పనులు మాకు తెలుసు, ప్రజలకు కూడా తెలుసు. కొత్తగా ఆలోచనలు చేసి మేం చేయనిది ఏమైనా ఉంటే అడగండి. అది కూడా చేస్తామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ నోముల నర్సింహయ్య నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ప్రొటెస్ట్‌కన్నా అవకాశం ఇవ్వండి అంటున్నారు. 9.05 నుంచి ఈ విషయమే నడుస్తున్నది. ఇప్పుడు మధ్యాహ్నం 1.25 అయినది.

శ్రీ నోముల నర్సింహ్మయ్యః అధ్యక్షా, ముగిస్తాం .

MR.SPEAKER; Now, as far as the Government is concerned, ఈ డిస్కషన్‌పై the matter is closed. There is nothing more coming now on this. If at all you want to register your protest, please confine to the protest. ప్రభుత్వంనుంచి వారి తరపున చర్చ పూర్తి అయినది. మీ పార్టీ తరపున మీరు నిరసన తెలపాలంటే తెలపండి.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ ఇ.దయాకరరావుగారు నాగం జనార్ధనరెడ్డిగారి స్థానం నుంచి మాట్లాడడానికి అవకాశం కల్పించాలని కోరారు)

దయాకరరావుగారూ మీకు అవకాశాలు మరలా వస్తాయి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఈ సీటు చూస్తే స్పీకర్‌గారికి కోపం వస్తుంది. నీవు నీ సీటుకు వెళ్లి కూర్చో.

మిస్టర్ స్పీకర్‌: సీటుకంటే మీ టైమింగ్ ఎప్పుడూ రాంగ్ ఉంటుంది. That is a problem. ఆ సీటునుంచి సాధారణంగా అల్లరే ఉంటుంది. చర్చ రాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, ఆ సీటును చూస్తేనే మీకు కోపంగా ఉంది. ఇక అసలు విషయానికి వస్తే ముఖ్యమంత్రి గానీ, వ్యవసాయ శాఖామంత్రి గానీ సమస్యను పక్కదారి పట్టించి ఎదురుదాడికి ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం చాలా బాధాకరం . దీనిని మా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ముఖ్యమంత్రిగారు సమాధానం ఇచ్చేటప్పుడు చాలావరకు సరైన సమాచారం ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టే విధంగా సమాధానం ఇచారు. గత సంవత్సరం పన్నెండు లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు తీసుకొచ్చామని చెప్పారు. ఆయన చెప్పిన లెక్కల ప్రకారమే 71.68 లక్షల ఎకరాల నుంచి 65.43 లక్షల ఎకరాలైనది.

వ్యవసాయ రంగానికి మీరు చేసింది ఏమీ లేదు. ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో డబ్బులు ఖర్చు పెట్టారు, ఆ డబ్బు పూర్తిగా అవినీతి పాలైంది. ఆ డబ్బును లూటీ చేశారు తప్ప, వారి సొంత జేబులు నింపుకున్నారు తప్ప ఇరిగేషన్ సెక్టార్‌వల్ల వ్యవసాయానికి మేలు ఏమీ జరగలేదు. రెండవది అనంతపురం జిల్లాలో రైతుల ఆత్మహత్యలు గురించి చెప్పారు, ఆ జిల్లాలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వీరు ప్రతిపక్షంలో ఉన్న ఆరోజు 90 మందికి సహాయం చేశామని చెప్పారు. అదే మాదిరిగా ప్రభుత్వం వచ్చిన తరువాత 35 మందికే ఆర్థిక సహాయం చేశారు. ఆ విధంగా ప్రజలను మభ్యపెట్టి, ఆ రోజు రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం జరిగింది. ఈ ప్రభుత్వాన్ని మేం గిట్టుబాటు ధరల గురించి అడిగాం కానీ వారు మినిమం సపోర్ట్ ప్రైస్ గురించి మాట్లాడుతున్నారు. వారు చెప్పినట్లు మినిమం సపోర్ట్ ప్రైసెస్ కాకుండా ఈ రోజు కొన్ని వ్యవసాయోత్పత్తులకు సరైన ధరలు రాకుండా పడిపోయాయి. ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ పసుపుకు గిట్టుబాటు ధర ఇవ్వమంటే పసుపు వేసుకోవద్దని మాట్లాడుతున్నారు. మిరపకాయలకు సరైన ధర ఇవ్వమంటే ఆ పంట వేసుకోవద్దని చెబుతున్నారు. ఇది చాలా బాధ్యతారాహిత్యం . ఈనాడు పసుపు పండించే రైతు చాలా కష్టాల్లో ఉంటే, వ్యాపారస్తులు దోచుకొనే పరిస్థితులో ఉంటే ప్రభుత్వం రైతులకష్టాలు ఏమాత్రం పట్టించుకోకుండా ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గత మూడు సంవత్సరాలలో దాదాపు 11,500 కోట్ల రూపాయాలు కనీస మద్ధతు ధర గానీ, గిట్టుబాటు ధరగానీ లేక రైతులు పూర్తిగా నష్టపోయారు. ఇప్పుడు పసుపు ధర క్వింటాలుకు 1600 రూపాయలు ఉంది. గతంలో పసుపు పంట విషయంలో ధర ఎప్పుడూ మూడు వేల రూపాయలకు తగ్గలేదు. కావున పసుపు పంటకు క్వింటాలుకు మూడు వేల రూపాయలు ధర చెల్లించి కొనుగోలుచేసి రైతులను ఆదుకోవలసిందని కోరాం . అలాగే ఇరవై రోజుల క్రితం మిరప పంటకు ఆరు వేల రూపాయల ధర ఉంటే ఇప్పుడు మూడు వేల రూపాయలకు పడిపోయింది. దానిని కనీసం నాలుగు వేల రూపాయలకు పెంచి మిర్చి రైతులను ఆదుకోవలసిందిగా కోరాం . కేంద్ర ప్రభుత్వం ప్రత్తిపంటపై సర్వీసు ట్యాక్స్ వేశారు. కానీ ప్రభుత్వం ట్యాక్స్ రైతులమీద కాదు, వ్యాపారుల మీద వేశామని చెబుతున్నారు. వ్యాపారస్తులు త్యాగాలకోసం రాలేదు. లాభాలకోసం వ్యాపారస్తులు వస్తారు. లాభాలు లేకపోతే వారు ఏమీ చేయరు. కేంద్ర ప్రభుత్వం 12.5 శాతం సర్వీస్ ట్యాక్ వేస్తే వ్యాపారులు రైతులనుంచే కలెక్ట్ చేస్తారు. ఇక పత్తి పంట విషయానికి వస్తే సీసీఐ పత్తి సరిగా కొనడంలేదు.

మ 1.30

ఈ రోజు సిసిఐ కూడా ఒక దళారీ వ్యవస్థగా తయారయింది. కొంతమంది దళారులు అంతా కలిపి రైతులను దోచుకున్నారు. దానిని అరికట్టడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. ఇటీవల సిబిఐ ఎంక్వయిరీ వేశారు. అందులో ఏమాత్రం అయినా సరే కాంగ్రెస్ నాయకులకు కానీ, ప్రభుత్వ అధినేతలకు శ్రద్ధ ఉంటే సరైన గిట్టుబాటు ధర ఇప్పించవలసి ఉంది. ఇవ్వకుండా మొత్తం రైతులను దోచుకున్న దానికి నిరశన తెలియజేస్తున్నాను. ఇంకో పక్క ముఖ్యమంత్రి గారు ఏదైతే చెప్పారో మళ్లీ రాబోయే రోజులలో మళ్లీ వీరి కార్యక ర్తలకు గ్రామాలలో వెయ్యి రూపాయలు ఇచ్చి అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌గా పెడతాము అంటున్నారు. తెలుగు దేశం ప్రభుత్వం 7500 మందిని ఆ రోజు కొత్తగా రిక్రూట్ చేస్తే వారిని అందరినీ తీసివేసి వ్యవసాయ రంగాన్ని గందరగోళం సృష్టించారు. దాని వల్ల ఉత్పత్తి పడిపోయింది. ఉత్పాదక శక్తి పడిపోయింది. ఈ రోజు ముఖ్యమంత్రి గారు చెప్పారు. రాష్ట్రంలో కరెంటు విషయంలో తెలుగు దేశం ప్రభుత్వం 9 గంటలు కరెంటు ఇచ్చాము. నేను అడుగుతున్నాను. ఈ ముఖ్యమంత్రి గారిని మీకు ఏదైనా ధైర్యం ఉంటే మనం ప్రజల దగ్గరకు పోదాము. రైతుల దగ్గరకు పోదాము. రైతుల దగ్గర మీటింగ్ పెట్టి మీరు ఎంత కరెంటు ఇస్తున్నారో, మేము ఎంత కరెంటు ఇచ్చామో నేరుగా తేల్చుకోవడానికి తెలుగు దేశం పార్టీ సిద్ధంగా ఉంది. ఈ రోజు రైతులకు 9 గంటలకు బదులు 7 గంటలు ఇచ్చి 7 గంటల పేరు చెప్పి 4 గంటలు కరెంటు ఇచ్చి అది కూడా రైతులకు రాత్రుళ్లు కరెంటు ఇచ్చినందువల్ల రైతులకు కరెంటు షాక్ కొట్టి, పాములు కరచి చనిపోతున్నారు. ఇన్ని విష యాలు మేము చెబితే ఈ ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నది. ఈ ప్రభుత్వం మాటలు చెబుతు న్నది. రైతు వ్యతిరేక ప్రభుత్వం. ఇది జరగడానికి వీలు లేదు. నేను ఈరోజు మళ్లీ చెబుతున్నాను. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే 9 గంటలు కరెంటు ఇస్తాము. రైతులను ఆదుకుంటాము. మీ మాదిరిగా మాటలు కాదు.

(అంతరాయం)

ప్రభుత్వ వైఖరిని అరికడతాము. రైతులను ఆదుకునే వరకు ముందుకు పోతాము. ఇవన్నీ కూడా మీరు చేయని దానికి నిరశనగా ఈ ప్రభుత్వ రైతుల వ్యతిరేక విధానానినకి నిరశన తెలియజేస్తూ మా పార్టీ వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

డా. జి. విజయరామారావు:– స్పీకర్ సర్.

MR.SPEAKER:- Please be brief while registering your protest.

డా. జి. విజయరామారావు:– సర్. రైతులకు ఒకవేళ సరైన మద్దతు ధర లభిస్తే రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతాయి? రైతులు వారు పండించిన సరుకుకు సరైన మద్దతు ధర దొరుకుతుందా లేదా అని చూసేందుకు చాలా ఇంపార్టెంట్ ఇండెక్స్ సార్ ఇది. ఆత్మహత్యలు చేసు కున్నటువంటి సంఖ్య ఇది ఇండెక్స్. రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి ఎవరు కారణం?

MR.SPEAKER:- Yes. You are on protest now. తొందర తొందరగా కానివ్వండి.

డా. జి. విజయరామా రావు:– ప్రభుత్వం ద్వారా దొరికిందా, లేదా అని విదితం అవుతుంది. ఆత్మహ త్యకు ప్రధాన కారణం వ్యవసాయ రంగంలో పెట్టుకున్నటువంటి పెట్టుబడులు, ముడి సరుకులు వారి శ్రమ

కావచ్చు. రసాయనిక ఎరువులు కావచ్చు. విద్యుచ్ఛక్తి కావచ్చు. నీరు కావచ్చు. ఇప్పుడు ఇరు పక్షాలు కూడా మీరు 7 గంటలు కరెంటు ఇచ్చినారు కాబట్టి --

మిస్టర్ స్పీకర్:- విజయరామారావు గారూ. మీరు ప్రొటెస్ట్ తెలియచేయండి.

డా. జి. విజయరామారావు:- వారు 9 గంటలు కరెంటు ఇస్తామని మీకు గతంలో 7 గంటలు ఇచ్చారు కాబట్టి మేము కూడా ఇవ్వడంలో తప్పు లేదు అంటే రైతుకు విద్యుచ్ఛక్తి సక్రమంగా అందుతుందా? వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి ముడిసరుకు సార్. ముడిసరకు సరిగా అందకపోవడం వల్ల శ్రమ ఎక్కువ పెట్టడం వల్ల పంటలు మధ్యలో ఎండిపోవడం వల్ల పండిన పంట తక్కువ మోతాదులో ఈల్డ్ రావడం వల్ల సరైన మద్దతు ధర అందకపోవడం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- మీరు నిరశన ఎందుకు తెలుపుతున్నారో చెప్పి కూర్చోండి ఇక. Please complet now. You cannot get into a debate. పూర్తి చేయండి. నిరశనపై కూడా ఎందుకు చర్చ?

డా. జి. విజయరామా రావు:- వారు అంతంత సేపు మాట్లాడారు. మాకు అవకాశం ఇవ్వరా? మేము ప్రేక్షక పాత్ర వహించడానికి వచ్చామా? మేము సైలెంట్‌గా కూర్చోవాలా? మేము మాట్లాడకూడదా?

మిస్టర్ స్పీకర్:- ఆల్‌రెడీ మీరు చెప్పినవన్నీ రికార్డులలో ఉన్నాయి. మీరు రికార్డు పైన వచ్చారు కాబట్టి ప్రొటెస్ట్ తెలియజేయండి. ప్రొటెస్ట్ అనే సాంప్రదాయం కుడా one or two minutes లో చెప్పాలి. ఇవన్నీ ఇప్పుడు కొత్తకొత్తగా స్టార్ట్ అవుతున్నాయి. మీరు ప్రొటెస్ట్ అని మళ్లీ మీరు అంతా చెబితే it is waste of our time.

డా. జి. విజయరామారావు:- వ్యవసాయ రంగానికి కావలసిన ముడిసరకు విద్యుచ్ఛక్తి. విద్యుచ్ఛక్తి, నీటిపైన ప్రభుత్వం ఈ మూడు సంవత్సరాలలో గణనీయమైన అభివృద్ధి ఏమీ సాధించలేదు. ప్రభుత్వ పక్షాన ఒకవేళ విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో తీవ్రమైన నిర్ణయం కృషి జరిగితే 7 గంటలు కరెంటు ఎట్లా ఇస్తారు? మీరు మూడు సంవత్సరాలలో విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో తీవ్రమైన నిర్లక్ష్యం వహించారు.

MR. SPEAKER: You please register your protest. మీరు నిరశన తెల్పాలని చెబుతున్నారు.

డా. జి. విజయరామారావు:- భవిష్యత్తులో రాబోయే కాలంలో తెలంగాణా ప్రాంతంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండడానికి ప్రభుత్వ నిర్ణయాలు ఏ మాత్రం దోహదం చేయడం లేదు. భవిష్యత్తులో కుడా రైతులు ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు దోహదం చేస్తున్నాయి కాబట్టి మేము టి.ఆర్.ఎస్ పక్షాన వాకౌట్ చేస్తున్నాము.

(టి.ఆర్.ఎస్ పార్టీ సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, చాలా విషయాలు తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేశాము.

MR. SPEAKER: Please be brief.

శ్రీ నోముల నర్సింహయ్య:- కానీ ప్రభుత్వం వైపు నుంచి అంకెలు మార్చి అభివృద్ధి అయిందని చెబుతున్నారు. గవర్నరు గారి ప్రసంగంలో 0.13 శాతం వేసి వ్యవసాయ వృద్ధి రేటు అని చెప్పారు. ఇక్కడకు వచ్చేసరికి చాలా పెరిగిపోతన్నది. వారి మాటలలో వారి రాతలలో చాలా వేరియేషన్ ఉంది అని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. మా ప్రొటెస్ట్ ఎందుకు అనేది ప్రజలకు తెలియాలి. ప్రభుత్వానికి తెలియాలి. రెండవది. మీరు జయతి ఘోష్ సిఫారసులు ఏమి అమలు చేశారు? సమీక్షించారా? దాని అమలులో ఏమైనా లోపాలు ఉన్నాయా? మంచి ఉందా? మంచి ఏమి జరిగింది? చెడు ఏమి జరిగింది? ఇప్పటిదాకా రెవ్యూ లేదు. నేను రెవ్యూ చేయమని చెబితే ఆ రెవ్యూ గురించి ఇప్పటిదాకా మాట్లాడ లేదు. మొత్తం చేశాము అన్నాడు మంత్రి. వేరే అంశం ఏమంటే ఇప్పుడున్న పరిస్థితులలో మూడు వేల కోట్ల రూపాయలు వడ్డీ రాయితీలు ఇస్తున్నట్లుగా గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలలో చెప్పారు. ఇప్పుడు మనం బుక్ అడ్జస్ట్‌మెంట్ చేయడం వల్ల సుమారుగా రు.1435 కోట్లు వస్తుంది. కనీసం మిగిలిన ఎమౌంట్ రావడానికి మీరు ఏదైనా కేంద్ర ప్రభుత్వం దగ్గరకు స్వతహాగా పోతారా? ఆల్ పార్టీస్‌ను తీసుకుపోతారా? లేదా మూడు వేల కోట్లలో మిగిలిన దానిలో 50 శాతం మీరు ఇస్తారా? ఏదో ఒకటి చెప్పకుండా వదిలేశారు.

మిస్టర్ స్పీకర్:- చెబుతారు ఛాప్టర్ క్లోజ్ అయిపోయింది.

శ్రీ నోముల నర్సింహయ్య:- కాదు సార్. మనం వచ్చిన వ్యవస్థకు సంబంధించి వ్యవసాయానికి సంబంధించిన సమస్య. అందుకని ముఖ్యమంత్రి గారు ఎన్ని చెప్పినా ఈ వార్త వల్ల కూడా గమనించాలని తమరి ద్వారా నేను చెప్పేది. ఇప్పుడున్న పరిస్థితులలో నిపుణులను పక్కకు పెట్టేసి మేరు రైతులకు సలహాలు ఇవ్వమని చెప్పి నెలకు రెండు వేలు ఇస్తాము అంటే ఇది వ్యవసాయ మంత్రి గారు ఇంత గొప్పగా చెప్పుకుంటే వాసాలకు పొరుగింటికి సంబంధం ఏమిటి వ్యవసాయ మంత్రిగారూ? ఒకవైపు సాంకేతిక సలహాలు లేవని జయతి ఘోష్ పదివేల మందిని అపాయింట్ చేయమని చెప్పారు. మీరు రైతులకు ఇస్తాము అంటున్నారు. ఇప్పుడు మేము చెప్పేదాని ప్రకారంగా రైతులకు సంబంధించిన అన్ని అంశాలు చాలా ప్రాజెక్టుల గురించి చెప్పారు. ఎస్ఆర్ఎస్‌పి కి సంబంధించి మొదటి దశ ఒక రకంగా ఉంది. రెండవ దశ ఒక రకంగా ఉంది. పులిచింతలలో మునిగిన భూములకు విలువ ఒక రకంగా ఉంది. వీటికి ఒక రకంగా ఉంది. అసలు భూములకు డబ్బులు ఇచ్చే దానిలో తేడా ఉన్నది సర్. ఒకసారి రెవ్యూ పెట్టించండి తమరి దగ్గర. నల్గొండ జిల్లా వారు కానీ, పులిచింతల వారు కానీ ఎస్.ఆర్.ఎస్.పి వారు కానీ వీరు రెండవ రకం పౌరులా? ఒకే ప్రభుత్వంలో రెండు రకాలుగా ఉంది. అందుకని నేను అడుగుతున్నది ఏమంటే - ఇంకా మునుగుతున్న రైతాంగాన్ని ముంచకండి. ఆత్మహత్యల గురించి అంత చెప్పారు. పంజాబ్‌లో ఆత్మహత్యలు ఉన్నాయి సార్. 94, 95 శాతం భూములకు ఇరిగేషన్ ఉంది. ఆత్మహత్యలు ఉన్నాయి. విధానాల వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయని జయతీఘోష్ కమిషన్ చెప్పింది. మీరు అమలు చేస్తాము అన్నారు. అమలు జరగడం లేదు. రైతుకు అన్న వస్త్రాలు ఇస్తామని చెప్పినారు. ఉన్న వస్త్రాలు ఊడిపోతున్నాయని చెబుతున్నారు. మీరు గమనించమని చెబుతున్నాము. గమనించకపోవడం వల్లనే సి.పి.ఐ.ఎమ్ పార్టీ తీవ్రమైన నిరశన తెలియజేస్తు వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ (ఎమ్) పార్టీ సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ చాడా వెంకట రెడ్డి:- అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా కొన్ని ప్రశ్నలు మీ ముందు అడిగాను. మార్కెట్ కమిటీలు ఫంక్షన్ చేయడం లేదు అని అడిగాను. సబ్జెక్టుకు రిలవెంట్‌గా అడిగాను. ఇర్రెలవెంట్‌గా అడగలేదు.

దానికి సంబంధించి ఎలాంటి సమాధానం రాలేదు. జయతి ఘోష్ కమిషన్ రిపోర్టులో ధరల స్థిరీకరణకు సంబంధించి రు.500 కోట్లను కేటాయించాలని క్యాబినెట్ సబ్ కమిటీ రికమెండ్ చేసింది. దానిని అంగీక రించింది గవర్నమెంట్.

ను.1.40

దాని అమలు గురించి ఒక్క మాట కూడా మంత్రిగారు గాని, ముఖ్యమంత్రిగారు గాని చెప్పలేదు. అలాగే రైతులు నిలువు దోపిడికీ గురవుతున్న పరిస్థితి ఉంది. అసలు గిట్టుబాటు ధరలు రావడం లేదు. అదొక పెద్ద సమస్య. ముఖ్యమంత్రిగారు కూడా దాన్ని అంగీకరించారు. ఉదాహరణకు మన సహకార రంగాన్ని చూస్తే, కేంద్ర ప్రభుత్వం ప్యాకేజ్ ప్రకటించినప్పటికీ, రైతులకు పెద్దగా ప్రయోజనం చేకూరడం లేదు. దాని వల్ల రూ.1650 కోట్లు మాత్రమే మనకు వడ్డీ మాఫీ అవుతున్న పరిస్థితి ఉంది. అందువల్ల దాదాపు5 వేల కోట్ల రూ.లను రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. అందువల్ల ఇలాంటి వాటికి సంబంధించి నేను కోరినట్లుగా మార్కెట్ కమిటీల ఫంక్షనింగ్‌లో లోపాల్ని గాని, మద్ధతు ధరలకు సంబంధించి కాని ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోవడం లేదు. పత్తి గురించి మీరు చెపుతూ, క్వింటాల్‌కు రూ.2020 ఇస్తున్నట్లుగా చెప్పారు. నేను స్వయంగా చూశాను--క్వింటాల్‌కు రూ.1300, 1400 లకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. వీటన్నింటి గురించి ఒక ప్రత్యేకమైన చర్య, ఒక ప్రత్యేకమైన విభాగం లేదూ, ఒక మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఉండేటట్లు చూడాలి. ఆ వైపు నుండి ప్రభుత్వ చర్యలు కనపడటం లేదు. అందువల్ల మధ్యదళారీలు ఎక్కువగా లాభ పడుతున్నారు. మధ్యదళారీ వ్యవస్థ వేళ్లూనుకునిపోయింది. దాని వల్ల ఒకవైపు రైతు నష్టపోతున్నాడు, మరోవైపు వినిమయదారుడికి లాభం చేకూరడం లేదు.

అదే ప్రాజక్టులకు సంబంధించి, భూ నిర్వాసితులకు చెల్లించవలసిన నష్టపరిహారం గురించి నేను చాలా స్పష్టంగా చెప్పాను. ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజ్ మంచిదే అయినప్పటికీ.......

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డిగారూ ప్లీజ్ కన్‌క్లూడ్ ....

శ్రీ చాడా వెంకట రెడ్డి : నిర్వాసితులకు చెల్లించే నష్టపరిహారానికి సంబంధించి ఎకరానికి కనీసం మూడు లక్షల రూ.లు అయినా పెంచవలసిన అవసరం ఉంది. ఇలాంటి అనేక సమస్యలకు సంబంధించి ప్రభుత్వం వైపు నుండి సరైన ఆన్సర్ గాని, స్పందన గాని రాలేదు. కాబట్టి సిపిఐ పార్టీ తరపున అందుకు నిరశన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈరోజు గిట్టుబాటు ధరల విషయంలో కాని, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ విషయంలో గాని ప్రభుత్వం స్పష్టమైన హామి ఇవ్వలేదు. ఉదాహరణకు పసుపు గురించి ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. అయితే చివరకు పసుపు కొనుగోలు విషయంలో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ అవుతారా కారా అనే విషయాన్ని క్లారిఫై చేయాలి. ఎందుకంటే ఇన్ని గంటలు మనం డిస్కస్ చేసి, ఫలానా చర్య తీసుకోబోతున్నామని చెప్పకపోతే ఏమి లాభం? తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా నిజామాబాద్ రైతుల్ని పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య పసుపు కొనుగోలు. దాని గురించి చెప్పండి. ఒక్క డిమాండ్ అయినా ఒప్పుకోండి. శత్రు పురుగులు, మిత్ర పురుగులు అన్నారు. మరి, వ్యవసాయ రంగానికి, రైతులకు రాజకీయ పార్టీలు కాని, ప్రభుత్వాలు గాని

మిత్ర పురుగులుగా మారి రైతుల్ని ఆదుకోవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ఈరోజు అరచేతిలో బెల్లం పెట్టి , గిట్టుబాటు ధర లేకుండా, ఉచిత విద్యుత్‌తోనో, పొలం బాట పేరుతోనో మోచేతి నాకించి, తియ్యగా ఉందా, పుల్లగా ఉందా అంటే రైతు ఏమి చెప్పలేడు. నిజానికి రైతుకి గిట్టుబాటు ధర చెల్లించిననాడే అతని అరచేతిలో బెల్లం పెట్టి, దాన్నే నాకిస్తే అప్పుడు చెపుతాడు తియ్యగా ఉందా , పుల్లగా ఉందా అని. కాబట్టి గిట్టుబాటు ధర లేకుండా, ఉచిత విద్యుత్ ఇచ్చినా రైతుకు లాభం చేకూరదు. మీ ప్రభుత్వం కూడా గిట్టుబాటు ధరల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించింది. రైతులకు న్యాయం చేయడం లేదు. గిట్టుబాటు ధరల నిర్ణయ విషయంలో అఖిల పక్ష సమావేశాల్ని ఏర్పాటు చేసి, రైతులకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రోజు ఉదయం 9 గంటల నుండి ఇప్పటి వరకు చర్చ జరిగినా, గిట్టుబాటు ధరల విషయంలో రైతులకు ప్రభుత్వం స్పష్టమైన హామి ఇవ్వనందుకు నిరశనగా నేను వాకౌట్ చేస్తున్నాను.

(బి.జె.పి.కి చెందిన శ్రీ జి. కిషన్ రెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు) : అధ్యక్షా, రైతులకు గిట్టుబాటు ధరల గురించి వచ్చిన ప్రశ్నకు సంబంధించి, అది ప్రశ్నగానే కాకుండా, చాలా విస్తృతమైన చర్చ జరిగింది. సంతోషం. అయితే ఇంత సుదీర్ఘ చర్చ జరిగిన తరువాత కూడా రైతులకు గిట్టుబాటు ధర చెల్లించే విషయంలో వ్యవసాయ శాఖ మంత్రిగారు కాని, మన ముఖ్యమంత్రిగారు గాని సరైన సమాధానం ఇవ్వలేదు. ఆ మేరకు రైతులకు హామి ఇవ్వకపోవడం చాలా విచారకరంగా ఉంది. అందుకు నిరశనగా, సిపిఐ(ఎంఎల్) పార్టీ పక్షాన నేను వాకౌట్ చేస్తున్నాను.

(సిపిఐ(ఎంఎల్)పార్టీ సభ్యులు శ్రీ గుమ్మడి నర్సయ్య సభ నుండి వాకౌట్ చేశారు)

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, నేను అంతకు ముందు చెప్పిన మాటల గురించి, జవాబు గురించి చెపుతూ నేను ఎదురు దాడికి దిగానని చెప్పారు. ఆయన కడప మీటింగ్ గురించి చెప్పారు. విజయభాస్కరరెడ్డి, పి.వి. నరసింహారావు అటెండ్ అయిన మీటింగు గురించి అక్కడ చెప్పులు వేయించానని చెప్పారు. నిజంగా ఎదురుదాడికి దిగాలనే ఆలోచనే నాకు ఉంటే అధ్యక్షా, స్వంత బిడ్డను ఇచ్చిన మామ తాను గెలిపించిన ఎమ్.ఎల్.ఏ.లను తాను తెచ్చుకోవాలని వైస్రాయ్ హోటల్‌కు వెళ్లితే ఆయన మీద చెప్పులు వేయించారే వీళ్లు. ఎన్టీఆర్ బొమ్మ పెట్టుకునే కదా అధ్యక్షా, వీళ్లు 1994లో ఎమ్.ఎల్.ఏ.లు అయింది. ఇప్పటికీ కూడా అదే బొమ్మ పెట్టుకుంటున్నారు కదా ! 1994లో ఎన్టీఆర్ బొమ్మ పెట్టుకుని ఎలక్షన్‌లో గెలిచిన తరువాత, నవ మాసాలు అంటారే, ఆ నవ మాసాలు కూడా నిండకుండానే ఆయన్ని అన్యాయంగా వెన్నుపోటు పొడిచి దించివేసిన సందర్భంలో, తాను తన ఎమ్.ఎల్.ఏ.లను తెచ్చుకోగలననే ధైర్యంతో ఎన్టీ రామారావు వైస్రాయ్ హోటల్‌కు వెళ్లితే, ఈయన, ఈయనతోపాటు వెన్నుపోటు పొడవటానికి సిద్ధ పడిన మిగిలిన ఎమ్.ఎల్.ఏ.లు కలిసి చెప్పులతో కొట్టిన విషయం అవాస్తవమా? దాన్ని గురించి నేనేమైనా అన్నానా అధ్యక్షా? ఎదురుదాడికి దిగాలనే ఉద్దేశ్యమే నాకు ఉంటే, ఆ మాట ముందే చెప్పి ఉండేవాడిని కదా అధ్యక్షా?

(ఈ దశలో ప్యానల్ స్పీకర్ శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్షస్థానం వహించారు)

ఈవేళ సందర్భంగా లేకుండానే ఆయన కడప మీటింగ్ గురించి మాట్లాడారు. అసలు కడప మీటింగ్ గురించి మాట్లాడవలసిన సందర్భం ఏదైనా ఉందా అధ్యక్షా ఈవేళ? అది కాంగ్రెస్ పార్టీ మీటింగ్. ఆ మీటింగ్‌లో ఆ రోజున కాంగ్రెస్ పార్టీకి చెందిన మైసూరా రెడ్డి మంత్రిగా ఉన్నాడు. ఆయన ఒక సెన్సిటివ్ ఇష్యూలో ,

ప్రధానమంత్రిగారు  కడప మీటింగ్‌కు అటెండ్ కావడానికి కడప వస్తున్నప్పుడు, గండికోట ప్రాజక్టుకు పునాది రాయి వేయమని నేను అడిగితే,  మైసూరారెడ్డి, దానికి క్లియరెన్స్ లేదు కాబట్టి వేయవలసిన పని లేదని చెప్పి కొంచెం గట్టిగా, aggressive గా నేను అన్న దానికి వ్యతిరేకంగా మాట్లాడాడు.  అప్పటికి ఇంకా మీటింగ్‌లో విజయభాస్కరరెడ్డిగారు మాట్లాడలేదు.  పి.వి. నరసింహారావుగారు  మాట్లాడలేదు.  మైసూరారెడ్డిగారు మాట్లాడాలి అని పిలిచినపుడు, ఆయన మాట్లడటానికి లేచిన సందర్భంలో  పోడియం అవతల, ప్రైమ్ మినిస్టర్ మీటింగ్ అంటే ఒక పెద్ద సెక్యూరిటీ సర్కిల్  కూడా ఉంటుంది, ఆ సర్కిల్‌కు అవతల ఉన్నవాళ్లు .. they are not MLAs.  They are very organized people. వాళ్లు మైసూరా రెడ్డి మీద ఉన్న కోపంతో వాళ్లకు అప్పటికప్పుడు కోపం వచ్చి  అక్కడ నుండి చెప్పులు వేయించారు.  అవి కనీసం సెక్యూరిటీ సర్కిల్ దాటి కూడా రాలేదు.  అదేదో నేను వేయించాననే పద్ధతిలో మాట్లాడటం ఇది ఏదైనా పద్ధతా?  పోనీ ఆయన దాని గురించి మాట్లాడిన తరువాత కూడా, నేను ఏమైనా దాని గురించి ఈ రోజు మాట్లాడానా అధ్యక్షా?  ఆలోచించండి. ఆయన అసందర్భంగా మాట్లాడినా కూడా నేను  దాన్ని గురించి  ఏమైనా జవాబు చెప్పానా?  నేను చెప్పకపోయినా,  మళ్లీ ఎదురు దాడికి దిగానని ఆయన మాట్లాడినప్పుడు కూడా నేను జవాబు చెప్పకపోతే నేను తప్పు చేసిన వాడినవుతాను కదా అధ్యక్షా?  అధ్యక్షా, ఎదురుదాడులు అని, ఇంకొకటి అని కాదు, అల్టిమేట్‌గా ప్రజలు అన్నీ చూస్తున్నారు.

కరణ్ థాపర్‌తో  నా ఇంటర్వ్యూ ఏమైనా పెద్ద సమస్యనా అధ్యక్షా?  సిఎన్ఎన్ ఛానల్ వారు డెవిల్స్ అడ్వకేట్ ప్రోగ్రామ్ కింద కరణ్ థాపర్ నన్ను ఇంటర్వ్యూ చేస్తున్న సందర్భంగా చంద్రబాబునాయుడు మాదిరిగానే పూర్తిగా ఇర్రెలవెంట్‌గా ప్రశ్న అడిగితే నేను నవ్వాను.  Is it a laughing matter... అని ఆయన అన్నాడు. అదీ కూడా కరక్టే.  నేను చెప్పాను-- చంద్రబాబునాయుడులాంటి వాళ్లు పూర్తిగా బేస్‌లెస్‌గా ఒక అలిగేషన్ చేస్తే, దాన్ని పట్టుకుని  మీరు  నన్ను అడిగితే నవ్వు రాక ఏమి వస్తుందని అన్నాను.  కాని చంద్రబాబునాయుడుగారికి  నామీద  మామూలుగా కోర్టుకు పోయే అలవాటు ఉంటుంది  కదా, దీని మీద కూడా కోర్టుకు వెళ్లమనండి, నాలో ఏదైనా తప్పు ఉంటే,...  అని అన్నాను.

మ.1.50

ఇది చాలా కూల్‌గా, క్యాజువల్‌గా మాట్లాడింది.  ఇంటర్వ్యూ అయ్యాక కొద్ది రోజులకు కరణ్‌థాపర్ గారు నాకు ఉత్తరం రాస్తూ, మీ ఇంటర్వ్యూ చేసినపుడు మీ పద్ధతి చాలా బాగుంది,  A relative of mine, who happened to be former I.C.S. (Indian Civil Services) Officer,  ఇండియన్ సివిల్ సర్వీసుకు చెందిన మనిషి.  ఇప్పుడు ఏ 80 సంవత్సరాలో ఉండొచ్చు.  అటువంటి ఐసిఎస్ ఆఫీసరు మీ ఇంటర్వ్యూ చాలా బాగుంది, స్ట్రెయిట్‌గా ఆన్సర్ చేసే పద్ధతిలో మాట్లాడేరు అన్నారు.  నేను చెప్పుకున్నానా?  కరణ్‌థాపర్ గారి గురించి మాట్లాడేరు కాబట్టి చెప్పవలసి వుంటుంది.

నా మానసిక స్థితి గురించి ఆయన మాట్లాడతాడు అధ్యక్షా.  నా మానసిక స్థితి ఎట్లా వుందో ఆయన మానసిక స్థితి ఎట్లా వుందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. Let him not indulge upon it.  ప్రతిదానికీ, వాకవుట్ చేసేటప్పుడు కూడా ఇరిగేషను మీద ఖర్చు పెట్టామంటే, ఆయన అధికారంలో ఉన్నపుడు ఇరిగేషను మీద ఖర్చు పెట్టాలనే ఆలోచన కూడా రాలేదాయనకు.  అసలు ఇరిగేషనే అనవసరం అని అనుకున్నాడు. ఇప్పుడు కూడా బయటకు పోయేటప్పుడు అంటాడు, లూటీ కార్యక్రమాలు చేస్తున్నారని.  ప్రాజెక్టువైజ్ చర్చ పెట్టాం.  41 ప్రాజెక్టులలో చర్చ పెడితే ఏ ఒక్క ప్రాజెక్టులోనైనా ఇర్రెగ్యులారిటీ ఉంటే రుజువు చేయమంటే

చేయగలిగారా? మేమేదో అవినీతి చేస్తున్నామని హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు పోయారు. గవర్నమెంటు ఏదో కష్టపడి ప్రాజెక్టులు కడుతూవుంటే ఓ పెద్ద మనిషి సుప్రీం కోర్టుకు పోతే, పబ్లిక్ ఇంట్రెస్టు లిటిగేషను లేదు, ఇది ప్రైవేట్ ఇంట్రెస్టు లిటిగేషన్ అని సుప్రీం కోర్టు అన్నది అవాస్తవమా? ఆయన ఇరిగేషను ప్రాజెక్టుల పేరుతో లూటీ అని చెప్పి పోయాక నేను ఈ మాట చెప్పాలా వద్దా అధ్యక్షా?

ఎదురు దాడి అంటారు, వాళ్లు అధికారంలో ఉన్నపుడు ఏ పనీ చేయలేదు. ప్రాజెక్టులు కట్టాలన్న ఆలోచన రాలేదు వారికి. నీళ్లెక్కడున్నాయి, నిధులెక్కడున్నాయి అన్నారు. ఇప్పుడు నీళ్లూ ఉన్నాయి, నిధులూ ఉన్నాయి. ప్రాజెక్టులన్నీ శరవేగంతో నడుస్తూ వుంటే, వాటిని కడితే తమకు పుట్టగతులుండవని వారికి భయం. వారికి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

9 గంటల కరెంటు ఆయన ఇచ్చాం అంటారు. 2003 జనవరి నుంచి 9 గంటలు ఇవ్వలేదు, 7 గంటలే ఇచ్చారు. అధికారంలో ఉన్న చివరి 15 మాసాలూ కూడా కేవలం 7 గంటలే వారిచ్చారు. దానికి ఎటువంటి ఎంక్వయిరీకైనా సిద్ధమే అంటే దానికి జవాబు చెప్పడు. 9 గంటలు ఇవ్వలేదు అని పోతారు. ఆయన రెడీ అంటే జుడీషియల్ ఎంక్వయిరీకి కూడా సిద్ధమే. ఆయన 9 గంటలు కరెంటు ఇచ్చాడా లేదా అనే దానికి ఆయన కావాలంటే జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తాము. రాత్రి పూట ఇచ్చాము అంటాడు. ఆయన నూటికి నూరు పాళ్లూ 9 సంవత్సరాలూ రాత్రి పూట ఇచ్చాడు, మేము ఇప్పుడు ఇస్తున్నట్లు. అది అవునా కాదా అని రుజువు చేయడానికి జుడీషియల్ ఎంక్వయిరీ వేయడానికి సిద్ధంగా ఉన్నాము. రుజువు చేసుకోవాలంటే చెప్పమనండి. తీరా పోయేటప్పుడు అంటాడు మేము అధికారంలోకి వస్తే 9 గంటలు కరెంటు ఇస్తామని. పగటి పూట పగటి కలలు కంటున్నాడు పాపం. ఆయన అక్కడే ఉంటాడు కుప్పంలో ప్రజలు ఓటు వేస్తే. అది కూడా వేయకపోతే ఎక్కడ ఉంటాడో తెలియదు.

అధ్యక్షా, మిర్చికి సంబంధించి రూ.3 వేలు మార్కెట్ రేటు ఉంటే రూ.4 వేలు ఇవ్వండి అంటారు. సామెత చెప్పాల్సి వస్తుంది, బాగుండదు. కాని ఆయన గారు అధికారంలో ఉన్నపుడు 2004లో కూడా మిర్చికి సంబంధించి మార్కెట్ ఇంటర్వెన్షన్‌లో రూ.3 వేలు ఇచ్చాడా కనీసం? రూ.3 వేలుంటే, 4 వేలు ఇవ్వమంటున్నాడు మమ్మల్ని. ఆ రోజు రూ.3 వేలు ఇవ్వలేదు. ఆ రోజు ఆయన అధికారంలో ఉన్నపుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ రూ.2 వేలకు ఒక వంద అటూ ఇటూగా ఇచ్చినట్లు గుర్తు. ఆ రోజు ఇవ్వని రేటు ఈ రోజు మమ్మల్ని ఇవ్వమంటే ఎట్లా న్యాయం? 9 గంటలు కరెంటు ఇస్తారట. 9 గంటలు ఇవ్వలేకుండా పోవడానికి కారణం ఆయనే. గ్యాస్ లేకుండానే గ్యాస్ ఆధారిత పవర్ ప్రాజెక్టులకు అగ్రిమెంట్సు, శాంక్షన్సు ప్రైవేటు వాళ్లకు ఇచ్చారు. ఈ రోజు 1500 మెగావాట్ల ప్రాజెక్టులు పూర్తి అయినా, ఒక్క యూనిట్ కూడా ప్రొడక్షను లేకపోవడానికి కారణం ఆయన గారి నిర్వాకమే. ఆయన కట్టించిన ప్రాజెక్టులలో కరెంటు ఉత్పత్తి చేసే పరిస్థితి ఉంటే 9 గంటలు కరెంటు మేమూ ఇచ్చేవాళ్లం. మాకూ ఇవ్వాలనే ఉంది. కాని ఇచ్చే పరిస్థితి లేదు. రూ.6, రూ.7 రేటు పెట్టి, యూనిట్ కొంటున్నాము. వెసులుబాటు వుంటే రెండు మూడేళ్లలో తప్పనిసరిగా 9 గంటలు ఇస్తాము. వెసులుబాటు ఉండాలి. ఇచ్చే పరిస్థితి ఉండాలి కదా? రైతులకు ఆయన దగ్గర అని రుజువు చేసుకునే ప్రయత్నం చేస్తున్నాడు కాని, ఆయన రైతు కానే కాదు. కనీసం ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కొంత భూమి అయినా కొనేవాడు. అది కూడా అమ్మేశాడు ఇప్పుడు. రైతా అతను ?

అధ్యక్షా, కొంతమంది జయతీఘోష్ గురించి చెప్పారు. ఆ రిపోర్టు గురించి రెవ్యూ జరిగింది. జయతీ ఘోష్ రిపోర్టుకు సంబంధించి రికమెండేషన్సులో నాకు తెలిసి దాదాపు అన్నీ ఇంప్లిమెంటు చేశాము. మిగిలినవి ప్రాసెస్‌లో ఉన్నాయి. She was happy with the way the Government has performed. రిపోర్టు ఇచ్చిన సంవత్సరానికో, ఏడాదిన్నరకో హైదరాబాదు వచ్చి, మా కార్యక్రమాలు చూసి, She felt so happy and that was reported in the press also. She said that the Government of Andhra Pradesh has done so many things. ఎంఎస్ స్వామినాథన్ కూడా అదే మాట చెప్పారు. ప్రతి ఒక్కరూ చెప్పారు. ప్రధాన మంత్రి, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, సోనియా గాంధీ గారు, ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం మంచి పనులు చేస్తోందని మెచ్చుకుంటూ వుంటే ఆయన గారు మాత్రం బాధ పడుతున్నాడు.

ఎంఎస్‌పి ఉన్న చోటల్లా తప్పనిసరిగా వచ్చేట్లు చేస్తాము. ఏ పైరు కైనా సరే. లేని చోట పసుపు, మిర్చి వంటి వాటికి, With regard to Minimum Support Price, we will keep a very close watch. జాగ్రత్తగా చేసుకుంటూ, రైతాంగానికి ఏ ఇబ్బందీ లేకుండా అవసరమైన మేరకు మార్కెట్ ఇంటర్వెన్షన్ తప్పకుండా చేస్తాము. తేడా లేదు. రైతులకు సంబంధించి ప్రతి అగ్రికల్చర్ కమోడిటీలో రైతుకు సంబంధించి ఏ ఒక్క కమోడిటీ కైనా ఎంఎస్‌పి కంటే ఎక్కువే ఉన్నాయి కాని తక్కువ లేవు. వరి ధాన్యం, మొక్కజొన్న, పప్పుదినుసులు, నూనె విత్తనాలు, కాటన్ ప్రతిదానికి ఎంఎస్‌పి కంటే ఎక్కువ రేటు ఉంది. రైతులను ఏ విధంగా కాపాడాలో మాకు తెలుసు. ఇది రైతు ప్రభుత్వం. రైతు పక్షపాత ప్రభుత్వం. మాకు ట్యూషను చెప్పవద్దని కోరుతున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -1)

CHAIRMAN: The rest of the questions are deemed to have been answered, excepting the Question No.(93) 7295-Q and Question No. (98) 7426, which were postponed. All Papers to be laid on the table of the House are deemed to have been laid on the Table of the House.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -2)

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy in each of the Annual Reports of the Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2002-2003 and 2003-2004, in compliance with Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956.

2. A copy of the Sixth Annual Report of the Central Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2005-2006, in compliance with Section 619-A of the Companies Act, 1956.

CHAIRMAN: The House is adjourned to meet at 8.30 a.m., tomorrow.

(Then the House was adjourned at 1.59 p.m., to meet against at 8.30 a.m., tomorrow i.e., 1st March, 2007)